ప్రజాశక్తి
బుధవారం 2 ఆగస్టు 2023
5
విజయనగరం

జగనన్న సురక్షలో 4.89 లక్షల సేవలు

ప్రజాశక్తి-విజయనగరం

ప్రజల సమస్యలను తెలుసుకొని అక్కడికక్కడే నాణ్యమైన పరిష్కారం చూపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జగనన్న సురక్షలో జిల్లాలో 4.89లక్షల సేవలను అందించినట్లు కలెక్టర్ నాగలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 23న ప్రారంభమైన ఈ కార్యక్రమం ఆగస్టు ఒకటిన ముగిసిందని, నెల రోజుల పాటు సాగిన జగనన్న సురక్ష క్షేత్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు వివిధ దశల్లో నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరాలు ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాయని తెలిపారు. జిల్లాలోని 5,16,394 కుటుంబాలను సచివాలయ సిబ్బంది సందర్శించారని, వివిధ కేటగిరీలకు చెందిన సమస్యలపై వినతులు స్వీకరించారని, ఈ క్రమంలో 4,89,714 టోకెన్లు నమోదు కాగా 4,74,420 ప్రజా వినతులకు శాశ్వత పరిష్కారం చూపారని తెలిపారు. 96.88 శాతం ఫలితాలను సాధించి ఉత్తమ ఫలితాలు సాధించిన జిల్లాల సరసన విజయనగరం నిలవటం హర్షణీయమని పేర్కొన్నారు.

ప్రజల పత్రిక ప్రజాశక్తి

43వ వార్షికోత్సవ సభలో వక్తలు ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

ప్రజాశక్తి ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న సెంచూరియన్ యూనివర్శిటీ ఛాన్సలర్ , ఐఅండ్‌పిఆర్ ఎడి, సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ప్రజల కష్టాలు, కన్నీళ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం దిశగా తన వంతు పాత్రపోషిస్తున్న ప్రజాశక్తి ప్రజల పత్రిక అని పలువురు వక్తలు కొనియాడారు. ఈ పత్రిక కార్మిక, కర్షక బంధువు అని పేర్కొన్నారు. ప్రజాశక్తి 43వ వార్షికోత్సవసభ మంగళవారం రెవెన్యూ అసోసియేషన్ కల్యాణ మండపంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రజాశక్తి ముద్రించిన ప్రత్యేక సంచికను సెంచూరియన్ యూనివర్సిటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ జిఎస్ఎన్ రాజు, సిఐటియు రాష్ట్రప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, రాష్ట్రకార్యదర్శి కె.సుబ్బరావమ్మ, జిల్లా సమాచార పౌర సంబంధాలశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డి.రమేష్, సిపిఎంజిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ ఆవిష్కరించారు. అనంతరం ప్రజాశక్తి స్టాఫ్‌రిపోర్టర్ కె.రమేష్‌నాయుడు అధ్యక్షతన జరిగిన సభలో జిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో ప్రజాశక్తి నిలబడింది అంటే అది ప్రజల సహకారం ద్వారానేనని అన్నారు. ఎటువంటి స్వార్థం లేకుండా, ప్రజా హితం కోసం పని చేస్తున్న ఏకైక పత్రిక ప్రజాశక్తి అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉన్న పత్రిక భవిష్యత్‌లో మరింత వద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షించారు. సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ ప్రజాశక్తికి ప్రజలే యజమానులని, కష్ట జీవుల కష్టాన్ని అక్షర రూపంలో రాసే పత్రిక అని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలు ప్రజల పక్షాన లేవని, ధనవంతులు పక్షాన ఉన్నాయని అన్నారు. పేదవాడి కష్టాలను,కన్నీటిని పాలకుల దృష్టికి తీసుకెళ్తుందన్నారు. జిల్లాలో అనేక పరిశ్రమలు మూతపడ్డాయని, అదే బాటలో ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమలను మూసివేసేందుకు ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని వాటిని రక్షించు కునేందుకు, కార్మికుల ఉపాధి కోసం ప్రజాశక్తి పత్రిక కృషి చేయాలని పిలుపునిచ్చారు. వలసలు జిల్లాగా మారిపోతున్న పరిస్థితులపై కథనాలు రాసి జిల్లా ప్రజలకు అండగా నిలబడాలని కోరారు. ఐఅండ్‌పిఆర్ ఎడి డి.రమేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వాలు దష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తోందన్నారు. ప్రజలు సమస్యల ప్రతి బింబంగా నిలిచే ప్రజాశక్తి మరింత దిన దినాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరావమ్మ మాట్లాడుతూ కార్మిక వర్గ పోరాటాలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో ప్రజాశక్తి అగ్రభాగాన నిలుస్తుందన్నారు. కార్మిక వర్గ రాజ్యం కోసం, కార్మిక హక్కులు కాపాడటం కోసం జరిగే పోరాటాలకు అండగా ఉంటోందన్నారు. ప్రజాశక్తిని అభివృద్ధి చేసుకోవడం ద్వారా కార్మిక ,కర్షక ఉద్యమాల బలోపేతం చేయడానికి దోహద పడుతుందన్నారు. తమ్మినేని సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రజాశక్తి కార్మిక,కర్షక, పీడిత ప్రజల పత్రిక అన్నారు. ప్రతి అక్షరం ప్రజలు పక్షం అన్నా ట్యాగ్ లైన్ కు అనుగుణంగా ప్రజల కోసం పని చేస్తున్న పత్రిక ను మరింత పెంచి ప్రజలు ల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. 40 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చి కార్మిక హక్కులను కాలరాసే నేటి పరిస్థితుల్లో ప్రజాశక్తిని పెంచుకోవడం ద్వారా కార్మిక హక్కులను కాపాడుకునేందుకు అవకాశం ఉంటుంది అని అన్నారు. కార్యక్రమంలో ప్రజాశక్తి సిబ్బంది, కార్మికులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న ఛాన్సలర్ జిఎస్ఎన్ రాజు, సిఐటియు నాయకులు సిహెచ్ నర్సింగరావు, సమాచారశాఖ ఎడి రమేష్

రమణమూర్తి మృతదేహం వద్ద రోదిస్తున్నకుటుంబ సభ్యులు



విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యానికి

రెండు ప్రాణాలు బలి

ప్రజాశక్తి-బాడంగి

విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యం రెండు ప్రాణాలను బలితీసుకుంది. విద్యుత్తు స్తంభం నుంచి ఓ రైతు పొలానికి జీవైర్ ద్వారా విద్యుత్ సరఫరా ఇవ్వడమే ఇందుకు కారణమని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అది తెగిపోయి సాగునీటి కాలువలో పడిపోవడంతో తుప్పలు తొలగిస్తున్న ఇద్దరు కూలీలు మృతి చెందారు. బాడంగి మండలం పూడివలస గ్రామంలో మంగళవారం ఈ సంఘటన చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం..

పూడివలసకు చెందిన ఎనిమిది మంది ఉపాధి కూలీలు మంగళవారం మధ్యాహ్నం పూడి చెరువు కాలువలో తుప్పలు తొలగించే పనులు చేస్తున్నారు. విద్యుత్ స్తంభం నుంచి ఓ రైతు పొలానికి వెళ్తున్న విద్యుత్ లైన్లలో న్యూట్రల్ వైర్‌కు బదులు లాగిన బైండింగ్ వైర్ ఇటీవల కురిసిన వర్షాలకు తెగిపోయి కాలువలో పడి ఉంది. తుప్పలు తొలగిస్తున్న పూడి అప్పలనాయుడు (62)కు ఆ వైర్ తగలడంతో షాక్‌కు గురయ్యాడు. బడే రమణమూర్తి (58) అతన్ని లాగడానికి ప్రయత్నించాడు. దీంతో ఇద్దరూ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందారు. మరో కూలీ వెంపడాపు రాముడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. అతన్ని బాడంగి సామాజిక ఆస్పత్రికి తరలించారు. మృతులకు ఇద్దరు పిల్లలు చొప్పున ఉన్నారు. విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం చోటు చేసుకుందని గ్రామస్తులు చెబుతున్నారు.

అయితే విద్యుత్‌శాఖ అధికారులు మాత్రం తమ తప్పేమీలేదని చెబుతున్నారు. యాంద్రపు సత్యం అనే రైతు రెండేళ్ల క్రితం బైండింగ్ వైర్‌తో పొలానికి విద్యుత్ కనెక్షన్ లాగాడని, అందువల్లే ప్రమాదం జరిగిందని అంటున్నారు. రైతు మాత్రం తనకు అధికారులే కనెక్షన్ ఇచ్చారని చెబుతున్నాడు. ఈ విషయాన్ని విద్యుత్‌శాఖ ఎఇ శ్రీనివాస్‌ను ప్రజాశక్తి వివరణ కోరగా, తమకు బైండింగ్ వైర్‌తో కనెక్షన్ ఉన్నట్లు తెలియదని చెప్పారు. సంఘటనా స్థలాన్ని ట్రాన్స్‌కో డిఇ పూడి హరి, ఎఇ శ్రీనివాస్, రామభద్రపురం ఎస్ఐ బి.సురేంద్రనాయుడు, రూరల్ సిఐ తిరుమలప్రసాద్ పరిశీలించారు. పోలీసులు రైతుయాంద్రపు సత్యం పైనా, లైన్‌మేన్‌పైనా కేసు నమోదు చేశారు.

అప్పలనాయుడు మృతదేహం

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు మృతుల కుటుంబా లను పరామర్శి ంచారు. మృతి చెందిన కూలీలకు తగిన నష్టపరిహారాన్ని వారి కుటుంబ సభ్యులకు అందేలా చర్యలు తీసుకుంటా మన్నారు.

రూ.50లక్షలు చొప్పన పరిహారమివ్వాలి

మృతి చెందిన కూలీల కుటుంబాలకు రూ.50లక్షలు చొప్పున పరిహారం ఇవ్వాలని సిపిఎం నాయకులు ఎ.సురేష్, రైతు సంఘం నాయ కులు ఎస్.గోపాలం డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలను వారు పరామర్శించారు. ఉపాధి కూలి పనుల కోసం వెళ్లి మరణించిన ఇద్దరు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈఘటనలో విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం కళ్ళకు కట్టినట్టు కనిపిస్తోందన్నారు. విద్యుత్ శాఖ అధికారులు కొద్దికాలం క్రితం బాడంగి మండలం ఎరుకులపాకలు గ్రామంలో ఇదే విధంగా గృహాలకు వెళ్లాల్సిన విద్యుత్ లైన్‌ను పూర్తిగా డైరెక్ట్ లైన్ గా మార్చి ప్రాణాలతో చెలగాటం ఆడాలని అనుకున్నారని అన్నారు. అక్కడ సిపిఎం నాయకులు, స్థానిక సర్పంచ్ స్పందించడం వల్ల ప్రమాదం తప్పిందని తెలిపారు. గతంలో రైతులు చనిపోయిన స్థలంలోనే రెండు పశువులు చనిపోయినా అధికారులు ఆ వైర్లను తొలగించలేదంటే ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో అర్థమవుతోందన్నారు. డిమాండ్ చేశారు. లేదంటే విద్యుత్ శాఖ కార్యాలయాన్ని ముట్టడేస్తామని నాయకులు హెచ్చరించారు

కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి

మున్సిపల్ కార్యాలయాల ముట్టడి

బొబ్బిలి మున్సిపల్ కార్యాలయం వద్ద బైఠాయించిన కార్మికులు; విజయనగరంలో ధర్నా చేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి-విజయనగరంటౌన్, బొబ్బిలి, రాజాం, నెల్లిమర్ల

మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులందర్నీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు మంగళవారం ముట్టడించారు. విజయనగరం నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద చేసిన ధర్నాలో మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.జగన్ మోహన్‌రావు మాట్లాడారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ పర్మనెంట్ చేసి మాట తప్పని మడమ తిప్పని నేతగా రుజువు చేసుకోవాలని, లేదంటే మున్సిపల్ కార్మికుల నుంచి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. మాకు ఆప్కాస్ వద్దంటే బలవంతంగా చేర్చారని, ఇప్పుడు ఆప్కాస్‌లో ఉన్నారు కాబట్టి పర్మినెంట్ చేయలేమని చెప్పడం దుర్మార్గం అన్నారు. జీవో నెంబర్ 30న సవరించి జీవో నెంబర్ ఏడు ప్రకారం జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రామ తీర్థాలు, ముషిడిపల్లి పంప్ హౌస్ కార్మికులకు టర్న్‌కీ సిస్టం రద్దు చేయాలని, విలీన ప్రాంత కార్మికులను కార్పొరేషన్ కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. చిన్న చిన్న కారణాలకు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు కార్మికులను విధులనుంచి నిలుపుదల చేస్తున్నారని, వారి వైఖరి మార్చుకోకపోతే ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈనెల 7న చలో కలెక్టరేట్ కార్యక్రమం చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ పట్టణ నాయకులు బి.భాస్కరరావు, జి.కుమారి, జి.రమ, ఈశ్వరమ్మ, కృష్ణ, పైడిరాజు, ధనుంజయ, సురేష్, మోహన్, రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి మున్సిపల్ కార్యాలయం ముట్టడి

మున్సిపల్ కార్యాలయానికి కార్మికులు గేట్లు వేసి బైఠాయించడంతో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ, ఉద్యోగులు, కౌన్సిలర్లు బయట ఉండిపోయారు. పోలీసులు రంగప్రవేశం చేసి కార్మికులను అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్ వరకు తీసుకుని వెళ్లి విడిచి పెట్టారు. దీంతో కార్మికులు ర్యాలీగా శ్రీవేణుగోపాల స్వామి ఆలయం వరకు చేరుకుని నిరసన తెలిపారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకరరావు మాట్లాడుతూ తక్షణమే కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. రెగ్యులర్ చేసే వరకు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

నెల్లిమర్ల : నగర పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక నగర పంచాయతీ కార్యాలయాన్ని కార్మికులు ముట్టడించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యవర్గసభ్యులు కిల్లంపల్లి రామారావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, రిటైర్మెంట్ బెన్ఫిట్ కల్పించాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన తుపాకులరమణమ్మ, రిటైర్డ్ కార్మికురాలు సూరి పైడితల్లి కుటుంబంలో ఒక్కొక్కరికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు చల్ల పల్లి శ్రీనివాస్, టి.బాబురావు, ఎం.దుర్గారావు,బి. శ్రీనివాస రావు, లక్ష్మి, హరి తదితరులు పాల్గొన్నారు.

రాజాం : ఎన్నికల ముందు పాదయాత్రలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ ,రామ్మూర్తి నాయుడు డిమాండ్ చేశారు. ఉదయం 6గంటలకే మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్న కార్మికులు అక్కడ బైఠాయించారు. ఈ సందర్భంగా రామ్మూర్తి నాయుడు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసరావు, అనిల్ కుమార్, హరి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులపై దాడులు అమానుషం

జిల్లాకోర్టు వద్ద నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

ప్రజాశక్తి-విజయనగరంలీగల్

న్యాయవాదులపై దాడులు చేయడం అమానుషమని న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు సిహెచ్ దామోదర్ రావు అన్నారు. రెండు రోజుల క్రితం విజయవాడకు చెందిన న్యాయవాది ఆదిశేషు విటల్ బాబును అతని ప్రత్యర్థులు రాజీకి పిలిచి హత్య చేసిన ఘటనకు నిరసనగా మంగళవారం జిల్లా కోర్టు వద్ద న్యాయవాదులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా దామోదరరావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో న్యాయవాదులపై దాడులు, హత్యలు జరగడం పరోక్షంగా న్యాయవ్యవస్థపై దాడి జరిగినట్టేనని అన్నారు. ఇటువంటి చర్యలు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. న్యాయవాదుల హక్కుల పరిరక్షణకు భద్రతకు కఠినమైన చట్టాలను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు తేవాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో సంఘ కార్యవర్గ సభ్యులు జి.రాంబాబు, బిజి సంతోష్, ఎస్.సుబ్రహ్మణ్యం. కెఎస్ భవాని, జి.రాజు, రాజరాజేశ్వరి, వై.హరికృష్ణ, సిహెచ్ బాలభాస్కర్ తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు

యుహెచ్‌సి నిర్మాణాలను పూర్తి చేయాలి : కమిషనర్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

నగరంలో నిర్మితమవుతున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్. రాములునాయుడు ఆదేశించారు. మంగళవారం విటి అగ్రహారంలో నిర్మాణ దశలో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. త్వరలోనే ఆరోగ్య కేంద్రాల ప్రారంభోత్సవాలు జరుగునున్న నేపథ్యంలో ఆ సమయాన్ని కల్లా పనులన్నీ పూర్తి కావాలని సంబంధిత అధికారులకు, సిబ్బందికి ఆదేశించారు. త్వరలోనే మరో రెండు ఆరోగ్య కేంద్రాలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.

అలాగే మిగిలిన ఐదు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలను పూర్తిచేసి ప్రారంభోత్సవాలకు సిద్ధం చేస్తామన్నారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇఇ కె.శ్రీనివాసరావు, స్థానిక కార్పొరేటర్ బాలి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

మరో రెండు నెలల్లో మార్కెట్‌లోకి

'సీతం' ఎలక్ట్రిక్ వాహనాలు

కళాశాల డైరెక్టర్ శశిభూషణరావు

ప్రజాశక్తి-విజయనగరం

సీతం ఇంజినీరింగ్ కాలేజీలో చదుతున్న విద్యార్థులు తయారు చేసిన ఎలక్ట్రికల్ సైకిల్ బైక్‌లు ఇతర వాహనాలకు పేటెంటూ వచ్చిందని, మరో రెండు నెలలో మార్కెట్ లోకి వాహనాలు అందుబాటులోకి రానున్నాయని కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణరావు తెలిపారు. తమ సంస్థ ఏర్పాటై 12 ఏళ్లయిన సందర్భంగా కాలేజీలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ సంస్థలో చేరే పిల్లలకు ఇంజినీరింగ్ చదువుతో పాటు వారి కాళ్లపై వారు నిలదొక్కుకునేలా తమ సంస్థ ప్రయత్నం చేస్తుందని తెలిపారు. వారిలో నైపుణ్యతను వెలికి తీసేందుకు వివిధ రకాల ప్రయోగాలు చేయిస్తున్నామని, అందులోంచి వచ్చిందే ఈ ఎలక్ట్రిక్ వాహనం అని చెప్పారు. దీంతో పాటు మరో రెండు ప్రొడక్టులు తమ పిల్లలు తయారు చేశారని వాటికి పేటెంటు కోసం దరఖాస్తు చేశామని తెలిపారు. ఆర్టిఫిషియల్ రంగంలో మన రాష్ట్రంలోనే మొదటి సారిగా తమ సంస్థలో కొత్త కోర్సు ప్రవేశ పెడుతున్నామని చెప్పారు. విద్యార్థులు క్రీడలు, ఎన్‌సిసి తదితర రంగాల్లో కూడా మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర జాతీయ స్థాయిలో పతకాలు సాధిస్తున్నారని చెప్పారు రానున్న కాలంలో ఆటానమస్ కళాశాలగా నడిపేందుకు అవసరమైన సదుపాయాలు ఉన్ననందున దరఖాస్తు చేశామన్నారు. కార్యక్రమంలో కాలేజీ డీన్ నరేందర్, ప్రిన్సిపాల్ రమణమూర్తి, సత్యా కాలేజీ ప్రిన్సిపాల్ దేవమణి, చైల్డ్ వెల్ఫేర్ రాష్ట్ర చైర్మన్ కేసలి అప్పారావు పాల్గొన్నారు.

రెండోరోజుకు చేరిన ఎస్‌ఎఫ్‌ఐ సైకిల్‌యాత్ర

ప్రజాశక్తి -శృంగవరపుకోట, గంట్యాడ

విద్యారంగ సమస్యలు పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ నాయకులు చేపట్టిన విద్యార్థి సంగ్రామ సైకిల్ యాత్ర రెండోరోజు మంగళవారం శృంగవరపుకోటలోని పుణ్యగిరి కళాశాల నుంచి ప్రారంభమైంది. రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్ ఈ యాత్రనుప్రారంభించారు. అనంతరం పట్టణంలోని దేవి కూడలి వద్ద నిర్వహించిన బహిరంగ సభలో ప్రసన్నకుమార్ మాట్లాడుతుఊ వసతి గృహాల్లో విద్యార్థులకు చాలీ చాలని భోజనం పెడుతున్నారని. కాబట్టి పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచి, వారి ఆకలి తీర్చాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిహెచ్.వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తున్నారని, దానిలో భాగంగా జీవో 77 తీసుకొచ్చి మొత్తం ఉన్నత విద్యకు మంగళం పాడేసారని అన్నారు. డిగ్రీలో విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ విధానాన్ని విద్యార్థుల స్థాయికి, సిలబస్‌కు అనుగుణంగా పెట్టాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వ జూనియర్,డిగ్రీ కాలేజీలకు సొంత భవనాలను నిర్మించి, పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం అందించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.రామ్మోహన్ రావు మాట్లాడుతూ జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి నిర్వహిస్తున్న సంగ్రామ సైకిల్ యాత్రను విద్యార్థులు ప్రజలు ఆదరిస్తున్నారని. ఇప్పటికైనా సమస్యల పరిష్కారం కోసం పాలకులు,అధికారులు కృషి చెయ్యాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు చినబాబు, ఎస్ఎఫ్ఐ మండల కమిటీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్.కోట పట్టణంలో సాగుతున్న సైకిల్‌యాత్ర

సైకిల్ యాత్ర బృందానికి ఘనస్వాగతం

కొటారుబిల్లి జంక్షన్‌కు చేరుకున్న సైకిల్‌యాత్ర బృందానికి సిఐటియు నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు ఘనస్వాగతంపలికారు. ఎస్ఎఫ్ఐ నాయకులకు హారతులిచ్చి తిలకం దిద్దారు. అనంతరం విద్యారంగ సమస్యలు పరిష్కారంపై కూడిన నాటకాన్ని విద్యార్థులు ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, కార్యదర్శి పి. రామ్మోహన్ పాల్గొన్నారు. స్వాగతం పలికిన వారిలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు అనసూయ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శ్రీను, సిఐటియు నాయకులు వి.లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

గంట్యాడలో ఎస్ఎఫ్ఐ నాయకులకు హారతులు పడుతున్న సిఐటియు నాయకులు

పకడ్బందీగా డిపార్ట్‌మెంటల్ పరీక్షలు

ప్రజాశక్తి-విజయనగరం

ఈనెల 2 నుంచి ప్రారంభం కానున్న డిపార్ట్‌మెంటల్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని, వివిధ శాఖల అధికారులను జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు ఆదేశించారు. పరీక్షల నిర్వహణపై తన ఛాంబర్‌లో మంగళవారం వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరించి, పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని, అభ్యర్థులకు ఎటువంటి లోటుపాట్లు రాకుండా చూడాలని కోరారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని, తగిన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని సూచించారు. ఎపిపిఎస్‌సి సెక్షన్ ఆఫీసర్ పి.ఢిల్లీశ్వరరావు మాట్లాడుతూ, పరీక్షల నిర్వహణ విధివిధానాలను వివరించారు. ఈ పరీక్షలు ఎపిపిఎస్‌సి ఆధ్వర్యంలో ఈనెల 2 వ తేదీ నుంచి 7వ తేదీ వరకు ఆరు రోజులపాటు, స్థానిక సీతం కళాశాలలో జరుగుతాయని చెప్పారు. ఆబ్జెక్టివ్ పరీక్ష ఉదయం 10 గంటలు నుంచి 12 వరకు, మధ్యాహ్నం 3 నుంచి 5 వరకు జరుగుతుందని, డిస్క్రిప్టివ్ పరీక్ష పరీక్ష ఉదయం 10 నుంచి 1 గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 6 గంటలు వరకు జరుగుతుందని తెలిపారు. విభిన్న ప్రతిభావంతులు పరిక్ష రాసేందుకు ఆబ్జెక్టివ్ పరీక్షకు అదనంగా 40 నిమిషాలు, డిస్క్రిప్టివ్ పరీక్షకు 50 నిమిషాలు ఇవ్వాలని, స్క్రయిబ్‌లను అనుమతించాలని చెప్పారు. పరీక్ష నిర్వహించిన తరువాత, జవాబు పత్రాల ప్యాకింగ్‌లో తగిన జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. సమావేశంలో కలెక్టరేట్ సూపరింటిండెంట్ దేవ్ ప్రసాద్, సిఐ గోపాలనాయుడు, ఎలక్ట్రికల్ డిఇ ధర్మరాజు, ఎపిపిఎస్‌సి అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ జె.చంద్రరావు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

నగదురహిత లావాదేవీలపై అవగాహన

ప్రజాశక్తి-విజయనగరం కోట

జిల్లా ప్రజా రవాణా అధికారి అప్పలనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్‌టిసి బస్సుల్లో నగదు రహిత లావాదేవీలపై ప్రయాణికులకు అవగాహన కల్పించారు. కండక్టర్లు, డ్రైవర్లకు ట్విమ్స్ ద్వారా నగదు రహిత లవాదేవిలపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రయాణిలనుంచి ఫోన్‌పే ద్వారా టిక్కెట్ డబ్బులను కలెక్ట్ చేశారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనివాసరావు , అసిస్టెంట్ మేనేజరు ఆదినారాయణ, రీజినల్ కోర్ గ్రూప్ సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నిత్యం ప్రజాసమస్యలపై వెలుగెత్తి చాటుతూ ప్రజాపక్షాన నిలిచిన ప్రజాశక్తి దినపత్రిక 42 వసంతాలు పూర్తిచేసుకొని 43వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా శుభాకాంక్షలు.

పి.ఆదిలక్ష్మి
తహశీల్దార్, డెంకాడ

మరియు కార్యాలయ సిబ్బంది, విఆర్ఒలు, డీలర్లు
తహశీల్దార్ కార్యాలయం
డెంకాడ

ప్రతి అక్షరం - ప్రజల పక్షం

ప్రజాశక్తి

తెలుగు దినపత్రిక

PRAJASAKTI 43 ANNIVERSARY 1981-2023

ప్రత్యేక అనుబంధం

విజయనగరం జిల్లా

బుధవారం 2-8-2023 20 పేజీలు

జిల్లా అభివృద్ధికి వనరులు పుష్కలం

- వ్యవసాయ అనుబంధ రంగాల్లో అపార అవకాశాలు
- కొదవ లేనన్ని నదులు, గెడ్డలు
- ప్రతిపాదనలకే పరిమితమైన మినీ జలాశయాలు
- ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు ఎన్నో అవకాశాలు
- పర్యాటక రంగ అభివృద్ధికి అపార వనరులు

విజయనగరం పేరు వినగానే వలసలు, వర్షాధార పంటలు, చాలా రంగాల్లో వెనుకబాటు తనం, అత్యంత చిన్న జిల్లా... ఇటువంటి విషయాలు గుర్తుకొస్తాయి. కానీ, ఇదంతా ఒకప్పటి మాట. జిల్లాల పునర్విభజన అనంతరం విజయనగరం పెద్ద జిల్లాల సరసన చేరింది. ఉపాధి హామీ పనులతో వలస కుటుంబాల సంఖ్య కొంతలో కొంతయినా తగ్గింది. వెనుకబాటు తనం నుంచి ఇప్పుడిప్పుడు గట్టెక్కుతోంది. అంతకు మించి కష్టపడి పనిచేసే మనస్థత్వం గల ప్రజానీకం ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో జిల్లా అభివృద్ధిపై మనసుపెడితే ప్రగతి పథాన పయనించే అవకాశముంది. అందుకు అవసరమైన వనరులు పుష్కలం. ఈ నేపథ్యంలో ఇటు పాలకులు, అటు అధికారులు మనసుపెట్టి, ప్రభుత్వం తరపున నిధులు మంజూరు చేస్తే జిల్లా అభివృద్ధికి ఎన్నో అవకాశాలు ఉన్నాయి.

3లో

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

JYOTHI I.T.I (Pvt)

(భారత ప్రభుత్వ గుర్తింపు సంస్థ)

రాయగడ రోడ్, పార్వతీపురం, పార్వతీపురం మన్యం జిల్లా
సెల్ : 9849180902, 9866627262

10వ తరగతి పాసైన విద్యార్థులకు ఈ క్రింది ట్రేడులలో
మా ఐటిఐలో ప్రవేశం కొరకు అడ్మిషన్లు జరుగుచున్నవి.

ట్రేడ్	విద్యార్హత	కోర్సుకాలం	ఉపాధి అవకాశాలు
1. ఎలక్ట్రిషియన్	SSC పాస్	2సం॥లు	ప్రభుత్వ, ప్రవేట్ పారిశ్రామిక సంస్థలలో ఉపాధి పొందుటకు అర్హులు
2. ఫిట్టర్	SSC పాస్	2సం॥లు	

అర్హత గల SC, ST, BC, EWS అభ్యర్థులకు స్కాలర్ షిప్‌లు, అందరికీ బస్‌పాస్, రైల్వే పాస్ సౌకర్యం కలదు.

కె.నాగేశ్వరరావు (మురళి)
ఛైర్మన్

ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు, సిబ్బంది, స్టూడెంట్స్

ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

SSP

కె.రామలింగరాజు

బి.శేషగిరిరావు (శేషు)

SRI SIRI POLYMERS

K.Rama Linga Raju Infra Projects

Factory : Sy.No. 44/2, Korlam Village & Panchayat,
Merakamudidam Mandal, Vizianagaram Dist - 535 102

Regd Office : 1-0/Near RTO Office, KL Puram,
Vizianagaram - 535 003 (A.P)

Mfg : H.D.P.E. Pipes Coils & Fittings
e-mail: srisiripolymers@gmail.com

ప్రతి అక్షరం... ప్రజల పక్షం

● ప్రజాశక్తి 43 ఏళ్ల ప్రస్థానం ● అంచలంచెలుగా అభివృద్ధి

అవి 1980 సంవత్సరపు చివరి రోజులు. అఖిలపక్ష రైతుఉద్యమం రాష్ట్ర రాజకీయాలను ఉర్రూత లూపింది. మూడు నెలలపాటు రకరకాల పిలుపులతో రాష్ట్రం వేడెక్కింది. వారపత్రికగా నడుస్తున్న ప్రజాశక్తి ఉద్యమావసరాలకు సరిపోవడం లేదు. మరోవైపు పత్రికల విస్తరణ ఊపందుకుంది. అలాంటి తరుణంలో సిపిఎం పశ్చిమబెంగాల్ కమిటీ నుంచి అనుకోని ప్రతిపాదన వచ్చింది. అరవయ్యో దశకంలో ఆంధ్రప్రదేశ్ కమిటీ తన దినపత్రిక అచ్చు యంత్రాన్ని బెంగాల్ కమిటీకి విక్రయించింది. దానిపైనే అప్పటివరకూ బెంగాల్‌వారు గణశక్తిని సాయంకాలపు పత్రికగా ప్రచురిస్తున్నారు. ఇప్పుడు తాము కొత్త మిషన్ కొంటున్నామని, పాత మిషన్ కావాలంటే అప్పటి ధరకే అందజేస్తామన్నది వారి ప్రతిపాదన. దీనిపై సీనియర్ నాయకులు వెనువెంటనే చర్చించి ఆమోదించారు. ప్రజాశక్తి వారపత్రికను దినపత్రికగా వెలువరించాలని నిర్ణయించారు.

ఆ ప్రకారం 1981 ఆగస్టులో వారపత్రిక ప్రచురణ ఆగింది. 'వారపత్రికగా సెలవు – దినపత్రికగా మీ సేవకు సిద్ధం' అంటూ నాటి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి, ప్రజాశక్తి దినపత్రిక ప్రథమ సంపాదకులు మోటూరు హనుమంతరావు వీడ్కోలు సంపాదకీయం రాశారు. దినపత్రిక సన్నాహాలు మొదలయ్యాయి. నిజానికి ప్రజాశక్తికి అరవై ఏళ్లకు పైగా చరిత్ర ఉంది. నలభయ్యవ దశకంలో అది ప్రజల పత్రికగా, శ్రమజీవుల వాణిగా పేరొందింది. భాషా సంస్కృతి తదితర అంశాల్లో కూడా ప్రజాప్రయోజనాలకు పట్టం కట్టింది. ఇది సహించలేని వాళ్లు 'పెద్ద బాలశిక్ష ఫెయిల్– ప్రజాశక్తి పాస్' అంటూ అక్కసు వెలిబుచ్చేవారు. చదువురాని వాళ్లను కూడా చైతన్యపరిచేలా పదునైన భాషలో పత్రిక రావడమే వారి ఆగ్రహానికి కారణం. ప్రజాశక్తి ప్రభుత్వ నిర్బంధానికి గురైన తర్వాత మళ్లీ సాధారణ పరిస్థితులు ఏర్పడి పత్రికను పునరుద్ధరించినా ఆ పేరుతో గాక విశాలాంధ్ర పేరుతో వచ్చింది. మళ్లీ రాజకీయావసరాల రీత్యా 1968 నుంచి దాదాపు పదమూడేళ్లపాటు ప్రజాశక్తి వారపత్రికగా నడిచింది. వారపత్రిక తేవడానికి అవసరమైనంత మేరకు కంపోజింగ్, ప్రెస్ ఉన్నాయి. చాలా సిబ్బంది కావాలి. యంత్రాంగమూ పెరగాలి. మూడు నెలల ముందు సన్నాహాలు మొదలయ్యాయి. సుందరయ్య ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. మోటూరు హనుమంతరావు పత్రికా నిర్వహణ సంబంధమైన ఏర్పాట్లు చూశారు.

ప్రజాశక్తి దినపత్రికగా రాబోతుందన్న వార్త వామపక్ష ప్రగతిశీల వాదులకు ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. నాయకుల ద్వారా దాతలు సహాయ సహకారాలు అందజేశారు. పుచ్చలపల్లి సుందరయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఇఎంఎస్ నంబూద్రిపాద్ పత్రిక తొలిప్రతిని ఆవిష్కరించారు. ఆ సందర్భంగానే సుందరయ్య.. కమ్యూనిస్టులు పత్రికను ఎంత విలువైనవిగా పరిగణిస్తారో వివరించారు. అప్పటివరకూ విశాలాంధ్ర మాత్రమే వామపక్ష దినపత్రికగా వెలువడుతుండేది. కమ్యూనిస్టు పత్రికలంటే అదే నమూనాలో ఊహించేవారు. సాధారణ వార్త ఎంత ముఖ్యమైనదైనా అంతకంటే పార్టీ సంబంధమైన వార్తకే ప్రథమ ప్రాధాన్యతనివ్వడం, ఉద్యమ సంబంధమైన నాయకుల ప్రకటనలు మొదటిపేజీలో ఇవ్వడం ఇందులో ప్రధానాంశం. అయితే ప్రజాశక్తిని కేవలం వ్యూస్ పేపరుగా కాక న్యూస్ పేపర్‌గా తీసుకురావాలని నాయకత్వం భావించింది. అంటే కేవలం పార్టీ సంబంధిత వార్తలు మాత్రమే కాకుండా అన్ని రకాలైనవి ఇవ్వాలని నిర్ణయమైంది. ఇదో కొత్త ఒరవడి. అయితే దాన్ని సంపూర్ణం గావించడానికి చాలా కాలం పట్టింది. ప్రజాశక్తి దినపత్రిక పునఃప్రారంభమైన కొద్ది రోజుల్లోనే కారల్ మార్క్స్ శతజయంతి ఉత్సవాలు వచ్చాయి. అ పైన సిపిఎం జాతీయ మహాసభలు విజయవాడలో అపూర్వంగా జరిగాయి. ఇవన్నీ కూడా పాఠకులకు ఆసక్తికరమైన సందర్భాలు కావడంతో పత్రిక చురుగ్గా నడిచింది. ఆదివారం అనుబంధం విభిన్నంగా ఉందని అభినందనలు వచ్చాయి. పెద్ద యంత్రాంగం లేకున్నా ఉత్సాహవంతులైన యువ పాత్రికేయులే శ్రమపడి రాస్తుండేవారు.

కొత్త యంత్రం.. నూతన భవనం

అప్పటికే తెలుగు దినపత్రికల్లో కొత్త పోకడలు ఊపందుకున్నాయి. ఆంధ్రప్రభ స్థానంలో ఈనాడు అగ్రశ్రేణి దినపత్రికగా అవతరించింది. జర్నలిజంలో కొత్త ధోరణులు తీసుకొచ్చింది. పార్టీ సంబంధమైన వార్తలను కూడా

ప్రజాశక్తి ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతున్న పుచ్చలపల్లి సుందరయ్య:

శ్రీకాకుళం ఎడిషన్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న చౌదరి తేజేశ్వరరావు

ప్రజాశక్తిని మరపించేలా ఇవ్వాలన్నది దాని వ్యూహం. ఆ విధంగా 1982లో మహాసభ సందర్భంగా నాయకుల ఇంటర్వ్యూలు వగైరాలు ఎంతో విస్తృతంగా ఇచ్చింది. వనరులు, నిపుణులు ఎక్కువ. ఇలాంటి తరుణంలో ప్రజాశక్తి పాఠకుల్లో కూడా మరింత కొత్తదనం కావాలనే ఆకాంక్ష పెరిగింది. ఈలోగా ఎన్‌టిఆర్ రంగప్రవేశం, విజయం ఇవన్నీ రాజకీయాలను, మీడియాను అమితంగా ప్రభావితం చేశాయి. ఈ నేపథ్యంలో బెంగాల్‌నుంచి తెచ్చుకున్న పాతమిషన్‌పై పత్రికను ప్రచురించడం ఆచరణ సాధ్యం కాని విషయంగా మారింది. అందుకే ఆఫ్‌సెట్ యంత్రాన్ని తెప్పించాలని నిర్ణయమైంది. అప్పటివరకూ మార్క్సిస్టు కార్యాలయంలో ఒక భాగంగా తీసుకుని నడుస్తున్న ప్రజాశక్తికి నూతన భవనం కూడా అవసరమని భావించారు. అలాంటి సమయంలో ఉద్యమ శ్రేయోభిలాషులైన కాట్రగడ్డ శ్రీనివాసరావు.. నవరంగ్ టాకీస్ పక్కన ఉన్న విలువైన స్థలాన్ని ప్రజాశక్తికి ఇచ్చేందుకు ముందుకొచ్చారు. 1983 మే 1న, ఆ రోజు మేడే మాత్రమే కాక సుందరయ్య జన్మదినం కూడా. ఆయనకు మహాభిమాని, సన్నిహితుడు అయిన శ్రీనివాసరావు ఆ రోజునే భవనాన్ని అంకితం చేయాలని నిర్ణయించారు. సీనియర్ నాయకులైన బిటి రణదివే వచ్చి భవన ప్రారంభోత్సవంతో పాటు ప్రధానోపన్యాసం చేశారు. ఆఫ్‌సెట్‌లో అందంగా ముద్రించిన పత్రికను చూసి పాఠకులు ఎంతగానో మెచ్చుకున్నారు. అప్పటినుంచి సాంకేతికంగానూ పత్రికలో నూతన ప్రయోగాలు మొదలయ్యాయి. మిగిలిన వారికున్న హంగులు లేకున్నా పత్రికలోని యువ మిత్రులు ప్రయోగశీలతతో దాన్ని విభిన్నంగా తేవడానికి ఎప్పటికప్పుడు ప్రయత్నించారు. ఇతర ప్రముఖ పత్రికలవారు కూడా హర్షిస్తూ వచ్చారు. పార్టీ పత్రికే అయినా ప్రజాశక్తి భిన్నంగా ఉంటుందనే వాదన బలపడింది.

ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ఊపిరి

ఇంతలో నాదేండ్ల వెన్నుపోటుతో ఎన్‌టిఆర్ ప్రభుత్వం కూలిపోయింది. రాష్ట్రంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ఉద్యమం మొదలైంది. ప్రజాశక్తి ఆ ఘట్టంలో ఒక ముఖ్య భాగస్వామి అయింది. ప్రజాస్వామ్య ఉద్యమం విజయవాడ నుంచి ప్రారంభమైన రోజునే ప్రత్యేక సంచిక విడుదల చేయడంతో ప్రతివారి చేతిలోనూ అదే కనిపించింది. అప్పటినుంచి నెలరోజుల పాటు మోటూరు హనుమంతరావు.. ప్రతీరోజూ ఇదే విషయమై సంపాదకీయాలు రాశారు. దానికితోడు కదం తొక్కించే శీర్షికలు, నాదేండ్ల మంత్రివర్గాన్ని విస్తరించినప్పుడు 'కీలుబొమ్మ మంత్రివర్గంలో తోలుబొమ్మలు' అని పెట్టిన హెడ్డింగ్ ఎంతగానో ఆకట్టుకుంది. అలాగే ఆ నెలరోజులూ ప్రజాశక్తి ప్రజాస్వామ్య ఉద్యమాభిమానుల ఆదరణకు పాత్రమైంది. ఎన్‌టిఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిగా ప్రతిష్టించిన తరుణంలో అన్నిటికన్నా ముందు ప్రజాశక్తి మార్కెట్లో విడుదలై సంచలనం సృష్టించింది. ముఖ్యమైన పరీక్షా ఫలితాలు వంటివి కూడా పోటీపడి విడుదల చేయడానికి కృషి పెరిగింది. వివిధ ప్రాంతాల్లో ఉత్సాహవంతులైన కార్యకర్తలు విలేకరులుగా వార్తలు పంపించడంతో కవరేజి కూడా మెరుగైంది.

ప్రత్యేకతలు - ప్రతిబంధకాలు

1984లోనే తొలిసారిగా పరిశ్రమల సంచిక, స్వాతంత్ర్యదినోత్సవ ప్రత్యేక సంచికలు విడుదలయ్యాయి. ఇవన్నీ పత్రికస్థాయి పెరిగేందుకు దోహదపడ్డాయి. 1984లో ఇందిరాగాంధీ హత్య జరిగినప్పుడు ప్రజాశక్తి ప్రచురించిన పెద్దఫోటో హిందూ తర్వాత అత్యుత్తమంగా ఉన్నట్టు ప్రశంసించారు. ఇవన్నీ ఉన్నా న్యూస్‌ప్రింట్ వ్యయం, జీతభత్యాలు వగైరాలు పెరగడంతో పత్రిక నిర్వహణ కష్టంగా మారింది. అడ్వర్‌టైజ్‌మెంట్లు చాలని స్థితి. ఆ దశలో యాజమాన్యం ఆరు పేజీల పత్రికను నాలుగు పేజీలకు తగ్గించాలని నిర్ణయించింది. ఇతర పత్రికల పోటీని తట్టుకోవడమే కష్టంగా ఉన్న తరుణంలో ఉన్న పేజీలను తగ్గించడం, పత్రికల్లో వచ్చే ప్రధాన విషయాలేవీ దెబ్బతినకుండా ముందే తగు ప్రణాళిక తయారైంది. ఏమైనా ప్రజాశక్తి రాజకీయ నిబద్ధత, పాఠకాభిమానం దాన్ని నిలబెట్టాయి. ఈ కాలమంతటా సాంకేతికంగానూ, సిబ్బంది దృష్ట్యాను ప్రజాశక్తి హంగులు సమకూర్చుకుంటూనే వచ్చింది. ఉన్నంతలో అదనపు ఆకర్షణలు, శీర్షికలను జతచేసింది. అన్నిటికన్నా ముఖ్యంగా రాజకీయనైశిత్యాన్ని నిలబెట్టడంలో విశేష కృషి చేసింది. రాష్ట్రంలోని రాజకీయ సీనియర్ నాయకుల్లో ఒకరుగా, కమ్యూనిస్టు వ్యాఖ్యాతలలో అగ్రగణ్యుడుగా పేరెన్నికగన్న మోటూరు సంపాదకీయం దానికి పెద్దపెట్టుబడి కాగా, ఉత్సాహం, అంకితబావం గల సంపాదకవర్గం, యాజమాన్యం, సిబ్బంది దాన్ని ముందుకు నడిపే సైన్యంగా పనిచేశారు. అప్పటికే రంగంలో ఉన్న పత్రికలతో దీటుగా అది ముందుకు సాగింది.

1984 ఎన్నికల పోరాటంలో ప్రజాశక్తి ఇచ్చిన సమాచారం, ప్రత్యేక ఫీచరింగ్ నినాదాలు వంటివి అందరినీ ఆకర్షించాయి. 1985లో కారంచేడులో దళితులపై హత్యాకాండ జరిగింది. ఆ వార్తను ముందుగా ఇచ్చిన వాటిలో ప్రజాశక్తి ఒకటి. 1985 మే 25న సుందరయ్య కన్నుమూశారు. పత్రిక మొదటి పేజీలో ఆయన పెద్ద ఫోటోతో రాసిన లీడ్ పాఠకులను కదిలించింది. లౌకిక పార్టీల ఆధ్వర్యంలో సాగిన ఉద్యమాలకు ఎప్పుడూ ప్రజాశక్తి వాణిలా పని చేస్తూ వచ్చింది. దానితో పాటు పలు శీర్షికల ద్వారా రాజకీయ, సైద్ధాంతిక చైతన్యాన్ని పంచిపెట్టింది. 1988 డిసెంబర్‌లో వంగవీటి మోహనరంగా హత్యానంతరం అల్లర్లు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీశాయి. సంయమనంతో సమతుల్యతతో వ్యవహరించి వాస్తవాలను వెలికితీసి ప్రచురించింది.

1987 తర్వాత రాజీవ్‌గాంధీ బోఫోర్స్ కుంభకోణం దేశాన్ని కుదిపేసింది. ఆ సమాచారాన్ని తేవడంతో ప్రజాశక్తి ప్రముఖ పాత్ర వహించింది. హిందూ సహ సంపాదకునిగా ఉన్న ఎన్ రామ్ బోఫోర్సు కుంభకోణం తాలూకా కీలక పత్రాలను తమ పత్రికలో ప్రచురించడానికి అప్పటి సంపాదకులు అంగీకరించనందున ఇతర పత్రికల ద్వారా విడుదల చేశారు. తెలుగులో ఆయన ప్రజాశక్తిని ఎంచుకున్నారు. బోఫోర్స్ వార్తల ఫీచరింగ్‌తో వచ్చిన ప్రజాశక్తి సాయంత్రం మార్కెట్లో పెద్ద సంచలనమైంది. ఆ నేపథ్యంలో 1989లో కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం వచ్చింది. రాష్ట్రంలోని తెలుగుదేశం ఓడిపోయి, కాంగ్రెస్ అధికారం చేపట్టడంతో ప్రజాశక్తి రాజకీయ బాధ్యత పెరిగింది. రాజకీయాంశాలతో పాటు పత్రిక ఆదాయాన్ని పెంచే అడ్వర్‌టైజ్‌మెంట్లు, ఇతర యంత్రాంగాన్ని పెంచుకోవడంపై కేంద్రీకరణ పెరిగింది.

మరో మలుపు

1990 ప్రజాశక్తిలో మరోమలుపు. అందులో ఒకటి కంప్యూటర్ల ప్రవేశం. మరొకటి రంగురంగుల ప్రత్యేక సంచికల ప్రారంభం. అప్పటికే వివిధ దినపత్రికలు కంప్యూటర్లను ప్రవేశపెట్టాయి. కాస్త ఆలస్యమైనా సమగ్రంగా ప్రజాశక్తి కంప్యూటరీకరణను చేపట్టింది. ఉద్యమ శ్రేయోభిలాషి కొండయ్య అందుకు దోహదపడ్డారు. 1999 మే 19 నుంచి కంప్యూటర్ మీద తేవాలనుకున్నది. సిబ్బంది ఉత్సాహం వల్ల మే 1 నుంచే తేగలిగారు. ఇతర పత్రికలు మ్యాటర్ వరకు కంప్యూటర్‌పై చేసి, లే అవుట్, పేస్టింగ్ చేసేవి. కానీ ప్రజాశక్తి ఒకేసారి పేజీనేషన్ చేయడం విశేషం. కంప్యూటర్ వ్యవస్థను లోతుగా అధ్యయనం చేసిన సిబ్బంది, బాధ్యులు అనేక నూతన ప్రక్రియలను అన్వేషించారు. ఆ విధంగా పత్రిక కొత్త ఆకర్షణ సంతరించుకోవడానికి దోహదపడ్డారు. 1990లో గోదావరిగైడ్ పేరిట పుష్కరాల ప్రత్యేక సంచిక వచ్చింది. ప్రజాశక్తి ప్రత్యేక సంచికలు ప్రతిష్టాత్మకంగా రావడానికి అది నాంది పలికింది.

1991లో దశమ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్ రామ్ ప్రజాశక్తి సాంకేతిక పద్ధతులను చూసి ఆనందాశ్చర్యాలు వెలిబుచ్చారు. చేతి కంపోజు నుంచి ఒకేసారి పేజినేషన్‌కు వెళ్లారంటే బూర్జువా దశను దాటి సోషలిస్టు దశలోకి ప్రవేశించారన్న మాట అని చమత్కరించారు. సుందరయ్య రాజకీయాలతో పాటు సాంకేతిక అభివృద్ధి గురించి తనతో తరచూ చర్చించేవారని, ప్రజాశక్తిని చూస్తుంటే ఆయన కలలు నిజమైనట్లు అనిపిస్తోందని రామ్ కరతాళధ్వనుల మధ్య అన్నారు. పదో వార్షికోత్సవానికి సోదర పత్రికల సంపాదకులందరూ హాజరై అభినందించారు. తర్వాతకాలంలో పత్రిక అభివృద్ధి వేగం పుంజుకుంది. 1991లో సోవియట్ విచ్ఛిన్నం, 1992లో బాబ్రీ మసీదు విధ్వంసం వంటి సందర్భాల్లో ప్రజాశక్తి నిర్వహించిన పాత్ర దాన్ని ప్రగతిశీల లౌకిక శక్తులకు మరింత దగ్గర చేసింది.

మరిన్ని ఎడిషన్లు

1994లో హైదరాబాదు ఎడిషన్ ప్రారంభమైంది. ఆ ప్రతిపాదనకు మొదట చాలా మంది భయపడ్డారు. కానీ అధునాతన సాంకేతిక సదుపాయాలతో సులభంగానే ఎడిషన్ ప్రారంభమైంది. జయప్రదంగా నడిచింది. ఇది తెలుగులో వామపక్షపత్రికల చరిత్రలో కొత్త అధ్యాయం. తర్వాత కాలంలో ప్రత్యేక సంచికలు మరింత ఎక్కువగా వచ్చాయి. పత్రిక ఎనిమిది పేజీలైంది. శీర్షికలు పెరిగాయి. కంప్యూటర్ కేంద్రాలు పెరిగాయి. 1999లో పత్రిక కేంద్ర కార్యాలయం విజయవాడ నుంచి హైదరాబాద్‌కు మారింది.

కొత్త పుంతలు

ప్రజాశక్తి ప్రజా ఉద్యమాలతో, ప్రపంచీకరణ వ్యతిరేక పోరాటాలతో పూర్తిగా మమేకమైంది. పత్రికలో శీర్షికలు పెరుగుదలే కాక మరింత జనరంజకంగా మారాయి. యంత్రాంగం విస్తరించింది. చిరకాలంగా ఉన్న లోగో సహా అనేక మార్పులు జరిగాయి. 1997లో విశాఖ ఎడిషన్ రాష్ట్రంలో మూడో ఎడిషన్‌గా అవతరించింది. ఆ తర్వాత చకచకా ఎడిషన్లు పెరిగాయి. ఖమ్మం, కర్నూలు, రాజమండ్రి, కరీంనగర్, ఒంగోలు, శ్రీకాకుళం ఎడిషన్లు వచ్చాయి. ఇంతేకాక వందల సంఖ్యలో కంప్యూటర్ కేంద్రాలు వెలిశాయి. జిల్లా సబ్ సెంటర్లు ఏర్పడ్డాయి. 2004 నుంచి జిల్లాల టాబ్లాయిడ్స్ కూడా మొదలయ్యాయి. సిబ్బంది పెరిగారు. పెరిగిన యంత్రాంగం, విస్తరించిన పునాది, మారిన దృక్పథం ఇవన్నీ కలిసి ప్రజాశక్తిని తెలుగు పత్రికా లోకంలో ఒక విలక్షణ ప్రగతిశీల పత్రికను చేశాయి. ఫలితంగా దాని ప్రతిష్ట, ప్రజాదరణ పెరిగాయి. రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్రప్రదేశ్‌లో ప్రజాశక్తి కొనసాగుతోంది. తెలంగాణలో 2015 మార్చి 21 'నవ తెలంగాణ' పత్రికగా రూపాంతరం చెందింది. 2005 తరువాత రాష్ట్రంలోని వివిధ టాబ్లాయిడ్లు రంగుల్లోకి వచ్చాయి. మెయిన్ 8 నుంచి 10 పేజీలకు, 12 పేజీలకు పెరిగింది. పాఠకులను ఆకట్టుకోవడానికి 'జీవన' శీర్షికతో నాలుగు పేజీలు వచ్చాయి. ఇలా అందుబాటులో ఉన్న నూతన టెక్నాలజీని వాడుకొని ప్రజాశక్తి ముందుకుపోతోంది. పత్రిక అభిమానులు, శ్రేయోభిలాషులు ఉద్యమ బాధ్యతను ప్రత్యేక కాంపెయిన్లతో దాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తూనే ఉన్నారు. అయితే ఇంతలోవచ్చిన కరోనా మహమ్మారి అనేక రంగాలపై తీవ్రప్రభావం చూపుతోంది. ప్రజాశక్తిపై కూడా ఆ ప్రభావం తీవ్రంగా పడింది. ఫలితంగా ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా తాత్కాలికంగా పేజీలను తగ్గించుకోవాల్సి వచ్చింది. జిల్లా వార్తలకు మెయిన్‌లో రెండు పేజీలు కేటాయించింది. ఉన్న పరిమితులతోనే నైపుణ్యం, సామర్థ్యం పెంచుకోవడానికి కృషి చేస్తూ ప్రజాశక్తి ప్రస్థానం సాగిస్తోంది. ప్రత్యామ్నాయ ప్రజా జర్నలిజానికి ప్రతీకగా వెలుగొందుతోంది. ప్రతీ అక్షరం ప్రజల పక్షం అని చాటుతోంది. ●

జిల్లా అభివృద్ధికి వనరులు పుష్కలం

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

జిల్లాలో వ్యవసాయ రంగం అత్యంత కీలకమైనది. 80 శాతం ప్రజానీకం దానిపైనే ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి జీవిస్తోంది. కానీ, అందుకు తగ్గట్టు సాగునీటి వనరులు లేవు. తోటపల్లి జలాశయం లక్ష్యానికి అనుగుణంగా సాగునీరు అందించలేకపోతోంది. చంపావతి, వేగావతి, గోస్తనీ, నాగావళి వంటి ఎన్నో నదులు ఉన్నాయి. వీటిపై మినీ రిజర్వాయర్లు నిర్మించాలన్న ప్రతిపాదన ఎప్పటినుంచో ఉంది. ఆండ్ర, పెద్దగెడ్డ, తాటిపూడి తదితర జలాశయాలు ఆధునికీకరణ నత్తనడకన సాగడం వల్ల శివారు ఆయకట్టుకు సాగునీరు అందడం లేదు. గుర్లగెడ్డ అసంపూర్తిగా ఉండిపోయింది. ఏడొంపుల గెడ్డ, పోతుల గెడ్డ వంటి ఎన్నో జీవగెడ్డలు జిల్లాలో ఉన్నాయి. వీటన్నింటిపైనా చిన్నచిన్న చెక్‌డ్యాములు నిర్మించినా సాగునీరు పుష్కలమే. సుమారు రూ.వెయ్యికోట్లు కేటాయిస్తే జిల్లా సస్యశ్యామలమవుతుంది. కానీ, వీటిపై పాలకులు పెద్దగా దృష్టి పెట్టకపోవడం వల్ల పంటలన్నీ వర్షాధారంగానే సాగుచేయాల్సిన దుస్థితి దాపురిస్తోంది. దీంతో, వ్యవసాయ రంగం ద్వారా జిల్లాకు కేవలం రూ.13,056 కోట్ల (40.09శాతం) ఆదాయం మాత్రమే వస్తోంది. ఈ ప్రభావం రైతులతో పాటు వ్యవసాయ రంగంపై ఆధారపడిన కార్మికులు, వృత్తిదారులపైనా పడింది. అయినప్పటికీ నేలతల్లిని నమ్ముకున్న రైతులంతా

మడ్డువలస ప్రాజెక్టు

వరి, చెరకు, మొక్కజొన్న, పత్తి, అరటి, మినుములు, పెసలు, తదితర అపరాలు వంటి వ్యవసాయ పంటలు సాగుచేస్తూ జీవనం వెల్లదీస్తున్నారు. కూరగాయలు కూడా విస్తారంగా సాగవుతాయి. మామిడి సాగులో రాష్ట్రంలో మన జిల్లా మూడో స్థానంలో ఉంది. వీటన్నింటికీ మార్కెట్ సదుపాయాలు లేకపోవడంతో రైతులు దళారుల బారినపడక తప్పడం లేదు. వ్యవసాయ, ఉద్యాన పంటల ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన చాలా కాలంగా ఉంది. ఇప్పటికైనా దృష్టిపెడితే రైతులకు భద్రత కలగడంతోపాటు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి.

చింతపల్లి తీరంలో నిరుపయోగంగా ఉన్న రిసార్ట్

పర్యాటకాభివృద్ధికి అవకాశాలెన్నో..!

ఓవైపు సముద్ర తీరం, మరోవైపు గిరిజన ప్రాంత, ఇంకోవైపు మైదాన ప్రాంతాలతో భిన్నమైన, వైవిధ్య భరితమైనది మన జిల్లా. సముద్ర తీరం, మైదాన జలాశయాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ఎంతో అవకాశం ఉంది. ఆంధ్రా ఊటీగా పేరుగాంచిన అరకు ముఖద్వారం కూడా మన జిల్లాలోని ఎస్.కోట ఏజెన్సీలోనే ఉంది. ఈ నేపథ్యంలో ఈ మూడు ప్రాంతాల్లోనూ పర్యాటక అభివృద్ధికి అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా చింతపల్లి బీచ్‌ను పర్యాటక హబ్‌గా రూపుదిద్దేందుకు పుష్కలమైన అవకాశాలు ఉన్నాయి. పర్యాటకుల సౌకర్యార్థం ఇప్పటికే అక్కడ రిసార్ట్ ఏర్పాటు చేశారు. ఆ సమీపంలో పురాతన కాలం నుంచివున్న లైట్ హౌస్ రారమ్మంటున్నట్టుగా కనిపిస్తుంది. తాటిపూడి, ఆండ్ర జలాశయాల్లో బోట్లు ఏర్పాటు చేసి పర్యాటకులను ఆకర్షించవచ్చు. గతంతో పోలిస్తే జిల్లాకు రోడ్డు కనెక్టివిటీ, కమ్యూనికేషన్ కూడా పెరిగింది. తద్వారా పర్యాటకులను ఆకట్టుకుని సేవారంగంలో పురోగతి సాధించవచ్చు. ఇటువంటి అవకాశాలను వినియోగించుకోకపోవడం వల్ల సేవారంగంలో కేవలం రూ.14,988 కోట్లు మాత్రమే ఆదాయం సమకూరుతోంది. రాష్ట్ర గణాంకాలతో పోలిస్తే ఇది 13వ స్థానం.

పారిశ్రామికాభివృద్ధికి విస్తృత అవకాశాలు

ఒకప్పుడు జ్యూట్ మిల్లులకు విజయనగరం జిల్లా పెట్టిందిపేరు. 20 మిల్లుల వరకు ఉండేవి. ప్రభుత్వ విధానాల వల్ల జిల్లాలో ప్రస్తుతం నాలుగైదుకు మించి తిరగడం లేదు. ఫెర్రో ఎల్లాయీస్ పరిశ్రమలు జిల్లాలో సుమారు 17 వరకు ఉన్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో ఉనికి కోల్పోవాల్సి వస్తోంది. పూసపాటిరేగ ప్రాంతంలో అరకొరగా కాలుష్యకారక పరిశ్రమలు మినహా చెప్పుకోదగ్గవేవీ లేవు. ఉన్న కొద్దిపాటి పరిశ్రమల మూత వల్ల వేలాది మంది ఉపాధి కోల్పోవడంతో ఆయా కుటుంబాల ఆర్థిక స్థితిగతులు దెబ్బతిన్నాయి. జిల్లాకు వస్తున్న వార్షిక ఆదాయంలో పారిశ్రామిక రంగం ద్వారా వస్తున్న ఆదాయం ఏటా తగ్గిపోవడం ఇందుకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. 2017-18లో 19.3 శాతంకాగా, 2018-19లో 17.6 శాతానికి తగ్గింది. 2019-20 నాటికి అది 15.9 శాతానికి పడిపోయింది. తాజాగా మరింత తగ్గినట్టు అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ రంగం ద్వారా కేవలం రూ.4,520 కోట్ల మేర మాత్రమే ఆదాయ వస్తోంది. పారిశ్రామికాభివృద్ధిలో 13వ స్థానం. అట్టడుగు స్థానం అన్నమాట.

పర్యాటకంగా ఆకట్టుకుంటున్న బొబ్బిలి కోట

ఇటువంటి పరిస్థితుల్లో పారిశ్రామికాభివృద్ధికి చొరవ చూపాల్సి ఉంది. ఇందుకు తగ్గ అవకాశాలు కూడా కుప్పలు తెప్పలుగా ఉన్నాయి. వ్యవసాయ అనుబంధ పరిశ్రమలతోపాటు ఎస్.కోటలో పరిశ్రమల కోసం ఇటీవల కేటాయించిన భూమిలో మల్టీ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేయవచ్చు. విటి అగ్రహారం, బొబ్బిలి గ్రోత్ సెంటర్, సారిపల్లి, కంటకాపల్లి పారిశ్రామిక వాడల్లోనూ పారిశ్రామికాభివృద్ధి కావాల్సినంత స్థలాలు ఉన్నాయి. వీటిని ఏర్పాటు చేయడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంచితే తలసరి ఆదాయం కూడా పెరిగేందుకు అవకాశం ఏర్పాడుతోంది.

విజయనగరం కవులు, కళాకారులు, సాహితీ కుసుమాలు, క్రీడాకారులకు పుట్టినిల్లు. కలియుగ భీముడు కోడిరామ్మూర్తి బల ప్రదర్శనశాల మొదలుకుని మహాకవి గురజాడ స్వగృహం, సర్ విజ్జీ స్టేడియం, రాజీవ్ స్టేడియం, ప్రభుత్వ సంగీత, నత్య కళాశాల తలమానికంగా నిలిచాయి. ఈ రంగాలపై దృష్టిపెట్టడం ద్వారా విజయనగర వైభవానికి ప్రాధాన్యత ఇచ్చినట్టుగా ఉంటుంది. వీటన్నింటిపైనా కొంతమంది దృష్టి పెట్టడం ద్వారా జిల్లా చారిత్రక వైభవాన్ని సుస్థిరంగా నిలుపుకునేందుకు అవకాశం ఉంటుంది.

రౌడీషీట్ కేసుల రద్దుకు చర్యలు

- 62 మందిపై గంజాయి కేసులు
- రోడ్డు ప్రమాదాలు తగ్గాయి
- దిశ చట్టం అమలుకు పకడ్బందీ చర్యలు
- ప్రజాశక్తితో ఎస్‌పి దీపికా పాటిల్

త్వరలో రౌడీషీట్ కేసులను రద్దుచేస్తామని జిల్లా ఎస్‌పి ఎం.దీపికాపాటిల్ అన్నారు. 62 మందిపై గంజాయి కేసులు నమోదు చేశామని, భవిష్యత్తులో దాడులు ముమ్మరం చేస్తామని చెప్పారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు, అత్యాచార ఘటనలు తగ్గుముఖం పట్టాయని వివరించారు. దిశ చట్టం అమలకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయని, వాటిని సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికకు ఆమె ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. మరిన్ని వివరాలు ఆమె మాటల్లోనే....

- ప్రజాశక్తి, విజయనగరం ప్రతినిధి

రౌడీషీట్ కేసులు ఎందుకు రద్దుచేస్తున్నారు?

జిల్లాలో వందలాది రౌడీ షీట్ కేసులు కొనసాగుతున్నాయి. వీటిలో చాలా వరకు అప్పటి పరిస్థితులను బట్టి కొట్లాట కేసుల్లోని నిందితులను కూడా చేర్చారు. వీరిలో చాలా వరకు పరివర్తన చెందినట్టుగా గుర్తించాం. ఈ నేపథ్యంలో కొంతమందిని ఈ కేసుల నుంచి తప్పించేందుకు నిర్ణయించాం. జిల్లా వ్యాప్తంగా 60 వరకు రౌడీ షీట్‌లను రద్దుచేసేందుకు నిర్ణయించాం. ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి.

గంజాయి క్రయ, విక్రయాలపై చర్యలేమిటి?

గడిచిన ఆరు నెలల్లో ఇప్పటి వరకు 62 మందిపై గంజాయి కేసులు నమోదు చేశాం. వీరంతా రెండు కన్నా ఎక్కువసార్లు పట్టుబడ్డవారు. ఒకటి లేదా రెండు సార్లు పట్టుబడిన వారిని హెచ్చరించాం. విజయనగరం, గజపతినగరం, ఎస్.కోట, నెల్లిమర్ల తదితర ప్రాంతాల్లో ఎక్కువ మంది పట్టుబడ్డారు.

'స్పందన'కు ఎక్కువగా ఎలాంటి ఫిర్యాదులొస్తున్నాయి?

ప్రతి సోమవారం నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమానికి ఎక్కువగా సివిల్ కేసులు వస్తున్నాయి. వీటిలోనూ ఎక్కువగా భూ సమస్యలపై ఉన్నాయి. వీటిపై ఇప్పటికే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి డిఎల్‌ఎస్‌ఐ కమిటీని ఫోర్స్‌లోకి తీసుకొచ్చాం. ఈ కమిటీలో ఎస్‌ఐతోపాటు తహశీల్దార్, ఎంపిడిఒ ఉంటారు. వారి పరిధిలో పరిష్కారం కానివాటిని డిఎల్‌ఎ (జిల్లా స్థాయి)కి పంపుతారు. అటు ఫిర్యాదు దారులకు, ఇటు అధికారులకు సమయం వృథా కాకుండా, సమస్య కూడా సకాలంలో పరిష్కరమ య్యేందుకు ఈ దొంతర ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తున్నాం.

రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియంత్రణ ఎలా ఉంది?

గతంతో పోలిస్తే రోడ్డు ప్రమాదాలు తగ్గాయి. రోడ్డు ప్రమాదాల్లో గతేడాది నెలకు 20 చొప్పున మరణాలు నమోదు కాగా, ఈ ఏడాది నెలకు సగటున 16oooooooo మాత్రమే ఉన్నాయి. ఎక్కడికక్కడ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడమే ఇందుకు కారణం. ట్రాఫ్ నిర్వహణపై ఎప్పటికప్పుడు సమీక్షలు చేసి, తగిన సూచనలు, సలహాలు అందిస్తున్నాం. వాహనదారులకు కూడా ఎక్కడికక్కడ ట్రాఫిక్‌పై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం.

మహిళలకు ప్రత్యేక రక్షణ ఉందా?

మహిళల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు, పోలీస్, మహిళా చట్టాలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నాం. ఇటీవల కాలంలో రేప్‌కేసులు కూడా తగ్గాయి. ముఖ్యంగా దిశ యాప్ వల్ల విద్యార్థినులు, మహిళలు ఆకతాయిలను ధైర్యంగా ఎదుర్కొంటున్నారు. మేము చేపట్టిన కార్యక్రమాలే ఇందుకు కారణమని భావిస్తున్నాం. దిశ పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ప్రతి ఫిర్యాదుపైనా సకాలంలో స్పందిస్తున్నాం. నా వంతుగా ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నాను.

పోలీసుల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలేంటి?

పోలీసుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం. కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఎప్పటికప్పుడు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాం. ఇటీవల నిర్వహించిన వైద్య శిబిరంలో 1080 మందికి వైద్య పరీక్షలు నిర్వహించాం. వీరిలో కొంతమందిని వైద్యసేవల కోసం వైద్యులు సిఫార్సు చేశారు. పోలీసుల సమస్యల పరిష్కారానికి కూడా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నాం.

ఇసుక అక్రమ తవ్వకాలు, తరలింపుపై చర్యలేంటి?

ఇసుక అక్రమ త్వకాలు, తరలింపుపైనా చర్యలు తీసుకుంటాం. దీనిపై ఎస్‌ఐ, సిఐ స్థాయి నుంచి డిఎస్‌పిల వరకు ఎప్పటికప్పుడు తగిన సూచనలు చేస్తున్నాం. ఇక మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని, పట్టుబడినవారిపై కఠిన చర్యలకు తీసుకునేందుకు కూడా వెనుకాడేది లేదు.

జిల్లాలో రహదారులు, విద్యాలయాలు, సాగునీటి ప్రాజెక్టులు తదితర మౌలిక సదుపాయాల కల్పినకు భూ సేకరణ వేగవంతం చేశామని, భోగాపురం ఎయిర్‌పోర్టు, కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయాలకు ఇప్పటికే భూమి అప్పగించామని జిల్లా జాయింట్ కలెక్టర్ మయూరి అశోక్ స్పష్టం చేశారు. గిరిజన వర్శిటీలో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.50కోట్లు మంజూరయ్యాయని స్పష్టం చేశారు. ఫేజ్ -2లో 319 గ్రామాల్లో భూ సర్వే జరుగుతోందని తెలిపారు. ఆహారపు అలవాట్లు మారుతున్న నేపథ్యంలో చిరుధాన్యాల సాగును ప్రోత్సహిస్తున్నామని, భవిష్యత్తులో వీటికి మార్కెట్ సదుపాయం కల్పిస్తామని అన్నారు. ఆర్‌బికెల ద్వారా విత్తనాలు సరఫరా చేస్తున్నామని, ఖరీఫ్ పంటలకు అవసరమైన ఎరువులు కూడా ఆయా కేంద్రాల నుంచే రైతులు కొనుగోలు చేసుకోవచ్చని అన్నారు. ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికకు ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. వివరాలు ఆయన మాటల్లోనే....

– ప్రజాశక్తి, విజయనగరం ప్రతినిధి

భూసేకరణ వేగవంతం

- రూ.50 కోట్లతో గిరిజన వర్సిటీలో మౌలిక సదుపాయాలు
- ఫేజ్ -2లో 319 గ్రామాల్లో భూసర్వే
- చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహం
- ఆర్‌బికెల ద్వారా ఎరువుల పంపిణీ
- ప్రజాశక్తితో జెసి మయూర్ అశోక్

మెంటాడ, దత్తిరాజేరు మండలాల సరిహద్దులోని చినమేడపల్లి – మద్రివలస రెవెన్యూ పరిధిలో 560 ఎకరాల భూమిని కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం కోసం ఇటీవల అప్పగించాం. నీటి సదుపాయం, అప్రోచ్ రోడ్లు, విద్యుత్ సబ్ – స్టేషన్లు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు ఇప్పటికే రూ.50కోట్లు మంజూరయ్యాయి. త్వరలోనే ఈ పనులు ప్రారంభమవుతాయి. వర్శిటీ మాస్టర్ ప్లాన్ కూడా సిద్ధమైంది. టిట్లాఘుర్ నుంచి విజయనగరం వరకు ఏర్పాటు కానున్న రైల్వే మూడో లైనుకు భూసేకరణ పూర్తయింది. పనులు కూడా ముమ్మరంగా జరుగుతున్నాయి. రాయ్‌పూర్ నుంచి విశాఖపట్నం వరకూ కొత్తగా నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ రహదారికి 800 ఎకరాలు సేకరించి నేషనల్ హైవే ఆఫ్ అథారిటీకి ఇప్పటికే అప్పగించాం. ఏడాది ఈ రహదారి పనులు కూడా పూర్తికానున్నాయి. రామతీర్థసాగర్ సాగునీటి ప్రాజెక్టు కోసం 20 నుంచి 30ఎకరాలు సేకరించాల్సివుంది. నెల రోజుల్లో సేకరణ పనులు పూర్తిచేయడానికి ప్రణాళిక సిద్ధం చేశాం. తోటపల్లి ల్యాండ్ ఎక్విజేషన్ పూర్తయింది. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి కాలువల నిర్మాణానికి జిల్లా వ్యాప్తంగా 500 ఎకరాల భూమి సేకరించాల్సివుంది. ఇప్పటికే ఒక దఫా నోటిఫికేషన్ కూడా విడుదల చేశాం.

జగనన్న భూ సురక్ష పథకంలో భాగంగా జిల్లాలో చేపట్టిన సమగ్ర భూసర్వే వేగవంతంగా ముందుకు సాగుతోంది. జిల్లా వ్యాప్తంగా 993 గ్రామాలు ఉండగా, ఫేజ్ –1లో 179 గ్రామాల్లో రీసర్వే పూర్తయింది. తొలుత డ్రోన్ సర్వే చేపట్టి, వచ్చిన మ్యాప్ ఆధారంగా రెవెన్యూ అధికారులు, సిబ్బంది సంబంధిత భూములను నేరుగా పరిశీలిస్తున్నారు. అనంతరం అభ్యంతరాలను స్వీకరించి, వాటికి పరిష్కారం చూపాక హద్దురాళ్లను పక్కాగా పాతుతున్నాం. ఫేజ్ –2లో 319 గ్రామాల్లో సర్వే సాగుతోంది. అన్నదమ్ముల గొడవలు, సాగు హక్కు వంటి సమస్యలు ఎక్కువగా మా దృష్టికి వస్తున్నాయి. వాటిని పరిష్కరించుకుంటూనే ముందుకు సాగుతున్నాం. రీ సర్వే విషయంలో మన జిల్లా ప్రథమ, ద్వితీయ స్థానాల్లో ఉంటోంది.

రైతులకు అవసరమైన వ్యవసాయ, ఉద్యాన పంటల విత్తనాలు ఆర్‌బికెల ద్వారా పంపిణీ చేస్తున్నాం. ముఖ్యంగా వరి విత్తనాలు రైతులకు విరివిరిగా పంపిణీ చేశాం. ఎకరాకు 30కేజీల బస్తా చొప్పున పంపిణీ చేశాం. ఇప్పటికే నారుపోత పూర్తయింది. నాణ్యతలేని సీడ్ విక్రయించేందుకు అవకాశం లేకుండా మండల స్థాయిలో తహశీల్దార్, ఎఒ, ఎస్ఐ కలిసి ప్రైవేటు విత్తన విక్రయ దుకాణాలను విజిట్ చేశారు. ఎరువులు కూడా ఆర్‌బికెల్లో వందశాతం సిద్ధంగా ఉంచుతున్నాం.

ఆహారపు అలవాట్లు మారుతున్న నేపథ్యంలో జిల్లాలో రాగులు, జొన్నలు, కొర్రలు, సర్జల సాగును ప్రోత్సహిస్తున్నాం. భవిష్యత్తులో వీటిని రేషన్ డిపోల ద్వారా ప్రజలకు అందించే ఆలోచలో ప్రభుత్వం ఉంది. చిరుధాన్యాలతో తయారైన పిండి, బిస్కెట్స్, మిక్చర్ తదితర తినుబండారాల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేస్తాం. ఇప్పటికే జిల్లా కేంద్రంలో డిఆర్‌డిఎ ఆధ్వర్యాన ఏర్పాటు చేశాం. చిరుధాన్యలను ప్రాససింగ్ చేసే మిల్లులను కూడా విరివిరిగా ప్రోత్సహిస్తున్నాం. ఇటీవలే ఎల్.కోట మండలం కళ్లేపల్లిరేగలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మిల్లెట్ ప్రాససింగ్ యూనిట్‌ను సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. జిల్లాలో జగనన్న సురక్ష పథకం అమలులో జిల్లా ముందంజలో ఉండటం పనిచేసేందుకు మరింత ఉత్సాహాన్నిస్తుంది.

గిరిజన సంక్షేమ శాఖలో అద్భుత ఫలితాలు



సబ్‌ప్లాన్ అమలుపై ప్రత్యేక దృష్టి : గిరిజన సంక్షేమ అధికారి చంద్రశేఖరావు

ప్రజాశక్తి - విజయనగరం

గిరిజన సంక్షేమ శాఖలో చదువుతున్న గిరిజన విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని గత కొన్నేళ్లుగా చూసుకుంటే పది, ఇంటర్‌లో అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నారని జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారిత అధికారి టి. చంద్రశేఖరరావు చెప్పారు. పిల్లలో చదువు పట్ల మక్కువ పెరుగుతుందటంతో వసతి గృహాల్లో విద్యార్థులు చేరిక పెరుగుతుందని తెలిపారు. ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన మరిన్ని విషయాలను మాట్లాడారు..

జిల్లాలో 18 గిరిజన వసతి గృహాలు, ఆశ్రమపాఠశాలలున్నాయి. వీటిలో సుమారు 3,839 మంది విద్యార్థులు చదువుతున్నారు. 8 ఆశ్రమ పాఠశాలల్లో 1595 మంది బాలబాలికలు చదువుతున్నారు. గవర్నమెంట్ ఫ్రీ ప్రైమిరీ పాఠశాలల్లో తొమ్మిది మంది చదువుతున్నారు. ఎనిమిది కళాశాల వసతి గృహాలుండగా ఇందులో 2,275 బాలబాలికలు చదువుతున్నారు. ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో అన్ని వసతులతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండటంతో విద్యార్థుల చేరిక సంఖ్య పెరుగుతోంది. 2021-22, 2022-23 విద్యాసంవత్సరాల్లో పదో తరగతి ఫలితాల్లో వరుసుగా 91, 97 శాతాలతో మంచి ఫలితాలు సాధించారు. రెసిడెన్షియల్ పద్ధతిలో నాణ్యమైన విద్యను అందించడానికి మూడో తరగతి విద్యార్థులకు ఆశ్రమ పాఠశాలలో ప్రవేశాలు కల్పిస్తున్నాం. ఆడియో విజువల్ ఎడ్యుకేషన్ అందించడానికి పది డిజిటల్ తరగతులు ఏర్పాటు చేశాం. అన్ని పాఠశాలల్లో తగినంత సైన్సు లేబరేటిరీలు ఏర్పాటు చేశాం. పిల్లలందరికీ బెడ్ షీట్లు, దుప్పట్లతో పాటు దోమ తెరలు, బంకర్ బెడ్‌లు అందించాం. 1604 మంది విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లు అందించాం. అదనపు పోషకాహారం అందించడానికి ప్రతీ పాఠశాలలో ప్రత్యేకంగా రూపొందించిన కిచెన్ గార్డెన్‌లు పెంచుతున్నాం. వాటి ద్వారా వచ్చిన ఆకు కూరలు, కూరగాయలను విద్యార్థులకు సాధారణ మెనూతో పాటు అందిస్తున్నాం. దీంతో విద్యార్థులకు మంచి పోషక విలువలు గల ఆహారం అందుతుంది. నాడు నేడు కార్యక్రమంలో ద్వారా నాలుగు ఆశ్రమ పాఠశాలలు, నాబార్డు నిధులతో మరో నాలుగు పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నాం. జగనన్న వసతి దీవెన కింద 617 మందికి రూ.59లక్షలు అందించాం. అమ్మఒడి కింది 2,313 మందికి రూ.3.46కోట్లు అందించాం. జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలవుతున్న గిరిజన సబ్ ప్లాన్ నిధులు అమలు కోసం ఇటీవల జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఇందులో ఆయా శాఖల ద్వారా ఖర్చవుతున్న నిధులను సరైన సమయంలో ఖర్చు చేసేందుకు మా వంతు ప్రయత్నం చేస్తున్నామని టి. చంద్రశేఖర్‌రావు తెలిపారు.

సాగునీటి ప్రాజెక్టులపై కారుమబ్బులు

- అరకొర కేటాయింపులూ ఖర్చు చేయని వైనం
- లక్ష్యాన్ని చేరుకోని తోటపల్లి జలాశయం
- నత్తనడకన రామతీర్థసాగర్ పనులు

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

కొనసాగుతున్న రామతీర్థసాగర్ పనులు (ఫైల్)

జిల్లాలో సుమారు 80 శాతం ప్రజానీకం ప్రత్యక్షంగా, పరోక్షంగా వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. వర్షపాతానికి కొదవలేదు. నదులు, జీవ గెడ్డలూ తగినన్ని ఉన్నాయి. వాటిపై జలాశయాలు నిర్మించాలన్న చిత్తశుద్ధి, ఇప్పటికే చేపట్టిన ప్రాజెక్టులను పూర్తిచేయాలన్న ఆసక్తి లేకపోవడంతో నేటికీ లక్షలాది ఎకరాలు బీడువారుతోంది. చేపట్టిన ప్రాజెక్టులు అసంపూర్తిగా ఉండటంతో సాగునీటి కోసం ఎదురు చూస్తున్న కళ్లు కడగండ్లుగా మిగులుతున్నాయి.

సుమారు 64 వేల ఎకరాల సాగునీటిని స్థిరీకరిస్తూనే పార్వతీపురం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో 1,31,221 ఎకరాలకు సాగునీరు అందించేందుకు 2004లో తోటపల్లి ప్రాజెక్టు చేపట్టారు. ఇప్పటి వరకు రూ.891 కోట్లు ఖర్చు చేసినప్పటికీ నిధులు సకాలంలో విడుదల చేయకపోవడం వల్ల అంచనా వ్యయం ఏటా పెరిగిపోతోంది. వైసిపి అధికారంలో వచ్చాక సాగునీటి కేటాయింపులు పరిశీలిస్తే చిత్తశుద్ధి ఏపాటిదో స్పష్టంగానే అర్థమౌతుంది. అధికారిక లెక్కల ప్రకారం 2019-20 బడ్జెట్‌లో రూ.156 కోట్లు కేటాయించగా, ఆచరణలో రూ.13.64 కోట్లు మాత్రమే ప్రభుత్వం విడుదల చేసింది. 2020-21లో రూ.225.57 కోట్ల కేటాయించగా రూ.37.27 కోట్లు చెల్లించింది. 2021-22లో 189.70 కోట్లకు గాను రూ.135 కోట్లే ఇచ్చింది. 2022-23లో రూ.126.61 కోట్లు కేటాయిస్తామని చెప్పినప్పటికీ ఆచరణలో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. మరోవైపు సుమారు రూ.6.37కోట్ల మేర బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో సంబంధిత కాంట్రాక్టర్ పనులు నిలిపేశారు. ఇంకా పిల్లకాలువలు, మదుములు, స్ట్రక్చర్లు, లైనింగ్ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇంకా 291.48 ఎకరాల భూమి సేకరించాల్సి ఉంది. వీటన్నింటికీ ప్రాజెక్టు అధికారులు అంచనా వేసి ప్రతిపాదనలు పంపగా ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేవలం రూ.80.84 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇందులో పెండింగ్ పనులకు రూ.73.13 కోట్లు, భూమి కొనుగోలుకు రూ.3.75 కోట్లు, ఆర్అండ్ఆర్‌కు రూ.3.96 కోట్లు విభజించారు. ఇప్పటికే నిధులు సరిపోక కాంట్రాక్టర్ పనులు నిలిపివేసిన పరిస్థితుల్లో తాజా కేటాయింపులు మరింత విస్మయానికి గురిచేస్తున్నాయి. పెండింగ్ పనుల వల్ల 58,757 ఎకరాలకు సాగునీరు అందడం లేదు.

తోటపల్లి ప్రాజెక్టు

ఆర్థిక సంవత్సరం	కేటాయింపులు	విడుదల
2019-20	156 కోట్లు	13.64కోట్లు
2020-21	225.57కోట్లు	37.27కోట్లు
2021-22	199.70కోట్లు	1.35కోట్లు
2022-23	126.61కోట్లు	4.26
2023-24	80.84కోట్లు	????

24 వేల ఎకరాలకు సాగునీటితో పాటు విజయనగరం ప్రజల దాహార్తిని తీర్చేందుకు తలపెట్టిన రామతీర్థసాగర్ ప్రాజెక్టుకు గతేడాది (2022-23) 124.50 కోట్లు కేటాయిస్తామంటూ బడ్జెట్ సమావేశంలో చెప్పిన ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. అంతకు మునుపు కూడా తోటపల్లి మాదిరిగానే అరకొర బడ్జెట్ కేటాయించింది. ఇటువంటి కారణాల వల్ల రూ.220 కోట్లతో తలపెట్టిన ఈ ప్రాజెక్టు అంచనా విలువ 2020 ఏప్రిల్ నాటికి 739.9 కోట్లకు పెరిగిపోయింది. ఇప్పటి వరకు ఖర్చుచేసింది మాత్రం రూ.281.51 కోట్లే. ఈ నిధులతో బ్యారేజీ పని 90 శాతం, జలాశయం పనులు 60 శాతం, కాలువల పనులు 6 శాతం పూర్తయ్యాయి. మిగులు పనులు, 350 ఎకరాల మేర భూసేకరణ, ఆర్అండ్ఆర్‌కు మరో రూ.458.38 కోట్లు అవసరమౌతాయని ప్రాజెక్టు అధికారులు ఏటా నివేదికలు పంపుతూనే ఉన్నారు. ప్రభుత్వం మాత్రం కంటితుడుపు కేటాయింపులు చేస్తోంది. దీంతో, అటు తోటపల్లి, ఇటు రామతీర్థసాగర్ ప్రాజెక్టులు పూర్తికావడం లేదు.

రామతీర్థసాగర్

ఆర్థిక సంవత్సరం	కేటాయింపులు	విడుదల
2021-22	201 కోట్లు	28.49 కోట్లు
2022-23	124.50 కోట్లు	00
2023-24	50 కోట్లు	????

2023-24 బడ్జెట్‌లో జలాశయం, కాలువల నిర్మాణ పనులకు రూ.101.31 కోట్లు, ఆర్అండ్ఆర్‌కు రూ.175 కోట్లు, భూసేకరణకు రూ.38.24 కోట్లు చొప్పున మొత్తం రూ.314.55కోట్లు కేటాయించాల్సి ఉండగా కేవలం రూ.50కోట్లు కేటాయించారు. ఇందులోనూ పునరావాసానికి రూ.10 కోట్లు పోతే పనులకు మిగిలినవి కేవలం రూ.40 కోట్లే. ఈ నిధులు ఏమూలకూ సరిపోని పరిస్థితి. పనులు ముందుకు సాగకపోవడమే ఇందుకు తార్కాణంగా చెప్పుకోవచ్చు. అటు పార్వతీపురం జిల్లాలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన జంఝావతికీ అంతంత మాత్రంగానే నిధులు కేటాయించారు. జంఝావతికి రూ.39.60 లక్షలు, వెంగళరాయసాగర్‌కు రూ.14.72 లక్షలు, మడ్డువలసకు రూ.17.57లక్షలు కేటాయించారు. తాటిపూడి, ఆంధ్ర, పెద్దగెడ్డ, పెదంకలాం, డెంకాడ ఆనకట్టు, వట్టిగెడ్డ జలాశయాల ఆధునీకరణకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎలాంటి సహకారమూ లేదు. ఇటువంటి పరిస్థితుల్లో సాగునీటి రంగానికి నిధులు పెంచడం, కేటాయించిన నిధులన్నీ విడుదల చేసి, పనులు ముందుకు సాగించాల్సింది పోయి ఉత్తుత్తి సమీక్షల వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని రైతాంగం భావిస్తోంది.

వ్యవసాయంలో 12వ స్థానం

ప్రభుత్వాల వైఖరి, పాలకుల్లో చిత్తశుద్ధి లోపం వెరసి జిల్లా అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే చందాన ఉంది. ఉమ్మడి జిల్లాలో అత్యంత కీలకమైన వ్యవసాయ రంగానిది 12వ స్థానం కాగా, పారిశ్రామిక రంగంలో 13వ స్థానంలో నిలిచి అత్యంత వెనుకబడి ఉంది. ఇక సేవారంగమూ ఇదే స్థానంలో ఈదులాడుతోంది. ప్రభుత్వాలు, పాలకులు మారినా జిల్లాలో ఆర్థిక పరిస్థితులు మాత్రమే మారడం లేదని పలువురు విశ్లేషిస్తున్నారు.

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

- పారిశ్రామిక, సేవారంగాల్లో అట్టడుగున జిల్లా
- తలసరి ఆదాయంలోనూ మారని తీరు
- పెరగని కొనుగోలు శక్తి
- పాలకుల చిత్తశుద్ధి లోపమే కారణాలు

ఉమ్మడి విజయనగరం జిల్లాలో 80శాతం ప్రజానీకం వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. తగిన ప్రోత్సాహం లేకపోవడం వల్ల వ్యవసాయ, ఉద్యాన తదితర పంటల విస్తీర్ణం తగ్గిపోతోంది. మరోవైపు ప్రభుత్వ విధానాల కారణంగా ఉన్న కొద్దిపాటి పరిశ్రమలు మూతపడుతునే ఉన్నాయి. ప్రభుత్వాలు మారుతున్నా అధినేతల పల్లకీలు మోయడం తప్ప రాజకీయంగా జోక్యం చేసుకునే నాధులే లేకపోవడంతో జిల్లా పరిస్థితులు నానాటికీ దిగజారుతున్నాయి. దీంతో, జిల్లాలో గ్రామీణ ముఖచిత్రాలు మారాయి. జిల్లా భౌగోళికంగా 16, 34, 750 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఇందులో వ్యవసాయానికి అనువుగావున్న భూమి 9,25,387.5 ఎకరాల వరకు ఉంది. వ్యవసాయ, ఉద్యాన, వాణిజ్య పంటలు సాగుచేసేందుకు ఎంతో అనువుగా ఉంటుంది. జిల్లా వ్యాప్తంగా వరి, చెరకు, మొక్కజొన్న, పత్తి, మినుములు, పెసలు తదితర అపరాలు వంటి వ్యవసాయ పంటలు ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో కేవలం 3,41,130 ఎకరాల్లో మాత్రమే సాగయ్యాయి. ఇందులో అత్యల్పంగా ఉద్యాన పంటల సాగు కేవలం 1,67,902 ఎకరాల్లో మాత్రమే ఉంది. నాన్ ఫుడ్ క్రాప్ ఏరియా కూడా 23,096 (6శాతం) ఎకరాలుగా నమోదైంది. గతంలో పోలిస్తే క్రమంగా సాగు విస్తీర్ణం తగ్గుతోంది. సాగు విస్తీర్ణం కన్నా బీడువారుతున్న సాగుభూములు 2శాతం అధికంగా ఉండడం గమనార్హం. సుమారు 80శాతం జనాభా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ రంగాలపై ఆధారపడి జీవిస్తున్నారు. కానీ, సాగునీటి వసతి కల్పించక పోవడం, ఉద్యాన పంటలను తగినంతగా ప్రోత్సహించకపోవడం, ప్రభుత్వం తరపున బోర్లు, బావులు మంజూరు చేయక పోవడం, మైక్రో ఇరిగేషన్ పథకాలు పూర్తిగా స్తంభించడం వంటి కారణావల్ల సాగుభూమి తగ్గుతోంది. లక్షా 30 వేల ఎకరాలకు సాగునీరు అందించేం దుకు తలపెట్టిన తోటపల్లి ప్రాజెక్టు మిగులు పనులు పూర్తికాకపోవడం వల్ల లక్ష్యం నీరుగారుతోంది. ఇప్పటికీ సుమారు 80వేల ఎకరాలకు మించి సాగునీరు అందడం లేదు. తారకరామ తీర్థసాగర్ చేపట్టిన దాదాపు 16ఏళ్లు దాటుతున్నా అతీగతీ లేదు. జంఝావతి ప్రాజెక్టు తలపెట్టిన 40ఏళ్లు దాటిపోయింది.

ఇక మైక్రో ఇరిగేషన్‌కు అనేది దాదాపు లక్ష్యం అనేదే లేకుండా పోయింది. దీనికితోడు వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులకు స్థానికంగా మార్కెట్ సదుపాయం కల్పించక పోవడం కూడా సాగుభూమి తగ్గుదలకు మరో కారణంగా చెప్పుకోవచ్చు. దీంతో, వ్యవసాయ రంగం ద్వారా జిల్లాకు కేవలం రూ.13,056 కోట్ల (40.09శాతం) ఆదాయం మాత్రమే వస్తోంది. ఈ ప్రభావం రైతులతోపాటు వ్యవసాయ రంగంపై ఆధారపడిన కార్మికులు, వృత్తిదారులపైనా పడింది. మత్స్యకారులు, వడ్రంగి, చేనేత వంటి వృత్తుల నుంచి నేటి తరం దూరమౌతోంది. సుమారు 30ఏళ్లలో వచ్చిన మార్పులే ఇందుకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. జిల్లాలో జ్యూట్ మిల్లులు దాదాపు మూతపడ్డాయి. ఒకప్పుడు 20మిల్లులు ఉన్న ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం నాలుగైదుకు మంచి తిరగడం లేదు. ఫెర్రో ఎల్లాయిస్ కంపెనీలకు చెంతనే ముడిసరుకు ఉన్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల సహకారం కొరవడడంతో ఇప్పటికే ఉన్న పరిశ్రమలు ఉనికి కోల్పోవాల్సి వస్తోంది. పూసపాటిరేగ ప్రాంతంలో అరకొర పరిశ్రమలు మినహా ఇంకేమీ చెప్పుకోదగ్గ పరిశ్రమలేవీ లేవు. ఉన్న కొద్దిపాటి పరిశ్రమల మూత వల్ల వేలాది మంది ఉపాధి కోల్పోవడంతో ఆయా కుటుంబాల వారి ఆర్థిక స్థితిగతులు దెబ్బతిన్నాయి. జిల్లాకు వస్తున్న వార్షిక ఆదాయంలో పారిశ్రామిక రంగం ద్వారా వస్తున్న ఆదాయం ఏటా తగ్గిపోవడం ఇందుకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. 2017-18లో 19.3శాతం కాగా, 2018-19లో 17.6శాతానికి తగ్గింది. 2019-20 నాటికి అది 15.9శాతానికి పడిపోయింది. ప్రస్తుతం రూ.14,988 కోట్లు మాత్రమే ఆదాయం వస్తోంది. ఆర్థికాభివృద్ధిలో అత్యంత కీలకమైన వ్యవసాయ, పారిశ్రామిక రంగాలే ఇలా ఉంటే సేవారంగంలో పురోగతి ఆశించడం అత్యాసే అవుతుంది.

నెరవేరని విభజన హామీలు

రాష్ట్ర విభజన సందర్భంగా జిల్లాకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఒక్కటంటే ఒక్కటీ నెరవేరలేదు. పైగా కేంద్ర వైఖరి వల్ల ఉన్న కొద్దిపాటి ఉద్యోగాలు, ఉపాధి మార్గాలు కోల్పోవాల్సి వచ్చింది. జిల్లా అభివృద్ధి మూడు అడుగులు ముందుకు.. ఆరడుగులు వెనక్కి అన్న చందంగా మారింది. దీనిపై రాష్ట్రంలో నేడు అధికారం చలాయిస్తున్న వైసిపి గానీ, ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న టిడిపి గానీ ప్రశ్నించడం లేదు. అంతకు ముందు అధికారంలో ఉన్నప్పుడు కూడా టిడిపి.. కేంద్రంపై ఒత్తిడి చేయలేదు. దీంతో విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల అభివృద్ధి మరింత ప్రశ్నార్థకంగా మారింది. శాసన మండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు మాత్రం బిజెపి ఇచ్చిన హామీలపై నిరంతరం ప్రశ్నిస్తూనే ఉన్నారు. కేంద్రంపై ఒత్తిడి చేయాలంటూ శాసనమండలిలో ఎంతమొత్తుకుంటున్నా అధికార, ప్రతిక్ష పార్టీ సభ్యుల్లో చలనం రావడం లేదు.

బిజెపిని ప్రశ్నించని వైసిపి, టిడిపి • జనసేన తీరూ అంతే

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

రాష్ట్ర విభజన నేపథ్యంలో ఉమ్మడి విజయనగరం జిల్లాలో పారిశ్రామిక నగరాన్ని నిర్మిస్తామని, ఫుడ్‌పార్కులు, ఎలక్ట్రానిక్ అండ్ హార్డ్‌వేర్ పార్కు ఏర్పాటు చేస్తామని, గిరిజన యూనివర్సిటీని నిర్మిస్తామని, విజయనగరాన్ని స్మార్ట్ సిటీగా తయారు చేయారు చేస్తామని కేంద్ర ప్రభుత్వం హామీలు గుప్పించింది. అటు పూసపాటిరేగ తీరంలో పోర్టు, భోగాపురంలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మిస్తామని కూడా చెప్పింది. విద్యల నగరమైన విజయనగరంలో సంగీత, లలిత కళల అకాడమీ ఏర్పాటుకు హామీ ఇచ్చింది. దీంతోపాటు వెనుకబడిన జిల్లాకు ప్రత్యేక నిధులు కేటాయిస్తామని నమ్మబలికింది. ఏడాదిలో తోటపల్లి సాగునీటి ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పింది. ఇవేవీ ఆచరణలో నెరవేరలేదు. వైసిపి అధికారంలోకి వచ్చాక కూడా వీటన్నింటినీ పక్కనబెట్టింది.

ముఖ్యంగా విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలు పూర్తిగా వ్యవసాయ ఆధారితంగా మనుగడ సాగిస్తున్నాయి. వర్షాలకు కొదవలేదు. కానీ, సాగునీటి వనరులను అభివృద్ధి చేయకపోవడం వల్ల నీరంతా వృథాగా పోతోంది. దీంతో మన జిల్లాకు వ్యవసాయ రంగం ద్వారా కేవలం 41.2 శాతం మాత్రమే వస్తోంది. ఈ వెనుకబాటును అధిగమించేందుకు కేంద్రం

గిరిజన యూనివర్సిటీ భూములను పరిశీలిస్తున్న కేంద్ర బృందం సభ్యులు

సాయం చేయకపోవడంతో తోటపల్లి సాగునీటి ప్రాజెక్టు పనులు పడకేశాయి. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత ఏటా కేటాయింపులు తప్ప ఒక్క రూపాయి కూడా విడుదల చేయకపోవడంతో తోటపల్లి ప్రాజెక్టు లక్ష్యం నీరుగారుతోంది. 16 ఏళ్లు కావస్తున్నా రామతీర్థసాగర్ పనులు ముందుకు సాగడం లేదు. అటు ఫుడ్ పార్కుల హామీ నెరవేరలేదు.

ఇటు పారిశ్రామిక, సేవా రంగాల్లోనూ వెనుకబాటు ఉంది. జిల్లాకు వస్తున్న ఆదాయంలో పారిశ్రామిక రంగం ద్వారా అభివృద్ధి 15.9శాతంగా ఉంది. ఈ నేపథ్యంలో జిల్లాలో పారిశ్రామిక నగరాన్ని ఏర్పాటు చేస్తామని, ఎలక్ట్రానిక్ అండ్ హార్డ్‌వేర్ పార్కు హామీ ఇచ్చినప్పటికీ ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. పైగా కేంద్ర ప్రభుత్వ వైఖరి వల్ల జిల్లాలో జ్యూట్, చక్కెర పరిశ్రమలు మూతపడ్డాయి. ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమలు చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాయి. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత ఉమ్మడి విజయనగరం జిల్లాలో సుమారు 30 వేల మంది కార్మికులు ఉపాధి కోల్పోయారు. మరోవైపు విజయనగరం జిల్లా కేంద్రంలోని విటి అగ్రహారం, బొబ్బిలి గ్రోత్ సెంటర్, సారిపల్లి, కంటకాపల్లి పారిశ్రామిక వాడల్లో అనేక పరిశ్రమలు కనుమరుగయ్యాయి. మరికొన్ని ప్లాట్లలో అసలు పరిశ్రమలే ఏర్పాటు చేయలేదు.

ఇలా విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలు పారిశ్రామిక రంగంలో రాష్ట్రంలోనే వెనుకబడ్డాయనడంలో సందేహం లేదు. గిరిజన వర్సిటీ అడ్మిషన్లు ప్రారంభించి మూడేళ్లు గడుస్తున్నా ఇప్పటికీ శాశ్వత ప్రతిపాదికన భవన సముదాయం నిర్మాణానికి చర్యలు తీసుకోలేదు. స్థల గుర్తింపు, సేకరణ పేరుతో కేంద్ర ప్రభుత్వం కాలక్షేపం చేసింది. దీంతో తరగతులు, ప్రయోగాలు పరాయి పంచన సాగుతున్నాయి. జిల్లాలో పోర్టు నిర్మాణం విషయమై కనీస ప్రస్తావన లేదు. గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్టు పేరిట సుమారు 2 వేల ఎకరాలు సేకరించి ఏళ్లు గడిచాక శంకుస్థాపన చేసినా, నిర్మాణ పనులు చేపట్టలేదు.

ప్రజలకు అందుబాటులో డిసిఎంఎస్ సేవలు

- మార్కెటింగ్, సరసనమైన ధరల కల్పనే లక్ష్యం
- రైతులకు విత్తనాలు, ఎరువుల పంపిణీ
- ఆధునిక యాజమాన్య పద్ధతులపై అవగాహన సదస్సులు
- ప్రభుత్వ స్కూళ్లకు డిజిటల్ క్లాస్‌రూం మెటీరియల్ పంపిణీ
- రూ.100 కోట్ల స్థిరాస్తులు, రూ.20 కోట్ల టర్నోవర్
- ప్రజాశక్తితో డిసిఎంఎస్ చైర్‌పర్సన్ అవనాపు భావన

వివిధ రంగాల ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడంతోపాటు తద్వారా ఉత్పత్తి చేసిన వస్తు సామగ్రిని సరసమైన ధరలకు ప్రజలు, సంస్థలకు అందుబాటులో ఉంచడమే లక్ష్యంగా డిసిఎంస్ పనిచేస్తోందని డిసిఎంస్ (జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ) చైర్‌పర్సన్ అవనాపు భావన అన్నారు. గతంలో డిసిఎంస్‌లను పూర్తిగా నిర్వీర్యం చేయడం వల్ల ప్రస్తుతం పరిమితమైన సేవలు అందిస్తున్నామని, దీన్ని అధిగమించేందుకు కృషిచేస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం రైతులకు విత్తనాలు, ఎరువులు సరఫరా చేయడంతోపాటు ఆధునిక యాజమాన్య పద్ధతులపై అవగాహనా సదస్సులు కూడా నిర్వహిస్తున్నామని వివరించారు. ఇటు ప్రభుత్వ స్కూళ్లకు అవసరమయ్యే డిజిటల్ క్లాస్ రూం మెటీరియల్స్ కూడా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికకు ఆమె ఇంటర్వ్యూ ఇచ్చారు. వివరాలు ఆమె మాటల్లోనే....

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

కార్యకలాపాల నిర్వహణలో విజయనగరం డిసిఎంస్ 5వ స్థానంలో ఉంది. సుమారు రూ.100 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయి. రాష్ట్రంలో రూ.20కోట్లకుపైగా టర్నోవర్ చేస్తున్న వాటిలో విజయనగరం డిసిఎంఎస్ ఒకటి. స్థిరాస్తులు, ఆర్థిక కార్యకలాపాల ఆధారంగా డిసిఎంస్‌ను మరింత అభివృద్ధిచేసి, ప్రజలకు అన్ని విధాలా సహకారం అందించేందుకు ప్రయత్నం చేస్తున్నాం. జిల్లాలో విజయనగరం, బొబ్బిలిలో రెండు డిసిఎంస్ బ్రాంచిలు ఉన్నాయి. వీటి ద్వారా ఉత్పత్తుల కొనుగోలు, తద్వారా కొన్ని ఉత్పత్తులను తయారు చేసి సరసమైన ధరలకు విక్రయిస్తున్నాం. గత ప్రభుత్వం డిసిఎంఎస్‌లను పూర్తిగా నిర్వీర్యం చేసింది. వైసిపి అధికారంలోకి వచ్చాక క్రమంగా బలోపేతం చేసేందుకు ప్రయత్నాలు జరిగాయి. తాను చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించాక అందుకనుగుణంగా కృషి చేస్తున్నాను. ముఖ్యంగా రైతులకు ఆధునిక సాగు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నాం. ఆర్గానిక్ ఫార్మింగ్‌పై అవగాహన సదస్సులు నిర్వహించాం. ఇటీవల కాలంలో రాగులు, జొన్నలు వంటి మిల్లెట్స్‌ను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఇటీవల విజయనగరం జిల్లా కేంద్రంలో ఉత్తరాంధ్ర జిల్లాల జెసిలు, వ్యవసాయం, అనుబంధం శాఖల అధికారులతో ప్రత్యేక వర్క్‌షాప్ కూడా జరిగిన సంగతి తెలిసిందే.

రైతులకు ప్రస్తుతం విత్తనాలు, ఎరువుల పంపిణీ పంపిణీ చేస్తున్నాం. భవిష్యత్తులో విరివిగా పంపిణీ చేసేందుకు ప్రణాళిక రూపొందించాం. ఆధునిక యాజమాన్య పద్ధతులపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు కూడా భవిష్యత్తులో పంపిణీ చేసే విధంగా డిసిఎంఎస్‌ను బలోపేతం చేస్తున్నాం. ఇందుకనుగుణంగా ప్రభుత్వం సహకారం అందిస్తోంది. లాభ, నష్టాలతో సంబంధం లేకుండా సహకారం అందించడం డిసిఎంఎస్ లక్ష్యం. అందువల్ల తమ వద్ద విత్తనాలు లేదా ఎరువులు కొనుగోలు చేయడం ద్వారా పెట్టుబడి తగ్గి, ఉత్పత్తి పెంచేందుకు అవకాశం ఉంటుంది. గత ఏడాది డిసిఎంఎస్ ద్వారా 200 మెట్రిక్ టన్నుల సీడ్, ఫెర్టిలేజర్స్ రైతులకు పంపిణీ చేశాం. ఈ ఏడాది కూడా అంతకు మించి విత్తనాలు సరఫరా చేసేందుకు ప్రణాళిక రూపొందించాం. భవిష్యత్తులో వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు పంపిణీ చేయాలనే తలంపుతో ప్రభుత్వం ఉంది. ఇటీవల యూరియా వాడకం పెరుగుతున్న నేపథ్యంలో నానో యూరియా అందుబాటులోకి తెస్తున్నాం.

కేవలం వ్యవసాయరంగానికే కాకుండా అన్ని రంగాల్లోనూ తమ సేవలు విస్తరించాలనే సంకల్పంతో ఉన్నాం. అయితే, సిబ్బంది, ఆర్థిక పరిస్థితుల రీత్యా ప్రస్తుతం కొన్ని రంగాల్లో విస్తరిస్తున్నాం. వ్యవసాయంతోపాటు విద్యారంగం కూడా అత్యంత కీలకం కాబట్టి ప్రభుత్వ స్కూళ్లకు డిజిటల్ క్లాస్‌రూం మెటీరియల్ పంపిణీ కొనుగోలు చేసి, బహిరంగ మార్కెట్ కన్నా తక్కువ ధరకు విక్రయిస్తున్నాం. ఇప్పటి వరకు విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో సుమారు 75స్కూళ్లకు డిజిటల్ క్లాస్ రూంలకు అవసరమైన ప్రొజెక్టర్, మోనిటర్, సిపియు తదితర సామగ్రి ఓపెన్ మార్కెట్ ధరలపై రూ.50 తగ్గించి అందజేశాం. గత ఏడాది కణపాక యూత్ హాస్టల్‌లో డిఆర్‌డిఎ ఆధ్వర్యాన నిర్వహించిన టెక్స్‌టైల్ శిక్షణలో తమ వంతు భాగస్వామ్యమయ్యాం.

ఇటీవల కాలంలో మిల్లెట్స్, ఆర్గానిక్ బెల్లంతో డిసిఎంస్ తరపున తినుబండారాలు తయారు చేస్తున్నాం. వాస్తవానికి ఇటువంటి ప్రయత్నం ఇప్పుడిప్పుడే ప్రారంభమైంది. భవిష్యత్తులో సిబ్బంది, ఇతర అవకాశాలను పెంపొంది ంచుకుని మిల్లెట్స్‌తో తయారుచేసిన తినుబండారాలను మరింత ఎక్కువగా తయారు చేయడం ద్వారా ఇటు రైతులకు మార్కెట్ సదుపాయం, వినియోగదారులకు సరసమైన ధరలకు అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం.

ఇప్పటికే అంగన్‌వాడీ కేంద్రాలు, స్కూళ్లలో పిల్లలకు ప్రభుత్వం తరపున అందించే న్యూట్రీషన్ ఫుడ్ డిసిఎంస్ ద్వారా తయారుచేసి కొంతమేర పంపిణీ చేస్తున్నాం. ఇందుకోసం రాగులు, జీడి, బెల్లం వంటివి రైతుల నుంచి కొనుగోలు చేసేందుకు ప్రణాళిక తయారు చేశాం. వర్కింగ్ క్యాపిటల్ తక్కువగా ఉండడం వల్ల ప్రయోగాత్మకంగా తొలుత పరిమితమైన ఉత్పత్తులను కొనుగోలు చేసి, కొన్ని శాఖలు, సంస్థలకు మాత్రమే సప్లయి చేయాలని, ఆ తరువాత క్రమంగా విస్తరించాలని భావిస్తున్నాం.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

విజయనగరం జెడ్‌పిటిసి కెల్ల శ్రీనివాసరావు

ప్రజాశక్తి - విజయనగరం రూరల్

డిప్యూటి స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి సహకారంతో మండలంలో మౌలిక సదుపాయలు కల్పనకు కృషి

చేస్తున్నామని జెడ్‌పిటిసి కెల్ల శ్రీనివాసరావు అన్నారు. ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. మరిన్ని వివరాలు ఆయన మాటల్లోనే..

మండలంలో తాగు నీరు, రహదార్లు, సీసీ డ్రైన్స్, కాలువుల నిర్మాణానికి ప్రత్యేక దృష్టి పెట్టాం. మండలంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరకీ ఇల్లు స్థలాలు, పెన్షన్, ఇతర సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. ఇటీవల ప్రారంభించిన జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యేలా నిత్యం ప్రజల్లోనే ఉంటున్నాం. జొన్నవలస గ్రామంలో తొలి విడతగా జల జీవన్ మిషన్ ద్వారా రూ. 18లక్షలతో 600 ఇళ్లకు ఇంటింటి కుళాయి వేశాం. రెండో విడతగా రూ.12 లక్షలతో 350 ఇళ్లకు కుళాయిలు మంజూరయ్యాయి. గ్రామంలో రూ.6 లక్షలు ఉపాధి హామీ నిధులు ద్వారా మంచి నీటి కోనేరును సుందరీకరించాం. జిల్లా పరిషత్ నిదుల ద్వారా ఆరోగ్య ఉపకేంద్రం నుంచి మండల పరిషత్ స్కూలు వరకు రూ.10 లక్షలతో సీసీ రోడ్డు, కాలువలు నిర్మాణం చేపట్టాం. ఎన్నో ఏళ్లుగా ఉన్న కరెంటు సమస్య గడప గడప కార్యక్రమం ద్వారా తీరింది. అదనంగా ట్రాన్సఫార్మెర్‌ను కూడా ఏర్పాటు చేసుకున్నాం. నీటి సమస్య తీర్చేందుకు గ్రామంలో 5 బోర్లు ఏర్పాటు చేశాం. బీసీ కాలనీలో రూ.30 లక్షలతో మంజూరైన సీసీ కాలువ పనుల జరుగుతున్నాయి. మండల పరిషత్ నిధులు నుంచి యాతల మదుముకు రూ. 5 లక్షలు, అంగన్వాడీ భవనానికి రూ.5 లక్షలు మంజూరయ్యాయి. గ్రామంలో రూ.36 లక్షలతో సచివాలయ భవనం, రూ.21 లక్షతో రైతు భరోసా కేంద్రం నిర్మించాం. అర్ అండ్ బి రోడ్డు నుంచి జిల్లా పరిషత్ స్కూల్ వరకు రూ.5 లక్షలు, చిన్నవీధి రామమందిరం నుంచి జెడ్‌పి స్కూలు వరకు రూ.4 లక్షలు సీసీ డ్రయిన్స్‌కి మంజూరయ్యాయి. రాబోయే కాలంలో గ్రామ, మండల అభివృద్ధికి కృషి చేస్తానని జెడ్‌పిటిసి కెల్ల శ్రీనివాసరావు స్పష్టం చేశారు.



ఉత్పత్తిలో రెండో స్థానం..

ధరలో దయనీయం

జీడి రైతులు నిలువు దోపిడీ • మద్దతుధర కల్పించని ప్రభుత్వం

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

ఉమ్మడి 8 జిల్లాల్లో 4,57,500 ఎకరాల్లో జీడి తోటలు సాగవుతున్నాయి. ఇందులో అత్యధికంగా శ్రీకాకుళం జిల్లా ఉద్దానం, గిరిజన ప్రాంతాల్లో సుమారు 65,000 వేల ఎకరాల్లోనూ, విజయనగరం జిల్లాలో గిరిజన ప్రాంతాలలో సుమారు 60,000 ఎకరాల్లో జీడితోటలు విస్తరించివున్నాయి. జీడితోటల దుక్కి, గొప్పులు, క్రిమిసంహారక మందులు, ఎరువులు తదితర భారీగానే పెట్టుబడులు అవుతున్నాయి. జీడి సాగుచేస్తున్న కుటుంబాల్లో ఎక్కువ భాగం ఇదే జీవనాధారం. పిల్లల, చదువులు, పెళ్లిళ్ల, ఇతర శుభ కార్యాలు జీడి ఉత్పత్తుల సీజన్‌తో ముడిపడి ఉంటాయి. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2లక్షల కుటుంబాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనోపాధి పొందుతున్నాయి. ఇంతటి ప్రాధాన్యగల జీడితోటల ఆధారంగా శ్రీకాకుళం జిల్లా పలాస, విజయనగరం జిల్లా మరుపల్లి, తూర్పుగోదావరి జిల్లా మోరి, ప్రకాశం జిల్లాలో వేటపాలెం ప్రాంతాల్లో జీడిపరిశ్రమలు ఎక్కువగా ఆవిర్భవించాయి. ఏటా 99వేల ఉన్నుల ఉత్పిత్తితో దేశంలో రెండువస్థానంలో ఉంది. మన రాష్ట్రంలోని జీడిపప్పుకు దేశ, విదేశాల్లో మంచి డిమాండ్ కూడా ఉంది. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాలో ఉద్దానం, పలాస, మందస, వజ్రపుకొత్తూరు, సోంపేట, కవిటి మండలాలు జీడి సాగుకు అత్యంత అనుకూలం. ఒక్క పలాస ప్రాతంలో 250 పరిశ్రమలు ఉన్నాయి. ముఖ్యంగా జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో పలాస జీడిపప్పుకు డిమాండ్ ఉంది. ఒకప్పుడు తిరుమల తిరుపతి దేవస్థానమునకు పలాస జీడిపప్పు కొనుగోలు చేసేవారు. అందుకే చాలా చోట్ల జీడిపరిశ్రమలు ఉన్నప్పటికీ పలాస జీడి మార్కెట్ ధరల నిర్ణయంలో ప్రధాన ప్రాత వహిస్తుంది. జీడి సాగు, ప్రాసెసింగ్‌లో ఎక్కువగా గిరిజనులు ఆధారపడి జీవిస్తున్నారు. వరి, గోధుమ, చెరకు వంటి పంటల మాదిరిగా మద్దతు ధర లేకపోవడంతో జీడి రైతులు వ్యాపారస్తుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సి వస్తోంది.

జీడిసాగులో కేరళ దేశంలో మొదటి స్థానంలోవుండగా, మన రాష్ట్రం రెండో స్థానంలో ఉంది. దేశ, విదేశాలకు ఇక్కడి నుంచే జీడిపప్పు ఎగుమతి అవుతోంది. వెయ్యికిపైగా జీడి పరిశ్రమలు ఉండగా వాటిలో లక్షలాది మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మంది జీవనోపాధి పొందుతున్నారు. మద్ధతు ధర కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడంతో జీడి రైతుల పరిస్థితి దయనీయంగా మారుతోంది. ఇదే పరిస్థితి కొనసాగితే జీడిపరిశ్రమ కూదేలవుతుందని, ఫలితంగా రాష్ట్రంలోవున్న కాస్త ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కూడా కోల్పోవాల్సిన పరిస్థితి కూడా ఏర్పడుతుందని పలువురు భావిస్తున్నారు.

జీడితోట

80 కేజీ బస్తాకు రూ.15వేలు నుంచి రూ.16 వేల వరకు ధర చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్న విషయం విదితమే. బహిరంగ మార్కెట్‌లో జీడి పప్పుధర ఆకాశాన్ని అంటుతున్నప్పటికీ రైతుల వద్ద 80కేజీల జీడి పిక్కల బస్తా ధర రూ.8వేలు మాత్రమే పలుకుతోంది. దీంతో, రాష్ట్ర వ్యాప్తంగా, ముఖ్యంగా ఉత్తరాంధ్ర జీడి రైతులు మద్దతు ధర కోసం రోడ్లెక్కారు. 80 కేజీ బస్తాకు రూ.15వేలు నుంచి రూ.16వేల వరకు ధర చెల్లించాలని, మిగతా ఆహార పంటలు మాదిరిగా జీడిపంటకు కూడా ఏటా మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. పలాస కేంద్రంగా జీడి పరిశోధన కేంద్రం, కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలనే డిమాండ్ ముందుకు వచ్చింది. కేరళలోని రబ్బరు, కాయర్బోర్డు మాదిరిగా జీడి బోర్డు ఏర్పాటు చేయాలని కూడా కోరుతున్నారు. ఇప్పటికే చాలా జిల్లాల్లో ధర్నాలు, రోస్తారోకోలు తదితర రూపాల్లో నిరసన వ్యక్తం చేస్తున్న విషయం విధితమే. గతంలో పలాస శాసన సభ్యులు సీదిరి అప్పలరాజు దృష్టికి, ఆయన ద్వారా దష్టికి సిఎం జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని జీడిపిక్కల రైతాంగ పోరాట కమిటీ, సిపిఎం తదితర వామపక్షాలు పార్టీలకు చెందిన నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వ్యవసాయ రంగ పరిశ్రమలకు జిల్లా అనుకూలం

వ్యవసాయరంగ పరిశ్రమలకు జిల్లా ఎంతో అనుకూలంగా ఉంటుందని పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఆర్.పాపారావు అన్నారు. నిర్మాణరంగ పరిశ్రమలపై ఆసక్తి పెరుగుతోందన్నారు. ఎస్.కోటలో స్మాల్‌స్కేల్ పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం కీలక నిర్ణయం చేసిందన్నారు. కొత్తవలసలో ఫుడ్‌పార్కుకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని చెప్పారు. వివిధ రంగాల్లో అవగాహన, సృజనాత్మకత, ఆర్థికంగా అవకాశం ఉన్నవారు ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా పరిశ్రమలు ఏర్పాటుచేయడం ద్వారా మరింత మందికి ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని వివరించారు. ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికకు ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...

- నిర్మాణరంగ పరిశ్రమలపై పెరుగుతున్న ఆసక్తి
- శృంగవరపుకోటలో చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు నిర్ణయం
- కొత్తవలసలో ఫుడ్‌పార్క్కుకు సన్నాహాలు
- ఔత్సాహికులకు ప్రభుత్వ ప్రోత్సాహం
- 'ప్రజాశక్తి'తో పరిశ్రమల శాఖ జిఎం ఆర్.పాపారావు

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

జిల్లాలో ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 40 వరకు ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమలు ఉండగా, ఒక్క మన జిల్లాలోనే 17 వరకు ఉన్నాయి. జ్యూట్ పరిశ్రమలు చాలా కాలంగా ఉన్నప్పటికీ ప్రస్తుతం చాలా వరకు మూతపడ్డాయి. పారిశ్రామిక అభివృద్ధికి కూడా జిల్లాలో పుష్కలమైన అవకాశాలు ఉన్నాయి. పూసపాటిరేగ ప్రాంతంలో రెండు ఫార్మా కంపెనీలు, కొత్తవలస ప్రాంతంలో రెండు స్టీల్ పరిశ్రమలు ఉన్నాయి. ఉన్నంతలో మన జిల్లాలో ఇవే పెద్ద కంపెనీలు. ఇవి కాకుండా విజయనగరం బయోటెక్ వంటి మధ్యతరహా పరిశ్రమలు 25 వరకు ఉన్నాయి. మన జిల్లాలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు పుష్కలమైన అవకాశాలు ఉన్నాయి. జిల్లాలో వరి ప్రధానమైన పంట. వరి ఉత్పత్తికి తగ్గట్టు ధాన్యం మిల్లులు లేవు. పక్కనే ఉన్న పార్వతీపురం జిల్లాతో పోల్చినా మన జిల్లాలో తక్కువే. మామిడి సాగులో మన జిల్లాది రాష్ట్రంలో మూడో స్థానం. మొక్కజొన్న, పత్తి కూడా విస్తారంగా సాగవుతున్నాయి. ఇక చిరుధాన్యాల సాగును ఇటీవల ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. పాల ఉత్పత్తి కూడా ఎక్కువగానే ఉంది. కానీ, వీటిని ప్రాసెసింగ్ చేసే పరిశ్రమలు జిల్లాలో లేవు. వ్యవసాయ, ఉద్యాన వాటి అనుబంధ రంగాలకు చెందిన పరిశ్రమలు కుప్పలు తెప్పలుగా ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉంది. తద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.

మామిడి ప్రాసెసింగ్ యూనిట్లు, చిరుధాన్యాలకు సంబంధించిన ప్యాకింగ్ మెటీరియల్ తయారీ, వివిధ రకాల పండ్ల రసాల తయారీ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే మామిడి తాండ్రకు ప్రసిద్ధి చెందిన కొత్తవలస మండలం రెల్లిలో 50 ఎకరాలకుపైగా ప్రభుత్వం కేటాయించింది. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు కేటాయించడం ద్వారా యూనిట్లు ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా వీటి ద్వారా మహిళలకు విరివిగా ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. అన్ని రంగాలకు చెందిన పరిశ్రమలూ మన జిల్లాలో స్థాపించాలన్న తలంపుతో ప్రభుత్వం ఉంది. ఎస్.కోట ప్రాంతంలో వేరొక పరిశ్రమ కోసం సేకరించి 9 ఎకరాల భూమిని ఇందుకోసం కేటాయిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అక్కడ రకరకాల స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేయాలని ఆలోచన ఉంది. ఇప్పటికే ఈ భూమి ఎపిఐఐసికి కేటాయించారు.

నిర్మాణ రంగానికి చెందిన బ్రిక్స్, స్టోన్ క్రషర్స్, పివిసి డోర్స్ తదితరాలతోపాటు పనికి అవసరమయ్యే మిల్లర్స్, క్రెయిన్స్ తదితర యంత్రాలు, పనిముట్ల అద్దె యూనిట్లు పెరిగాయి. గ్రానైట్ కృత్రిమ తయారీ వంటివి ఏర్పాటయ్యాయి. సారిపల్లి పారిశ్రామిక ప్రాంతంలో రూ.50 లక్షల వ్యయంతో క్యారీ బ్యాగ్స్ తయారీ యూనిట్ కూడా ఏర్పడింది. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం కింద జిల్లాలో ఏటా కొన్ని యూనిట్లు మంజూరు అవుతున్నాయి. గతేడాది ప్రభుత్వ సబ్సిడీపై రుణాలు మంజూరు చేస్తున్నాం. ఖాదీబోర్డు, ఖాదీ విలేజ్ ఇండస్ట్రీ, జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యాన లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నాం. గత ఏడాది 106 మందికి చిన్నపరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం తరపున సాయం అందించింది.

విజయనగరంలోని విటి అగ్రహారం, సారిపల్లి, కంటకాపల్లి, బొబ్బిలి (గ్రోత్ సెంటర్)లో పారిశ్రామికవాడలు ఉన్నాయి. వీటిలో కొన్ని పరిశ్రమలు చాలా కాలం క్రితమే మూతపడ్డాయి. మరికొన్ని యథాతథంగా నడుస్తున్నాయి. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తే ఎపిఐఐసి ద్వారా భూములు కేటాయించే అవకాశం ఉంది.

ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజా సమస్యలపై నిరంతరం అక్షర సమరం సాగిస్తూ..
ప్రతి అక్షరం - ప్రజల పక్షంగా దినదినాభివృద్ధి చెందుతున్న
ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

43rd HAPPY ANNIVERSARY

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం - డెంకాడ మండలం

ఎపిఒ, ఇసిలు, అసిస్టెంట్స్, ఎఫ్ఎలు మరియు కార్యాలయ సిబ్బంది - డెంకాడ మండలం

9065 కోట్లతో రుణ ప్రణాళిక

- ప్రాధాన్యతా రంగాలకు రూ.7,475 కోట్లు
- ప్రాధాన్యేతర రంగాలకు రూ.1,590 కోట్లు
- అత్యధికంగా వ్యవసాయ రంగానికి రూ.5,823 కోట్లు
- పంట రుణాలు రూ.3,432 కోట్లు
- ప్రజాశక్తితో లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ శ్రీనివాసరావు

2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.9065 కోట్లతో వార్షిక రుణ ప్రణాళిక రూపొందించామని లీడ్‌బ్యాంకు జిల్లా మేనేజర్ శ్రీనివాసరావు వెల్లడించారు. ఇందులో ప్రాధాన్యతా రంగాలకు రూ.7,475కోట్లు, ప్రాధాన్యేతర రంగాలకు రూ.1,590 కోట్లు చొప్పున కేటాయించినట్టు చెప్పారు. అత్యధికంగా వ్యవసాయ రంగానికి రూ.5,823 కోట్లు, ఇందులో పంట రుణాలు రూ.3,432 కోట్లు చొప్పున విభజించినట్టు వివరించారు. వీటితోపాటు వ్యవసాయ రంగంలో మౌలిక సదుపాయాలు, మార్కెటింగ్‌కు విరివిరిగా నిధులు కేటాయించినట్టు పేర్కొన్నారు. ఈసారి దీర్ఘకాలిక రుణాలకు కూడా ఎక్కువ మొత్తంలోనే కేటాయింపులు జరిగాయని, వీటన్నింటినీ రైతులు, వ్యాపారులు, చిన్న పరిశ్రమలు పెడదామనుకునేవారు ఉపయోగించుకోవాలని కోరారు. ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికకు ఎల్‌డిఎం ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

ప్రజాశక్తి-విజయనగరం ప్రతినిధి

వార్షిక రుణప్రణాళిక గతంతో పోలిస్తే బాగా పెరిగింది. గత ఆర్థిక సంవత్సరం రూ.7509 కోట్లతో రుణ ప్రణాళిక రూపొందించాం. లక్ష్యానికి మించి (106.1శాతం) రూ.7,975 కోట్ల మేర రుణాలు అందజేశాం. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఈ ఏడాది 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.9,065 కోట్లతో వార్షిక రుణ ప్రణాళిక రూపొందించాం. ఇందులో ప్రాధాన్యతా రంగాలకు రూ.7,475కోట్లు, ప్రాధాన్యేతర రంగాలకు రూ.1,590 కోట్లు చొప్పున కేటాయించాం. మొత్తం కేటాయింపులో వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చాం. రూ.5,823కోట్లు కేటాయించగా, ఖరీఫ్ పంట రుణాలకు రూ.2,025 కోట్లు, రబీ పంటలకు రూ.1,407 కోట్లు చొప్పున అందజేయాలని జిల్లా అధికార యంత్రాంగం, వ్యవసాయ సలహా మండలి నిర్ణయించింది. ఇవి కాకుండా రైతులకు రూ.2,136 కోట్ల మేర దీర్ఘకాలిక రుణాలు, కోల్డ్ స్టోరేజీలు, వ్యవసాయ గిడ్డంగులు, వాటర్‌షెడ్, బయోగ్యాస్ వంటి రూపాల్లో అగ్రికల్చర్ ఇన్‌ఫ్రా డవలప్‌మెంట్ కోసం రూ.101కోట్లు, అగ్రీ క్లినిక్స్, అగ్రీ బిజినెస్ సెంటర్స్, అగ్రీ సొసైటీలు, మైక్రో ఫైనాన్స్ తదితర రూపాల్లో రూ.154కోట్లు చొప్పున అందజేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

వ్యవసాయ రుణాలతోపాటు స్వయం ఉపాధి, సూక్ష్మ, చిన్నపరిశ్రమల ఏర్పాటు తదితరాలన్నింటినీ ప్రభుత్వం ప్రాధాన్యతా రంగాలుగా భావిస్తోంది. మొత్తం ప్రాధాన్యతా రంగాలకు రూ.7,475 కోట్లు కేటాయించగా, ఇందులో వ్యవసాయరంగం మినహా మిగిలిన వాటికి రూ.441కోట్లు, కేవలం సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు రూ.1,211 కోట్లు కేటాయించాం. రూ.20 లక్షల నుంచి రూ.25 లక్షలు దాటిన హౌసింగ్, ఎడ్యుకేషన్, పర్సనల్ లోన్స్ తదితరాలు ప్రాధాన్యేతర రంగాల్లోకి వస్తాయి. వీటికి రూ.1,590కోట్లు కేటాయించాం. కౌలు రైతులకు కూడా తప్పకుండా బ్యాంకు ద్వారా రుణాలు పొందే అవకాశం ఉంది. కౌలు రైతులకు సిసిఆర్‌సి (క్రాప్ కల్టివేషన్ రైట్ కార్డు)లను రెవెన్యూ అధికారులు జారీచేస్తున్నారు. వీటి ఆధారంగా బ్యాంకులో పంట రుణాలు పొందేందుకు సౌలభ్యం ఉంది. జిల్లాలో 10,176 మంది కౌలురైతులు ఉన్నట్టు సమాచారం. వీరిలో 1180 మందికి సిసిఆర్‌సి కార్డులు ఉన్నాయి. వీరంతా నిరభ్యంతరంగా రుణాలు పొందవచ్చు. వీరికోసం ఈ ఏడాది రూ.34 కోట్లు కేటాయించడం జరిగింది. వీరి మాదిరిగానే ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా 195మంది చేనేత కార్మికులకు రూ.97.50కోట్లు కేటాయించాం. బ్యాంకు లింకేజీ రుణాలు కూడా ఏటా లక్ష్యానికి మించి ఇస్తున్నాం. గత ఆర్థిక సంవత్సరంలో జిల్లాలోని గ్రామీణ ప్రాంతంలో రూ.1,042కోట్ల మేర బ్యాంకు లింకేజీ రుణాలు అందజేయాలని లక్ష్యం పెట్టుకోగా ఆచరణలో రూ.1,170కోట్ల మేర ఇచ్చాం. పట్టణ ప్రాంతాల్లో రూ.175కోట్లకు గాను రూ.243కోట్లు పంపిణీ చేశాం. ఈ ఏడాది (2023-24వ ఆర్థిక సంవత్సరం) గ్రామీణ ప్రాంతంలో 1,765కోట్లు, పట్టణ ప్రాంతాల్లో రూ.349కోట్లు మేర రుణ సదుపాయం కల్పించాలని లక్ష్యంగా నిర్ణయించాం. ముద్రా లోన్లు గత ఏడాది జిల్లా వ్యాప్తంగా రూ.360కోట్ల మేర ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా రూ.289కోట్లు (80శాతం) మేర రుణాలు అందజేశాం.

www.cutmap.ac.in
Scan to Apply

INDUSTRY / SKILL INTEGRATED
HIGHER EDUCATION
Centurion Education Model today is nationally recognised as NEP in action! Patent-Product-Production is the pedagogical mantra. Its over 40 industry sponsored production labs are at the heart of curriculum. As part of CBCS, Students can choose from over 50 industry domains and 100 skills courses
FOR ADMISSIONS, CALL: 82600 77222
9985207475 / 9177587867
LEARN EXPERIENCE CHANGE | Centurion UNIVERSITY VIZIANAGARAM

B.TECH COURSES : CSE (IOT & Cyber Security with Block Chain, Computer Networking, Data Science, Computer Science & Biosciences, Artificial Intelligence and Machine Learning, Software Engineering) | ECE (Industry Integrated, VLSI, Bio Medical) | Mechanical (Additive Manufacturing, Automobile, Industry Integrated)

INDUSTRY DOMAIN : Data Science and ML, Software Tech, Cloud Tech, Cyber Security, Embedded System Design, Aerial Survey and Remote Sensing Applications, Gaming and Immersive Learning (AR & VR), Chip Design and Fabrication using VLSI, Operation and Maintenance of Electrical Grid System & Transformers, Communication Systems, Industrial Automation, Construction Planning Monitoring and Project Management, Architectural and Structural Design, Composite Design and Manufacturing, GO-TO-MARKET, Manufacturing (Conventional, CNC and Additive), Welding and Inspection, Automobile Engineering, Computational Fluid Dynamics, Data Analytics, Renewable Energy Applications,Business Analytics, Smart Farm Machinery, Organic Farming, Dairy Processing and Development, Intensive Aquaculture, Seed Production using Manual and Molecular Methods, Genetic Engineering & Genomics, Nutraceuticals, SMART Agriculture, Protected Horticulture, Food Processing, Agri Business Management, Commodity and Food Storage, Fish Processing Technology, Soil and Water Conservation through Watershed, Cyber Security and Digital Forensic, Health Care Assistancy, Pharmaceutical Chemistry, Manufacturing Execution System, Retail and Hospitality

B.SC COURSES : Anesthesia & Operation Theatre Technology | Radiology & Imaging Technology | Optometry | Forensic Science | Agriculture | Fishery Sciences

OTHER COURSES : BBA | B.Com (Accounting with Tally) | Diploma (Mechanical | ECE | CSE)

M.S. Swaminathan School of Agriculture, Centurion University, Paralakhemundi, Odisha is Accredited by ICAR, New Delhi
1742+ PLACEMENTS Offers and Still Counting...
50+ INDUSTRY DOMAINS
168+ COMPANIES offered placement and internship
60+ INDUSTRY & HOSPITAL PARTNERS *all Campus

CAMPUSES: VIZIANAGARAM | PARALAKHEMUNDI | BHUBANESWAR | BOLANGIR | RAYAGADA

ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజా సమస్యలపై నిరంతరం అక్షర సమరం సాగిస్తూ..
ప్రతి అక్షరం - ప్రజల పక్షంగా దినదినాభివృద్ధి చెందుతున్న
ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
PRAJASAKTI 43TH ANNIVERSARY
మండల మహిళా సమాఖ్య
డెంకాడ మండలం

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సమగ్ర శిక్ష విజయనగరం
PRAJASAKTI 43th Anniversary
శ్రీమతి నాగలక్ష్మి.ఎస్ IAS
జిల్లా కలెక్టర్, విజయనరం,
ఛైర్మన్,
సమగ్ర శిక్ష, విజయనగం

BRIEF NOTES OF SAMAGRA SHIKSHA
- మొత్తం పాటశాలల సంఖ్య - 2230
- 2023-24 విద్యా సంవత్సరంలో 1,45,883 మంది విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లును పాఠశాల విద్యార్థులుకు అందించడం జరిగింది
- కే.జి.బి.వి నందు పదవ తరగతి ఉత్తీర్ణత శాతం: 75.58%, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం60% . పదవ తరగతిలో సంతకవిటి కే.జి.బి.వి విద్యార్థిని పి.శ్వేత 582 అత్యధిక మార్కులు, నెల్లిమర్ల కే.జి.బి.వి విద్యార్థిని పి. జయలక్ష్మి ఇంటర్మీడియట్లో 976 అత్యధిక మార్కులుతో ఉత్తీర్నులైనారు.
- వేసవి సెలవులలో "WE LOVE READING PROGRAMME" ద్వారా విద్యార్థులకు చదువుట మరియు వ్రాయుటలో శిక్షణ ఇవ్వడం జరుగుచున్నది. NISTA 4.O ద్వారా CRP మరియు MEO లకు శిక్షణ ఇవ్వడం జరుగుచున్నది.
- PM SHRI కార్యక్రమములో బాగంగా జిల్లాలో 30 పాఠశాలలను ఎంపిక చేయబడ్డాయి
- 2022-23 విద్యా సంవత్సరం వరకు జిల్లాలో మొత్తం 3787 (0-18) ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించడం జరిగింది. 539 మంది పిల్లలకు భవిత కేంద్రముల ద్వారా విద్యను అందించడం జరుగుచున్నది. 383 ప్రత్యేక అవసరాలు గల పిల్లలుకు ఫిజియోథేరపి చేయుట జరుగుచున్నది. 297 మంది తీవ్ర మరియు అతి తీవ్ర ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఇంటి వద్దనే ప్రతి శనివారం విద్య నేర్పించడం జరుగుచున్నది.
- Medical Assesment Camps ద్వారా 481 అర్హులైన వారికి ప్రత్యేక ఉచితఉపకరణములు ఇచ్చుటకు గుర్తించడమైనది.
- విడతగా 1805 పాఠశాలలకు పాఠశాల గ్రాంటు 99 లక్షలును విడుదల చేయడమైనది.
- 2760 పాఠశాలలకు 753 లక్షలు వార్షిక గ్రాంటు, 220 స్కూల్స్ కాంప్లెక్స్‌లకు 48 లక్షలు మరియు 34 మండల రిసోర్స్ కేంద్రములకు 23.82 లక్షలు విడుదల చేయడమైనది. రెండవ విడతగా 1805 పాఠశాలలకు పాఠశాల గ్రాంటు 99 లక్షలును విడుదల చేయడమైనది

శ్రీ బి.లింగేశ్వరరెడ్డి
ఎపిఒ, సమగ్రశిక్ష మరియు
జిల్లా విద్యాశాఖాధికారి,
విజయనగరం

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల
అభ్యున్నతి కోసం నిరంతరం అక్షర సమరం
చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక
ప్రజాశక్తి దినపత్రిక 43వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న సందర్భంగా
ఇవియే శుభాకాంక్షలు
PRAJASAKTI 43th Anniversary
శ్రేయోభిలాషి
విజయనగరం

గడిగెడ్డకు మోక్షమెప్పుడో?

ప్రజాశక్తి - గుర్ల

మండలంలో ఏకైక సాగునీటి ప్రాజెక్టు అయిన గడిగెడ్డకు మోక్షమెప్పుడు కలుగుతుందని ఆయకట్టు రైతులు ఎదురుచూస్తున్నారు. గత ప్రభుత్వం గడిగెడ్డకు తోటపల్లి కాలువ ద్వారా సాగు నీరందిస్తామని పాలకులు, అధికారులు చెప్పారు. అందుకు అనుగుణంగా కాలువ పనులను చేపట్టారు. పెనుబర్తి దొంతర్ల గెడ్డ వరకు కాలువ ఏర్పాటు చేశారు. అక్కడ నుంచి పెనుబర్తి చెరువు మీదగా గడిగెడ్డకు సాగునీరు వెళ్లేది. 2016లో గడిగెడ్డకు నీరందించారు. కానీ గడిగెడ్డ వరకు కాలువ పనులను మాత్రం పూర్తి చేయలేదు. తోటపల్లి నుండి చివరి ఆయకట్టు గడిగెడ్డకు సాగునీరందిస్తామని అప్పటి మంత్రులు, ఎమ్మెల్యేలు పదేపది చెప్పారు. అలాగే గడిగెడ్డ అభివృద్ధి పనులకు, సర్ప్లస్ వాల్‌పై నడక వంతెన నిర్మాణం కొరకు రూ.16 కోట్లు విడుదల చేశారు. పనులు ప్రారంభించారు. ఇంతలోనే సాధారణ ఎన్నికలు రావడం, టిడిపి ఓటమి చెందడం జరిగిపోయాయి. 2019లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావడం రిటెండర్స్‌లో భాగంగా గడిగెడ్డ పనులకు బ్రేక్ పడింది. మళ్లీ పాత గుత్తేదారు పనులను దక్కించుకోవడంతో పనులు ప్రారంభమైనా సజావుగా సాగడం లేదు. నీటి సామర్థ్యం పెంచేందుకు భూసేకరణ చేయాల్సి ఉంటుందన్నారు. ఈ పనులు కూడా ముందుకు సాగలేదు. అభివృద్ధి చేస్తామంటారు... నిధులు కేటాయిస్తారు.. పనులు మాత్రం సకాలంలో పూర్తి కావడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలావుంటే తాజాగా ప్రభుత్వం ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్ట్ ద్వారా గడిగెడ్డకు సాగు నీరందించేందుకు అధికారులు సర్వేలు చేస్తున్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా ప్రాజెక్టులు, అభివృద్ధి పేరిట ప్రజాధనం వృథా అవుతోంది తప్ప రైతాంగానికి ఒరిగేదేమీ లేదని గడిగెడ్డ ఆయకట్టు రైతులు అంటున్నారు. టిడిపి ప్రభుత్వం వస్తే తోటపల్లి నీరు అందిస్తామని వారు, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వైఎస్ఆర్ కలల ప్రాజెక్టు అని వైసిపి నాయకులు అంటున్నారు.

ప్రస్తుతం ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పోలవరం ఎడమ కాలువ కోసం భూసేకరణ నిమిత్తం అధికారులు సర్వే చేస్తున్నారు. ఎవరు ఏమన్నా గడిగెడ్డ అభివృద్ధి పనులు మాత్రం పూర్తిస్థాయిలో జరగడం లేదు. గడిగెడ్డ ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలు కింద 2,900 ఎకరాలు సాగవుతుంది. కుడి కాలువ పరిధిలో బూర్లి పేట, పల్లిగండ్రేడు, గరికివలస, గజపతినగరం మండలం కెంగువ గ్రామాలకు సాగునీరందిస్తుంది. ఎడమ కాలువ ద్వారా తెట్టంగి, గూడెం, పున్నపురెడ్డి పేట, పాలవలస గ్రామాలకు సాగునీరు అందిస్తుంది. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా రిజర్వాయర్‌ను అభివృద్ధి చేయాలని రైతులు కోరుతున్నారు.

సాహిత్య ప్రపంచానికొక దిక్సూచి విజయనగరం

పార్వతీపురానికీ సముచిత స్థానం

ఉమ్మడి విజయనగరం అనగానే ఏదో ఉద్వేగం. మరీముఖ్యంగా మహాకవి గురజాడ అడుగుజాడలున్న నేల అని. అక్కడ అడుగు పెడితే చాలు వొళ్ళు పులకరిస్తుంది. తొలి తెలుగు కథకు పుట్టిల్లు, మధురవాణి రూపుదిద్దుకున్న నేల.

గురజాడ అప్పారావు

'విజయనగరం అంటే దేశానికి ఎనలేని గౌరవం. ఇదో సాంస్కృతిక రాజధాని. మరో ఉజ్జయని. కళా విలాసాలకు కాణాచి. సంగీత సాహిత్యాలకు ఆటపట్టు. సమసమాజ సౌందర్యానికి జన్మభూమి. ఝుమ్మని సంగీతాలు వినిపిస్తూ విద్వద్భ్రమరంగా విహరించే పూలతోట" అంటారు మానాప్రగడ శేషశాయి.

'దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్' అని ప్రపంచానికి ఎరుకపరిచిన మహాకవి అడుగు జాడల్లోనే నడుస్తోందిప్పుడు సాహిత్య ప్రపంచం. సంస్కరణ బాటలో మొదలైన సాహిత్యం, ప్రజల భాషలో ప్రజాజీవితమే ప్రధానంగా, సామన్య మానవుడే నాయకుడుగా సాగుతోంది. బ్రాహ్మణాగ్రహారాలను దాటి ఇప్పుడు అట్టడుగు వర్గాల ప్రజా జీవితాన్ని చిత్రిస్తోంది కథ అంటే అది గురజాడ కారణంగానే.

గురజాడ అడుగుజాడలో దేశమంటే మట్టిమనుషులని నమ్మి వారి తరుపున కలంపట్టి మలిచిన కథకులే తెలుగునేల అంతటా. మరీ ముఖ్యంగా ఉత్తరాంధ్ర రచయితలు. విశేషించి ఉమ్మడి విజయనగరం జిల్లాకు చెందిన వారు.

మార్క్సిస్టు దృక్పథంతో మానవ సంబంధాలలో డబ్బు పాత్రగురించి అద్భుతంగా చెప్పి అభ్యుదయ భావజాలాన్ని కథలుగా చెప్పిన కథకుడు చాగంటి సోమయాజులు (చా.సో) కుంకుడాకు, ఎంపు, బండపాటు వంటి చాసో కథలు దేనికదే ప్రత్యేకమైంది. ఆంధ్ర చాఖోగా పేరుపడ్డ చాసో తెలుగు కథను ఉన్నత శిఖరాన నిలబెట్టారు.

వ్యంగ్యవైభవంతో రాజుల లోగిళ్లలోని డాబు దర్పాల లోగుట్టు విప్పిన గొప్ప రచయిత పతంజలి. మానవ జీవితంలోని అపసవ్యతలను ఎత్తిచూపి విమర్శనాత్మక వాస్తవికతతో గొప్ప శక్తివంతంగా సృష్టించిన సాహిత్యం కె.ఎన్.వై.పతంజలిది.


చాగంటి సోమయాజులు

గిరిజన భారతానికి వ్యాసులవారని శ్రీశ్రీతో ప్రశంసలు అందుకున్న భూషణం అనబడే బోనం నాగభూషణం సాయుధ గిరిజనుణ్ణి సాహిత్యంలోకి తెచ్చిన తొలి తెలుగురచయిత ఉమ్మడి విజయనగరం (ప్రస్తుతం పార్వతీపురం మన్యం) జిల్లా చినమేరంగి వాస్తవ్యులు. వారి కొండగాలి నవల గిరిజనోద్యమాన్ని చిత్రించిన తొలి ఏకైక రచన.

పువ్వుల కొరడాతో సాహిత్యరంగ ప్రవేశం చేసి, పోడు–పోరు, ప్రత్యామ్నాయం, కగషతగాత్రగానం, కథా సంకలనాలతో ఉత్తరాంధ్ర సాహిత్యానికి ఊపుతెచ్చిన రచయితగా అట్టాడ అప్పలనాయుడు వర్తమాన ఉత్తరాంధ్ర సాహిత్యానికి పెద్ద దన్ను.

అప్పలనాయుడు నుండి స్ఫూర్తి పొంది 'ఏటిపాట' 'ఒకరాత్రి రెండుస్వప్నాలు' కథాసంపుటాలతో గుర్తింపు పొందిన కథకుడు ఈ వ్యాసకర్త (గంటేడ గౌరునాయుడు).

'నకజనకరినాం నాం' కథాసంపుటితో తనదైన శైలిలో కథారచన చేస్తున్న చింతా అప్పలనాయుడు, ఒక ఆదివాసిగా తన జీవనమూలాలను తడుముతూ గిరిజన సమస్యలను తన రచనలలో ఎత్తి చూపుతున్న మల్లిపురం జగదీశ్ ఉమ్మడి విజయనగరం జిల్లా మారుమూల గ్రామాల నుండి సాహిత్య ప్రపంచంలోకి వచ్చినవారే.

భూమి భాగోతంతో తెలుగునేలలో ఒక సంచలనం సృష్టించిన వంగపండు, ఎన్నో సినిమాలకు తన రచనలతో విజయాల్ని అందించిన గణేశ్ పాత్రో ఈ జిల్లా వారు కావడం ఈ జిల్లా వైశిష్ట్యం. 'సాహితీ స్రవంతి – చీకటిదివాకర్, 'సహజ – ఎన్.కృష్ణబాబు, 'విజయభావన' వంటి సాహిత్య సంస్థల కృషి ప్రశంసనీయం.

విజయనగరం జిల్లాలో ఒకప్పటి రెవెన్యూ డివిజన్, నూతన పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రం.. పార్వతీపురం అంటే సరస్వతీపురం. సరస్వతీపురం అన్న ఊరెక్కడుందీ అని ఆశ్చర్యంగా ఉండొచ్చు. నిజమే ఈ పేరుతో ఎక్కడా ఒక ఊరున్నట్టు తెలీదు గానీ పార్వతీపురాన్ని సరస్వతీ పురంగా అభివర్ణించారు ఒక సభలో కవీ, కథకులూ, రాజకీయ విశ్లేషకులు, మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ డివిజి శంకరరావు. సాహిత్య సాంస్కృతిక రంగాలకు ప్రత్యేకతగా , సాంస్కృతిక రాజధానిగా విజయనగరాన్ని చెప్పుకుంటారు. సాహిత్యానికి విజయనగరం తరువాత అంతటి ప్రఖ్యాతి ఉన్నది పార్వతీపురం. పార్వతీపురంలో ప్రసిద్ధులైన సాహితీవేత్తలే ఇందుకు రుజువు. ఏ ప్రాంతపు గొప్పతనమైనా చెప్పుకోవాలంటే ఆ ప్రాంతపు సాహిత్య సాంస్కృతిక నేపథ్యమే ప్రమాణంగా భావించినప్పుడు పార్వతీపురం సాహిత్య సాహిత్య రంగంలో విజయనగరానికేమీ తీసిపోనిది కాదని డప్పేసి చెప్పొచ్చుంటుంది పార్వతీపురపు సాహిత్య వర్తమానం.

పార్వతీపురం మన్యం జిల్లా ఎన్నో ప్రత్యేకతలను సంతరించుకుంటోంది. ఆ ప్రత్యేకతల్లో సాహిత్య రంగం తొలి వరసలో ఉంటుంది.

ఒకనాడు శ్రీకాకుళం గిరిజన రైతాంగ పోరాటం జరిగింది ప్రధానంగా పార్వతీపురానికి చెందిన గిరిజన గ్రామాల్లోనే. అందుకు గుర్తుగా భద్రగిరి దగ్గర లేవిడిలో అమరుల స్థూపం, గుమ్మ గ్రామంలో అమరవీరులు వెంపటాపు సత్యం, ఆదిభట్ల కైలాసం విగ్రహాలు నాటి పోరాట చిహ్నాలుగా మిగిలి ఉన్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద కుట్రకేసుగా ప్రఖ్యాతి చెందింది పార్వతీపురం కుట్రకేసు. ఇక సాహిత్య రంగానికి వస్తే ఎందరో ఉద్దండులైన సాహితీవేత్తలు, కవులు, కథా రచయితలున్నారు.

సంస్కృతం అభ్యసించే విద్యార్థులకు ప్రథమ పఠనీయ గ్రంథమైన శబ్దమంజరి సష్టికర్త నడిమింటి సర్వమంగళశాస్త్రి పార్వతీపురం ప్రాంతానికి చెందిన వారు. దేవులపల్లి కృష్ణశాస్త్రి ప్రఖ్యాత రచన కృష్ణపక్షం కావ్యానికి ధీటుగా..ఆ కావ్యానికి ఎదురుగా వ్యంగవైభవంతో శుక్లపక్షం గ్రంథాన్ని రచించిన అనంతపంతుల రామలింగస్వామి పార్వతీపురంలో జన్మించిన వారే. భువన విజయం, వికటవాణిహిత సంహిత, భార్గవ రామాయణం వంటి కావ్యాలను రచించిన ప్రతిభాశాలి.

'మణిప్రవాళం' రచనకు గాను కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు పొందిన ఎస్‌పి జోగారావు పార్వతీపురం వారే. సంస్కృతాంధ్ర ఆంగ్ల భాషలలో నిష్ణాతులైన జోగారావు 'ప్రసన్న కుసుమాయుధం', 'శంగార భృంగారువు, ఆదిభట్ల నారాయణ దాస్ సారస్వదాస్వాదము మొదలగు గ్రంథాలను రచించారు. 'యక్షగానవ్మాయము' పై వీరు చేసిన పరిశోధనా వ్యాసానికి 'రఘుపతి వెంకటరత్నం నాయుడు పురస్కారం' లభించింది. అష్టావధాన, శతావధానాలలో ప్రసిద్ధులు, 'ఆత్మానందకవి' బిరుదాంకితులు అయిన ఉప్మాక నారాయణ మూర్తి 'మాలికా రామాయణాన్ని' ఉత్పలమాలల్లో రచించారు. 'చారిత్రక చిత్రణములు' పేరుతో ఖండకావ్యమును వెలువరించిన ఆదిభట్ల రామమూర్తి ఇతర రచనలు కవితా కుసుమగుచ్ఛం, సూర్యశతకం, సాంబశతకం. గుమ్మా నారాయణరావు, పంతుల విశ్వనాథరావు వంటి వారు రచించిన పద్య రచనలు అముద్రితము లయినాగానీ కవులుగా ప్రసిద్ధులే. బాలకవి బిరుదుగలిగిన మంథా విశ్వేశ్వరరావు ఎన్నో శతకాలను రచించారు. పంతుల సీతాపతిరావు పద్యరచనలో మేటిగా రాణించిన వారు. సుందర కాండను ఆటవెలుదుల్లో రచించి సాహిత్యాభిమానులకు అందించారు. సులభ సంసకృత వ్యాకరణ గ్రంథాలను, శతకాలను తెలుగుపండితులు, వేదగణిత పండితులు అయిన నేరెళ్ళ నారాయణమూర్తి, పెదప్రోలు సత్యనారాయణ, తేజోమూర్తుల ప్రకాశరావు వంటి కవులతో బాటు ఇప్పుడిప్పుడే తమ పద్యరచనతో పాఠకులను ఆకట్టుకుంటున్న జాగాన సింహాచలం నాయుడు, చుక్క పారినాయుడు పార్వతీపురం కవుల జాబితాలో చేరడం సంతోషదాయకం.

అట్టాడ అప్పలనాయుడు

పార్వతీపురంలో కవయిత్రులకు కూడా సముచితస్థానం ఉంది. అమరాంధ్రాలను ఆపోసనపట్టిన విదుషీమణి గరిమెళ్ళ సూరమాంబ 'శ్రీరామశతకం', 'శ్రీనివాసశతకం' వంటి గ్రంథాలను వత్తాలలోనూ, సీసాలలోనూ రచించారు. 'రాధామాధవం' పేరుతో హరికథను రచించి గానంచేసిన దూసి కామేశ్వరమ్మ గీతాలను ఇప్పటికీ భక్తులు గానం చేస్తుంటారు. ప్రముఖ నవలా, కథారచయిత్రి తనికెళ్ళ కళ్యాణి రెండు పదుల నవలలు రాసి రచయిత్రిగా పాఠక లోకాన్ని మెప్పించి పార్వతీపురానికి సాహిత్య గౌరవాన్ని తెచ్చిపెట్టారు.

ఇక కథా రచనకు పార్వతీపురం ఒక ప్రత్యేక వేదిక అని చెప్పవచ్చు. తొలి కథ ఏదీ అని చర్చకు వచ్చినప్పుడు గురజాడ రచించిన 'దిద్దుబాటు' తో పాటు చెప్పుకుంటున్న ఏడు కథల్లో ఆచంట సాంఖ్యాయన శర్మ రచించిన 'లలిత' కథ కూడా ఒకటి గా చెప్పుకుంటారు. అటువంటి 'లలిత' కథను గురజాడకంటే ఏడేళ్ళ ముందు 1903 లోనే రచించిన ప్రముఖ రచయిత ఆచంట సాంఖ్యానశర్మ పార్వతీపురం వాసి. 'లతిక' పేరుతో ప్రసిద్ధులు రాళ్ళపల్లి గౌరీపతిశాస్త్రి, పంతుల కృష్ణారావు, పంతుల విశ్వనాథరావు, వి.వి.బి.రామారావు, ఎనమండ్ర కైలాసరావు మొదలగు వారు కథకులుగా పార్వతీపురంలో ఒకనాడు ప్రసిద్ధులు. 'పేగుకాలినవాసన' వంటి కథా సంకలనంతో అనేక పురస్కారాలు పొంది ప్రస్తుతం 'నవ్య' వారపత్రికకు సంపాదక బాధ్యతలను నిర్వహిస్తున్న ఎ.ఎన్.జగన్నాథశర్మ , 'గోవుమాలక్ష్మికి కోటిదండాలు' 'అపురూపం' వంటి కథలతో సాహితీ కథకులు ఉత్తరాంధ్ర మాండలికానికి 'సర్కారోళ్ళబండి' వంటి కథలతో మధ్యతరగతి జీవితాలను కథలుగా ఆవిష్కరించిన పి.వి.బి.శ్రీరామమూర్తి, 'పందిరి రాటలు' 'సావుబతుకు' కథలతోను, 'గడ్డిపూలు', 'కవితాధ్యానం' వంటి కవితా సంకలనాలతో తనదైన ప్రత్యేకత కలిగిన కవి,కథకుడు, చిత్రకారుడు అయిన ఆప్తచైతన్య(దొడ్లంకి వెంకటరావు) 'కొత్తబతుకు', 'కవుకుదెబ్బలు' కథా సంకలనాలతో కథాజైత్రయాత్ర సాగిస్తున్న పాలకొల్లు రామలింగస్వామి, 'పక్షితనాన్ని కలగంటూ' కవితా సంకలనంతో గుర్తింపు పొంది, కథకుడిగా కూడా కలం కదుపుతున్న పక్కి రవీంద్రనాథ్, పార్వతీపురం పట్టణానికి వన్నెతెస్తున్న సాహితీమూర్తులుగా చెప్పొచ్చు. కొన్ని నేటికథలతో కథకుల జాబితాలో చేరి బాలసాహిత్యానికి సేవచేస్తున్న మంచిపల్లి శ్రీరాములు మాస్టారు పార్వతీపురం వారే కావడం విశేషం. ఉద్యోగార్థమూ వేరేచోట నివాసమున్నా ఓలేటి శ్రీనివాసభాను, అయ్యగారి శ్రీనివాసరావు, ఇక ప్రముఖ జానపద కవి,గాయకుడు, 'భూమి భాగోతం'తో ప్రసిద్ధుడు వంగపండు ప్రసాదరావు, 'ఆగండి కొంచెం ఆలోచించండి' నాటికతో ఉత్తరాంధ్ర మాండలికానికి కావ్యగౌరవం తెచ్చిపెట్టిన సినీ రచయిత గణేశ్ పాత్రో ఇద్దరూ కథలు రాసినవారే. 'ఒరే అప్పన్నా..' శీర్షికతో ఆంధ్రభూమిలో కాలమ్ నిర్వహించి, 'ఇంటికి చేరని అప్పన్న ' కథతో కథాభిమానులకు చేరువైన వారు కీ.శే సముద్రాల సత్యనారాయణ. పరిసరగ్రామాల నుండి పార్వతీపురం వచ్చి స్థిరపడ్డ కథకుల కథలతో ఇప్పుడు పార్వతీపురం 'కథా పార్వతీ పురం'గా వర్ధిల్లుతూ సాహిత్య ప్రపంచంలో తన ప్రత్యేకత నిలబెట్టుకుంటోంది. 'ఏటిపాట' 'ఒకరాత్రి –రెండుస్వప్నాలు' కథా సంకలనాల రచయిత గంటేడ గౌరునాయుడు, 'నకజనకరినాం నాం' కథా సంకలనకర్త చింతా అప్పల నాయుడు, 'శిల కోల', 'గురి' కథా సంకలనాలు వెలువరించిన మల్లిపురం జగదీశ్ పార్వతీపురం కథకులకు కొత్త చేర్పు. చందనపల్లి గోపాలరావు, పల్ల రోహిణీకుమార్‌ల కథాసంపుటాలు త్వరలో రానున్నాయి. మంటిదివ్వ, మట్టిరంగుబొమ్మలు కవితా సంకలనాలతో కవిగా ప్రసిద్ధుడు సిరికి స్వామినాయుడు.


ఆదిభట్ల నారాయణదాసు

బోనం నాగభూషణం

పార్వతీపురానికి బాలసాహిత్యంలో ప్రత్యేకత ఉంది. ఇక్కడున్నంత మంది బాలసాహిత్య రచయితలు మరెక్కడా ఉండరనడం అతిశయోక్తి కాదు. పిల్లలకోసం ఒక నిబద్ధతతో బాలసాహిత్యంలో రచనలు గావిస్తున్న వారిని ప్రత్యేకంగా చెప్పుకోవాలి. బెలగాం భీమేశ్వరరావు, బెహరా ఉమా మహేశ్వరరావు, నారంశెట్టి ఉమామహేశ్వరరావు, బి.వి. పట్నాయక్, కోరాడ నరసింహారావు, రాగోలుశంకరరావు, కీర్తిశేషులు శిష్టా హరగోపాలరావు, తాళ్ళపూడి వెంకటరమణ వంటి వారు బాల సాహిత్యానికి ఎంతో కృషిచేశారు. పల్ల పరిశినాయుడు, తుంబలి శివాజీ, కవులుగా, నఖచిత్ర, చిత్రకారులుగా చేస్తున్న కృషి బాలల కోసం సాహిత్య సేవలందించారు. డి.పారినాయుడు, రౌతు వాసుదేవరావు జట్టు స్వచ్ఛంద సంస్థ ద్వారా చేస్తున్న సాహిత్య సేవ విస్మరింపరానివి.

రాష్ట్ర స్థాయి, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పురస్కారాలెన్నో పార్వతీపురం కథకులు, కవులు సొంతం చేసుకోవడం ప్రత్యేకించి చెప్పుకోవాల్సిన అంశం. బాలసాహిత్యంలో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీతలు నారంశెట్టి ఉమామహేశ్వరరావు, బెలగాం భీమేశ్వరరావు, ప్రతిష్టాత్మకమైన ఉమ్మిడిశెట్టి సాహిత్య అవార్డు పొందిన వారు గంటేడ గౌరునాయుడు, సిరికి స్వామినాయుడు, మాడభూషి సాహిత్య పురస్కార గ్రహీతలు గంటేడ గౌరునాయుడు, మల్లిపురం జగదీశ్, రంగినేని ఎల్లమ్మ సాహిత్య పురస్కార స్వీకర్తలు సిరికిస్వామినాయుడు, మల్లిపురం జగదీశ్, రంజనీ కుందుర్తి కవితాపురస్కారం పొందినది. సిరికి స్వామినాయుడు, చింతా అప్పలనాయుడు, పక్కిరవీంద్రనాథ్ ఇలా ఒకే ఊరి నుండి ప్రతిష్టాత్మకమైన పురస్కారాలు పొందడం పార్వతీపురం ప్రత్యేకత. ఇలా ప్రతిష్టాత్మకమైన పురస్కారాలు పొందిన కవులు ఒకే ఊరివారు కావడం విశేషం. విడివిడిగా ప్రతికవీ రచయితా ప్రతిష్టాత్మకమైన పురస్కారాలు పొందినవారు కావడం పార్వతీపుర పట్టణానికి గర్వకారణం. గతంలో మిత్రసాహితి, సాహితీలహరి, ఇప్పుడు స్నేహకళాసాహితి సాహిత్య సంస్థలుగా నిర్వహించిన, నిర్వహిస్తున్న సాహిత్య కార్యక్రమాలు ప్రశంసించ దగ్గవి. సాహితీ లహరి వ్యవస్థాపకులు మంచిపల్లి శ్రీరాములు మాస్టారు ప్రతియేటా అందజేస్తున్న బాలసాహిత్య పురస్కారం కోసం ప్రసిద్ధుల నుండి వర్ధమాన బాలసాహితీ రచయితల వరకూ పోటీపడుతుంటారు.

స్నేహకళా సాహితీ సంస్థ సాహిత్య గోష్ఠులు, చర్చా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు రచయితలను ప్రోత్సహించడమే కాకుండా పుస్తక ప్రచురణ కూడా చేపట్టి ఉత్తరాంధ్ర సాహిత్యానికి తనదైన రీతిలో సేవలు అందిస్తున్నది. సుమారు పాతిక గ్రంథాలను ప్రచురించించింది. పార్వతీపురం నుండి రచనలు చేసిన 84 మంది కథా రచయితల కథలను సేకరించి ఆచంట సాంఖ్యాన శర్మ 'లలిత' కథనుండి వర్తమాన కథకుల వరకు కథలను సేకరించి స్నేహకళాసాహితి ప్రచురించిన 'కథా పార్వతీపురం' ఒక బృహత్ప్రయత్నం. ప్రాంతీయ అస్థిత్వ నేపథ్యంతో వెలువడిన కథా సంకలనంగా ఒక ప్రత్యేకత గలిగినది. తోటపల్లి బ్యారేజి నిర్మాణం కారణంగా నిర్వాసితులైన ముంపుగ్రామాల ప్రజల వ్యధాభరిత జీవన కథలను (స్నేహ కళాసాహితి రచయితలు) సంకలనం చేసిన 'పొద్దుములిగి పోయింది' (ముంపుకథలు) కథా సంకలనం దానికదే ప్రత్యేకమైంది. ఈ సంకలనాలు వందేళ్ళ పార్వతీపురం పరిసర ప్రాంత జీవితానికి అద్దం పడతాయి. స్నేహ కళాసాహితి పార్వతీపురం వారు ప్రచురించే ప్రతి ప్రచురణా ఉత్తరాంధ్ర ప్రజల జీవద్భాషలో వర్తమాన జీవన వేదనే చిత్రణకావడం విశేషం.

నిరంతరమూ ఏదో ఒక సాహిత్య కార్యక్రమం నిర్వహించబడుతున్న పార్వతీపురం సాహిత్య రంగంలో తన ప్రత్యేకతను నిలుపుకుంటోంది. కథ, కవిత్వం, గేయం, పద్యం, నాటకం, ఇలా అన్ని ప్రక్రియల్లోనూ పార్వతీపురం రచయితలు రచనలు వెలువరిస్తూ సాహితీ సేద్యం చేస్తున్నారు. అందుకే పెద్దలు అభివర్ణించినట్టు పార్వతీపురాన్ని 'సరస్వతీ పురం' అనడం సమర్ధనీయమే అవుతుంది.

గురజాడ నుండి చాసో దాకా, చాసో నుండి వర్తమాన సాహితీమూర్తుల విజయనగరం గురించి సాహిత్య ప్రపంచం మాట్లాడుతూనే ఉందిప్పటిదాకా. పురిపండా అప్పలస్వామి, శ్రీరంగం నారాయణబాబు, విశ్వనాథకవిరాజు, బొమ్మరెడ్డిపల్లి సూర్యారావు, సెట్టి ఈశ్వరరావు, అవసరాల సూర్యారావు, పూసపాటి కృష్ణంరాజు, భ.రా.గో, ద్వివేదులవిశాలాక్షి, చాగంటి తులసి, చాగంటి శంకర్, ద్వివేదుల సోమనాథశాస్త్రి, కె.ఎన్.వై.పతంజలి, కొడవంటి కాశీపతిరావు, బులుసుజీ ప్రకాష్, సీరపాణి (బుడితి బలరాంనాయుడు) రావి. ఎన్.అవధాని, కె.కె.రఘునందన, కెకె.భాగ్యశ్రీ .. ఇలా విజయనగర సాహితీమూర్తుల గురించి, వారి వారి సాహిత్యకృషి గురించి రాస్తూనే ఉన్నారు. ఇకనుండి మాట్లాడవలసింది సాహితీ పార్వతీపురం గురించి. ఇక్కడ జరుగుతున్న సాహిత్య కృషి గురించి. కథా పార్వతీపురం గురించి. పార్వతీపురం ఇప్పుడు సాహిత్య లోకంలో తనదైన ప్రత్యేకతను చాటుకుంటున్నది. వర్తమాన సాహిత్య లోకంలో పార్వతీపురం తన స్థానాన్ని స్థిరం చేసుకుంటున్నది.

విజయనగరం సాహిత్య ప్రపంచానికొక దిక్సూచి. ఎందరో మహానుభావులకు నిలయం. గురజాడ అడుగుజాడ అది భావితరానికి బాట అన్నాడు గదా శ్రీశ్రీ.. ఆ మాటను నిజం చేస్తూ సాహిత్య పతాకను వినువీధిలో రెపరెపలాడిస్తున్నది విజయనగరం.

– గంటేడ గౌరునాయుడు,
ప్రముఖ సాహితీవేత్త, పార్వతీపురం

జిల్లా సమగ్రాభివృద్ధికి రూ.10వేల కోట్లు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ అన్నారు. సాగునీటి ప్రాజెక్టులపై నిర్లక్ష్యం తగదని, వ్యవసాయ రంగాన్ని ప్రోత్సాహించాలని అన్నారు. జిల్లాలో మూతపడ్డ ఫెర్రో, జూట్, చెక్కెర పరిశ్రమలను తెరిపించడంతోపాటు వ్యవసాయ, ఉద్యానం వాటి అనుబంధ రంగ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని అన్నారు. తద్వారా జిల్లాలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ సంచికకు తమ్మినేని ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. వివరాలు ఆయన మాటల్లోనే....

జిల్లా సమగ్రాభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించాలి

- ప్రజాశక్తితో సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం రూ.10వేల కోట్లు కేటాయించాలి. తద్వారా సాగునీటి వనరులు అభివృద్ధి చెంది ప్రతి ఎకరాకూ సాగునీరు అందుతుంది. మూతపడ్డ జ్యూట్ మిల్లులు పునరుద్ధరణ జరిగే విధంగా జ్యూట్ ఉత్పత్తులు, గోగు సాగును ప్రోత్సహించాలి. ఆధునీకరణ పేరుతో మూసివేసిన భీమసింగి సుగర్ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలి. ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమలను ప్రభుత్వం విధానపరంగా ఆదుకోవాల్సివుంది. ఇవన్నీ తెరిపిస్తే 20వేల మంది కార్మికులకు ఉపాధి లభిస్తుంది. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌లో మన జిల్లాకు చెందిన అనేక గ్రామాల వారు కాంట్రాక్టు, లేదా రెగ్యులర్ ఉద్యోగులు, కార్మికులుగా ఉన్నారు. మరోవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఏటా వేలకోట్ల ఆదాయం సమకూరుస్తోంది. బంగారు బాతులాంటి ఈ పరిశ్రమలో నష్టాలు వస్తున్నాయని మాయమాటలు చెప్పి విదేశీ సంస్థకు విక్రయించేందుకు కేంద్రం ప్రయత్నిస్తోంది. దీన్ని విరమించుకునే వరకు పార్టీలకతీతంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉంది. జిల్లాలో మొక్కజొన్న, జీడి, మామిడి రంగాల్లో ప్రాసెస్ యూనిట్లు పెడితే ఉపాధి పెరుగుతుంది. గిరిజన యూనివర్శిటీ భవన నిర్మాణాలు వెంటనే ప్రారంభించాలి. మెడికల్ కాలేజీలో 50సీట్లు ప్రైవేటు విక్రయానికి నిర్ణయించడం వల్ల పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఒరిగిందేమీ లేదు. ఈ పద్ధతి అవలంభిస్తే విజయనగరంలో ఏర్పాటుచేసిన మెడికల్ కాలేజీ ప్రభుత్వ రంగంలో ఉందని భావించలేం. గిరిశిఖర గ్రామాల్లో నేటికీ మౌలిక సదుపాయాలు లేవు. ముఖ్యంగా విద్య, వైద్యసేవలకు గిరిజనులు దూరంగా ఉన్నారు. నేటికీ వైద్యసేవల కోసం డోలీ మోత తప్పడం లేదు. గిరిజన హక్కుల చట్టం అమలులో చిత్తశుద్ధి లేకపోవడం వల్ల ఎంతో మంది గిరిజనులు పోడు పట్టాలకు నోచుకోలేదు. ఈ సమస్యలన్నింటిపైనా ప్రభుత్వాలు స్పందించి న్యాయం చేయాలి.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలభిస్తున్న ప్రజా, ఉద్యోగ, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలు, వివిధ రూపాల్లో మోపుతున్న భారాల వల్ల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వీటన్నింటికీ వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యాన చేస్తున్న పోరాటాలు మరింత ఉధృతం చేస్తాం. రైతాంగం వ్యతిరేకిస్తున్న మూడు వ్యవసాయ చట్టాలను, విద్యుత్ సవరణ బిల్లును కేంద్రం రద్దుచేయాలి. పంటల సాగుకయ్యే ఖర్చుకు 50శాతం కలిపి మద్దతు ధరగా నిర్ణయించాలి. సుజల స్రవంతి పనులు వెంటనే ప్రారంభించాలి. నిర్వాసితులందరికీ 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలి. కౌలు రైతులందరికీ ప్రభుత్వ రాయితీలు, ఇతర పథకాలు అందజేయాలి. ఉపాధి హామీ చట్టం పనిదినాలు 200రోజులకు పెంచి, రోజుకు రూ.600 చొప్పున వేతనం కల్పించాలి. జాబ్‌కార్డుల సంఖ్య పెంచాలి. అప్పులకు ఆశపడిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను శరవేగంగా అమలు చేస్తోంది. ముఖ్యంగా పట్టణాల్లో ఆస్తిపన్ను, చెత్తపన్ను, నీటిపన్ను తదితరాలు సగటు పట్టణ వాసులకు తలకుమించిన భారాలుగా పరిణమించాయి. దీనికితోడు కేంద్రం పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసర సరుకుల ధరలు మరిన్ని ఇబ్బందుల్లోకి నెట్టేశాయి. వీటిపై ప్రభుత్వాలు వెనక్కి తగ్గాలి. పెంచిన భారాలు తగ్గించాలి. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను ప్రభుత్వాలు అమలు చేయడంలేదు. దీంతో, సామాజిక న్యాయానికి తూట్లుపడుతున్నాయి. ఎస్సీ, ఎస్టీ తదితర అణగారిన సామాజికవర్గాలకు అన్యాయం జరుగుతోంది. దీనిపై ఇప్పటికైనా ప్రభుత్వ విధానాలు మారాలి. జిల్లాలో గృహ హింస, లైంగిక, వరకట్న వేధింపులు పెరిగిపోతున్నాయి. వీటిని అత్యాచార నిరోధక, నిర్భయ, దిశ చట్టాలను పటిష్ఠంగా అమలు చేయడం ద్వారా అరికట్టాలి. నూతన విద్యా విధానాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని ఉపసంహరించుకోవాలి. వసతి గృహాల్లో మెరుగైన భోజన, వసతి కల్పించాలి.

తొమ్మిదేళ్ల ఆలస్యంగా తొలి అడుగు

- నిర్మాణానికి ఇంకెన్నాళ్లో...
- గిరిజన వర్సిటీ నిర్మాణం ఇప్పట్లో పూర్తయ్యేనా?
- పరాయి పంచల్లో ప్రయోగాలు

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం తొలి అడుగు తొమ్మిదేళ్ల ఆలస్యంగా పడింది. ఇక నిర్మాణానికి ఇంకెన్నేళ్లు పడుతుందో..? అంటూ అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. మరోవైపు తరగతుల నిర్వహణ, విద్యార్థుల ప్రయోగాలు పరాయి పంచన సాగుతున్నాయి. తగిన వసతులు లేక విద్యార్థులు తీవ్ర అస్థలు పడుతున్నారు.

రాష్ట్ర విభజనలో భాగంగా ఉమ్మడి విజయనగరం జిల్లాలో గిరిజన వర్సిటీ ఏర్పాటుకు అప్పట్లో కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయం విదితమే. దీని ఏర్పాటుకు తొలుత 'అదుగో ఇదిగో..' అంటూ నెట్టుకొచ్చింది. గతంలో టిడిపి, నేటి వైసిపి ప్రభుత్వాలు కూడా భూసేకరణ పేరుతో కాలం గడిపాయి. టిడిపి ప్రభుత్వంలోనే కొత్తవలస మండలం రెల్లి రెవెన్యూ పరిధిలో భూమి సేకరించి, నష్టపరిహారం కూడా చెల్లించి నప్పటికీ వైసిపి వచ్చాక రద్దుచేసింది. నాలుగైదు చోట్ల భూమి పరిశీలించి చివరికి మెంటాడ మండలం కుంటినవలస మధుర గ్రామం చినమేడపల్లి, దత్తిరాజేరు మండలం మర్రివలసలో భూమిని గుర్తించారు. అనేక ఊగిసలాటల తరువాత కేంద్ర ప్రభుత్వం ఇక్కడ ఏర్పాటు చేసేందుకు అంగీకరించింది. ఈ నేపథ్యంలో విశ్వవిద్యాలయం నిర్మాణానికి 561.91 ఎకరాల భూసేకరణ ప్రక్రియ పూర్తయింది. ఈ ప్రక్రియను సకాలంలో పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.37.45 కోట్లు కేటాయించింది. సహజ సిద్ధమైన చెరువులు, నీటి గుంతలు పోగా నిర్మాణానికి అనువైన 519 ఎకరాల భూమిని ఈ ఏడాది జులై 6వ తేదీన యూనివర్సిటీ యాజమాన్యానికి జిల్లా యంత్రాంగం అప్పగించింది. కానీ, నిర్మాణ పనులపైనే అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. భూమి గుర్తింపు, అప్పగింతలకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తొమ్మిదేళ్ల తాత్సారం చేశాయంటే నిర్మాణానికి ఇంకెన్నాళ్లో అంటూ అనుమానాలు రావడం సహజమే. ఇందుకు కారణం కూడా లేకపోలేదు. ఎట్టకేలకు 2019-20లో ఏర్పాటుచేసిన గిరిజన వర్సిటీకి కేంద్రం తొలి నాలుగేళ్లు నిధులు కేటాయించలేదు. ఆ తరువాత తరగతుల నిర్వహణకు తగ్గట్టు లేదా అంతకన్నా తక్కువ రూ.18కోట్లు చొప్పున కేటాయిస్తూ వచ్చింది. తాజాగా వర్సిటీకి భూమి కేటాయింపు తరువాత కూడా నిధులు కేటాయింపుపై నోరు మెదపలేదు. మౌలిక సదుపాయాల పేరిట కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.50కోట్లు ఏమూలకూ సరిపోని పరిస్థితి ఉందని విద్యావేత్తలు చెబుతున్నారు.

సిటియు విసి కట్టమణికి భూమి పత్రాలు అందజేస్తున్న ఎన్‌డిసి సుదర్శనదొర తదితరులు

ప్రస్తుతం గాజులరేగ సమీపంలో పాత ఎయు క్యాంపస్‌లో గిరిజనవర్సిటీ తరగతులు నిర్వహిస్తున్నారు. వర్సిటీలో 200మంది విద్యార్థులు ఉన్నారు. కేవలం 12కోర్సులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. మరికొన్ని కోర్సుల ఏర్పాటుకు అనుమతులు లభించినప్పటికీ వసతి సమస్య వల్ల ముందుకు సాగలేని పరిస్థితి. ఉన్న డిపార్ట్‌మెంట్లకే భవనాలు, గదులు సరిపోవడం లేదు. 12మంది ఫ్యాకల్టీ ఒకే గదిలో కూర్చోవాల్సివస్తోంది. ఇక విద్యార్థుల సమస్యల గురించి వేరేగా చెప్పనక్కర్లేదు. లేబొరేటరీ, లైబ్రరీ, ఆటస్థలాలు, జిమ్, పరిశోధనకు అవసరమైన ఇతర సదుపాయాలు లేకపోవడం వల్ల సీతం, ఎంవిజిఆర్ ఇంజినీరింగ్ కాలేజీలు, మాన్సాస్ పరిధిలోని ఎంఆర్ అటానమస్, ఎంఆర్ డిగ్రీ కాలేజీలపై ఆధార పడుతున్నారు. తరగతులొక చోట, ప్రయోగాలు మరోచోట, పరిశోధనలు ఇంకోచోట జరుగుతుండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. వర్సిటీ హాస్టల్ నిర్వహణకు నిధులు ఉన్నప్పటికీ అందుకు తగ్గ భవనం లేదు. దీంతో, సమీపంలోని సీతం కాలేజీ యాజమాన్యంతో ఒప్పందం కుదుర్చుకుని అక్కడ 100మంది విద్యార్థులకు హాస్టల్ సదుపాయం కల్పించారు. మిగిలిన విద్యార్థులు అక్కడ కూడా ఉండేందుకు అవకాశం లేకపోవడంతో ముఖ్యంగా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు వెనుదిరుగు తున్నారు. జర్నలిజం విభాగంలో గత ఏడాది 18మంది చేరగా వసతి, తరగతి గదులు, లైబ్రరీ, లేబొరేటరీ వంటి సదుపాయాలు లేకపోవడంతో 15మంది ఇతర వర్సిటీలకు వెళ్లిపోయారు. ఇక సెమినార్ హాళ్లు, ఆట స్థలాలు, సెంట్రల్ లైబ్రరీ వంటి సదుపాయాల గురించి వేరేగా చెప్పనక్కర్లేదు. గిరిజన ప్రాంతాలపై పరిశోధనలు అనే మాటే లేదు. దీంతో, గిరిజన వర్సిటీ లక్ష్యం నీరుగారుతోంది. గత ఏడాది నవంబర్ 12న ప్రధాని నరేంద్ర మోడీ విశాఖపట్నం వచ్చిన సందర్భంగా గిరిజన విశ్వవిద్యాలయాలకు శంకుస్థాపన చేస్తారని ప్రకటించడంతో ఇన్నాళ్లకైనా మోక్షం కలుగుతుందని చాలా మంది భావించారు. ఆచరణలో అటువంటిదేమీ కనిపించలేదు.

మెంటాడ మండలం కుంటినవలస సమీపాన గిరిజన యూనివర్సిటీకి గుర్తించిన స్థలం

టిటిపిఆర్ నిర్వాసితులకు అందని పరిహారం

- పునరావాసానికీ నోచుకోని దుస్థితి
- ఊళ్లు, భూములు త్యాగం చేసిన వారికి ఇబ్బందులు తగునా?

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

పుట్టిపెరిగిన ఊళ్లు, తాతతండ్రుల నాటి భూములు త్యాగం చేసి నాలుగు దశాబ్దాలు కావస్తున్నా జిల్లాలోని టిటిపిఆర్ (తోటపల్లి, తారక రామతీర్థసాగర్) ప్రాజెక్టుల నిర్వాసితులకు నష్టపరిహారం, పునరావాసం పూర్తిస్థాయిలో అందలేదు. పాలకులు 'యేరు దాటే వరకు ఓడ మల్లన్న, ఒడ్డుకు చేరాక బోడిమల్లన్న' అన్న చందంగా వ్యవహరించడమే ఇందుకు కారణం. దీంతో, నిర్వాసితులంతా నిలువ నీడలేక, వ్యవసాయ భూములకూ దూరమై... బతుకు భారమై తల్లడిల్లుతున్నారు. నిర్వాసిత సమస్యలను అధ్యయనం చేసేందుకు గత ఏడాది జులైలో ఆర్అండ్ఆర్ కమిషనర్ జిల్లాలో పర్యటించినప్పటికీ పరిష్కారానికి నోచుకోకపోవడం గమనార్హం.

జిల్లాలో నాలుగు మండలాల్లో 24వేల ఎకరాలకు సాగునీరు, విజయనగరం వాసులకు తాగునీటి అవసరాలు తీర్చేందుకు 2004లో రామతీర్థసాగర్ నిర్మాణం చేపట్టిన విషయం విదితమే. పునరావాసానికి ఒక్కో కుటుంబానికి రూ.5.5 లక్షలు చొప్పున సుమారు రూ.77 కోట్లు అవసరం కానుంది. పడాలపేట, ఎటి అగ్రహారం వాసులకు వన్‌టైన్ సెటిల్‌మెంట్‌కు రూ.43.74 కోట్లు అవసరం కానుందని 2016లో అధికారులు అంచనా రూపొందించారు. సకాలంలో నిధులు కేటాయించకపోవడం వల్ల పెరిగిన ధరల నేపథ్యంలో రూ.87కోట్లు వరకూ పెరిగేందుకు అవకాశం ఉంటుందని ఇంజినీరింగ్ అధికారులు భావిస్తున్నారు. కోరాడపేట వాసులకు పునరావాసం నిమిత్తం రూ. 54.66 కోట్లు వెరసి మొత్తం రూ.204కోట్లు అవసరం ఉన్నట్టు అధికారులు ప్రతిపాదనలు చేశారు. ఆచరణలో ఈ ఏడాది కేటాయించింది కేవలం రూ.10కోట్లు మాత్రమే. ఈ నిధులు ఏమేరకూ సరిపోయే పరిస్థితి లేదు. 2003లో తోటపల్లి నిర్వాసితుల ఇంటి నిర్మాణానికి అప్పట్లో మంజూరు చేసిన రూ.53వేలతో ఇళ్లు నిర్మించు కోలేకపోయారు. ఇప్పటికీ నిర్వాసిత కాలనీలు మొండిగోడలతోనూ, పునాదుల స్థాయిలోనే ఉన్నాయి. ఇందుకు కనీసం రూ.5 లక్షలు ఇవ్వాలని నిర్వాసితులు చాలా కాలంగా కోరుతున్నారు. చట్ట ప్రకారం భూసేకరణ నాటికి తాత్కాలికంగా వలస వెళ్లిన వారికి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలని కూడా కోరుతున్నారు. నందివానివలస గ్రామస్తులకు ఇంకా పరిహారం చెల్లించలేదు. బాసంగి మిగులు భూములకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉంది. బంటువానివలస, పిన్నింటి రామినాయుడువలస వారికి పట్టాలు ఇచ్చినా, స్థలాలు చూపలేదు. కోటవానివలస గ్రామస్తులకు రోడ్డు సౌకర్యం కల్పించలేదు. పిఆర్ఎన్ వలసలో మౌలిక సదుపాయాలు లేవు. నిర్వాసిత గ్రామాల్లోని ఆలయాలకు నష్టపరిహారం, తమకు ప్యాకేజీలు కూడా ఇవ్వలేదంటూ కొంతమంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈనేపథ్యంలో ఆర్అండ్ఆర్ కింద రూ.119.1 కోట్లు అవసరమౌతుందని ఇంజినీరింగ్ అధికారులు అంచనా వేశారు. ఇందులో కేవలం ఇళ్ల నిర్మాణం కోసమే రూ.106.8కోట్లు అవసరం కానుంది. ఆర్అండ్ఆర్‌కు ప్రభుత్వం కేవలం రూ.3.96కోట్లు మాత్రమే కేటాయించింది. ఈ నేపథ్యంలో సిపిఎం, నిర్వాసిత పోరాట కమిటీల ఆధ్వర్యాన నిర్వాసితులు మరో పోరాటానికి సిద్ధమౌతున్నారు.

తోటపల్లి నిర్వాసిత గ్రామం సుంకి

కేటాయింపులు కాదు.. విడుదల చేయాలి

నిర్వాసితులకు ప్రభుత్వం ఏటా కేటాయింపులు చేస్తే సరిపోదు. నిధులు విడుదల చేసి, ఆచరణాత్మకంగా వ్యవహరించాలి. తారకరామ సాగర్‌కు భూములు సేకరించి సుమారు 18ఏళ్లు కావస్తున్నా ఇప్పటికీ పునరావాసం కల్పించక పోవడం, నష్టపరిహారం చెల్లించకపోవడం అన్యాయం. పోలవరం విషయంలో కేంద్రంలోని బిజెపి అనుసరించినట్టే మన జిల్లాలో తారకరామ తీర్థసాగర్ నిర్వాసితుల విషయంలో వైసిపి వ్యవహరిస్తోంది. నిర్వాసితుల తరపున సిపిఎం తొలి నుంచీ పోరాడుతోంది. ఇక ముందూ పోరాడుతుంది.

- తమ్మినేని సూర్యనారాయణ, సిపిఎం జిల్లా కార్యదర్శి

నిధులు రావాల్సి ఉంది

తారకరామ తీర్థసాగర్ పరిధిలో భూములతోపాటు ఇళ్లు కోల్పోయిన వారు 819మంది ఉన్నారు. కేవలం భూములు కోల్పోయినవారు 1398 మంది వరకు ఉన్నారు. వీరందరికీ మొత్తంగా రూ.204కోట్లు కోట్ల మేర రావాల్సివుంది. కేటాయింపులకు సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీచేసింది. లబ్ధిదారులకు సంబంధించిన నోటిఫికేషన్ కూడా వచ్చింది. నిధులు విడుదల కావడమే తరువాయి. తోటపల్లి ప్రాజెక్టు పరిధిలో మొత్తం 20 గ్రామాలకుగాను 13గ్రామాలను తరలించి ప్రభుత్వం తరపున పూర్తిస్థాయిలో పునరావాసం కల్పించాం. మిగిలిన ఏడు గ్రామాలకు ఇంకా పునరావాసం కల్పించాల్సివుంది. అప్పట్లో మంజూరు చేసిన రూ.58వేలు సరిపోవని, ఇప్పటి ధరలకు అనుగుణంగా కనీసం రూ.3లక్షల చొప్పున ఇవ్వాలని వారు అడుగుతున్నారు.

- సుగుణాకరరావు, టిటిపిఆర్ ఎస్ఇ

విజయనగరం అంటే అది ఒక పెద్ద పల్లెటూరు అనే భావన మొన్నటివరకూ ఉండేది. పేరుకు జిల్లా కేంద్రమైనా పెద్ద పల్లెటూరును తలపించే విధంగా ఇరుకైన రోడ్లు, చిన్న చిన్న కాలువలు, ఊరుమధ్యలో పశువులు వంటి వాటిని చూసి ఇటువంటి కామెంట్లు చేసేవారు. కానీ నేడు విజయనగరం అంటే పల్లెటూరు కాదు నగరంగా మారిందనే విధంగా అభివృద్ధి జరుగుతోంది. నగరంలో రహదారుల విస్తరణ, ప్రధాన కూడళ్ల అభివృద్ధి, సుందరంగా పార్కుల అభివృద్ధి, ఆకట్టుకునేలా విద్యుత్తు కాంతులు, దేశ నాయకుల విగ్రహాలు, వాటి చుట్టూ లైటింగ్ తోపాటు, జలపాతాన్ని తలపించేలా వాటర్ ఫాల్స్ ఏర్పాటు నగరాన్ని సుందరంగా మార్చారు. విజయనగరం పట్టణ స్థాయి నుంచి నగర స్థాయికి చేరుకున్న తరువాత కోట్లాది రూపాయ లతో పాలకులు అధునాతన అభివృద్ధికి శ్రీకారం చుట్టారు.దీంతో పదేళ్ల క్రితం వచ్చి చూసిన వారు నేడు విజయనగరం వచ్చి చూస్తే ఇది విజయనగరమేనా అన్న చందంగా ఆయా జంక్షన్లు, పార్కులు, విస్తారంగా ఉన్న రోడ్లు కనిపిస్తాయి.

సుందరంగా నగరం

- రూ.3.90 కోట్లతో కూడళ్ల సుందరీకరణ
- రాష్ట్రంలో తొలి మహిళా పార్కు ఏర్పాటు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

సుమారు 3.30లక్షల జనాభా, 50 డివిజన్లతో నగరం రోజురోజుకూ విస్తరిస్తోంది. మూడేళ్ల క్రితం మున్సిపాలిటీ స్థాయి నుంచి కార్పొరేషన్‌గా మారింది. ఈనేపథ్యంలోనే ప్రస్తుత పాలకులు సుమారుగా రూ.3.90 కోట్లతో నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు పలు అభివృద్ధి పనులు చేపట్టారు.

కలెక్టరేట్ జంక్షన్ వద్ద జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలు ఏర్పాటుచేయడంతో పాటు అక్కడ ఏర్పాటు చేసిన వాటర్‌పాల్స్, దాన్ని చుట్టూ విద్యుత్ లైటింగ్ ఏర్పాటు చేయడంతో సందర్శకులను ఆకట్టుకుంటోంది. దీని కోసం రూ.47.35 లక్షలు ఖర్చు చేశారు. అలాగే మన విజయనగరం పేరుతో ఎత్తుబ్రిడ్జి, యూత్‌హాస్టల్, కొత్తపేట నీళ్ల ట్యాంకు, జమ్ము వద్ద ఏర్పాటు చేసిన స్వాగత బోర్డులో ఇతరప్రాంతాలనుంచి వచ్చిన వారిని ఆకర్షిస్తాయి. వీటితోపాటు క్రీడలు నగరమని, విద్యల నగరం ఇలా జిల్లా కేంద్ర ప్రత్యేకతలను చాటిచెబుతూ బోర్డులు ఏర్పాటు చేశారు. దండి మార్చ్ పేరుతో ఐస్‌ఫ్యాక్టరీ జంక్షన్ వద్ద జాతీయ నాయకుల విగ్రహాలు రూ.30లక్షలతో ఏర్పాటు చేశారు. అంబేద్కర్ జంక్షన్ వద్ద రూ.13లక్షలతో, ఎన్‌టిఆర్ విగ్రహం కలెక్టరేట్ వద్ద రూ.11.76లక్షలతో, అల్లూరి సీతారామరాజు విగ్రహం రూ.15లక్షలతో, గురజాడ అప్పారావు సర్కిల్ రూ.13లక్షలతో అధునీకరణ చేపట్టారు. ఎత్తుబ్రిడ్జి వద్ద రాజీవ్‌గాంధీ విగ్రహం చుట్టూ ఏర్పాటు చేసిన ఫిష్ అక్వేరియం, వాటర్ ఫాల్స్, విద్యుత్తు కాంతులు అటు విశాఖ, ఇటు మన్యం జిల్లాతో పాటు ఒడిశా నుంచి వచ్చే ప్రయాణికులను ఆకట్టుకుంటుంది.

సెంటర్ డివైడర్ రోడ్లు

ఇప్పటికే నగరంలో ప్రధాన రహదారులు వెడల్పు చేయడంతో పాటు, సెంటర్ డివైడర్లు ఏర్పాటు చేయడం వల్ల నగరం ఆక్షరణీయంగా కనిపిస్తుంది. ఇప్పటికే మయూరి జంక్షన్ నుంచి రైల్వేస్టేషన్ రోడ్డు వైఎస్ విగ్రహం వరకు, అక్కడ నుంచి ఎమ్మార్ కాలేజీ వరకు రోడ్డు వెడల్పు, కలెక్టరేట్ ఎదురుగా బాలాజి మార్కెట్ రోడ్డు, రింగ్‌రోడ్డు వెడల్పు చేశారు. మరి కొన్ని రోడ్లు అర్‌అండ్‌బి, మయూరి జంక్షన్ నుంచి కాంప్లెక్స్ మీదుగా బాలాజి జంక్షన్ వరకు రోడ్డు, గుమ్చి రోడ్డు, ఎఫ్‌సిఐ గుడాం రోడ్డు, బుద్దుడు విగ్రహం నుంచి రామానాయుడు రోడ్డు, బాలాజి జంక్షన్ నుంచి గంట స్థంభం రోడ్డు పనులు మరొక నెలరోజుల్లో ప్రారంభం కానున్నాయి. అవి పూర్తయితే నగరం మరింత సుందరంగా కనిపించేందుకు అవకాశం ఉంటుంది.

చెరువులకు కొత్తరూపు

నగరంలో ఉన్న చెరువులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. విజయనగరం పట్టణానికి పెద్ద చెరువు ఊరి మధ్యలో ఉంది. దీని అభివృద్ధి కోసం ఇప్పటకే చర్యలు చేపట్టారు. పెద్ద చెరువు చుట్టూ ఇనుప కంచె వేయడంతోపాటు చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేశారు. దీని కోసం ఇప్పటికే రూ.90 లక్షలు వరకు ఖర్చు చేశారు. అయ్యకోనేరు చెరువు, జమ్ము వద్ద ఎర్ర చెరువును అభివృద్ధి చేసి వాకింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేసి, కూర్చునేందుకు బల్లలు, చెరువులు చుట్టూ మొక్కలు వేసి అందంగా తయారు చేశారు. చెరువు చుట్టూ విధ్యుత్ స్థంభాలు వేసి ఆకర్షణీయంగా లైటింగ్‌ను ఏర్పాటు చేశారు. దీంతో నగర ప్రజలు చెరువులు వద్ద వాకింగ్‌లు చేస్తూ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అనుభవిస్తున్నారు.

మహిళా పార్కు ప్రవేశ ద్వారం

ఆకర్షణీయంగా మహిళా పార్కు

రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా తొలి మహిళా పార్కును విజయనగరంలో ఏర్పాటు చేశారు. ఇందుకు స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రత్యేక కృషి చేశారు. ఇందుకోసం కార్పొరేషన్ నిధుల నుంచి రూ.92 లక్షలు ఖర్చు చేశారు. పార్కులో జిమ్, పిల్లలు ఆడుకునేందుకు జారుడు బల్లలు, ఉయ్యాలలు, స్కేటింగ్ ఏర్పాటు చేశారు. మహిళల కోసం ప్రత్యేకంగా పార్కులో స్విమ్మింగ్ పూల్, ఓపెన్ ఆడిటోరియంతో పాటు వాకింగ్ చేసుకునేందుకు వాకింగ్ ట్రాక్‌ను సైతం ఏర్పాటు చేశారు. ఎంతో ఆకర్షణగా పార్కును తయారు చేయడంతో నగరంలో మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు గాంధీ పార్కును ఇప్పటికే వినియోగంలోకి తీసుకు వచ్చారు. గోకుల్ పార్కును కూడా రూ.2.60 లక్షలతో అభివృద్ధి చేశారు.



మహిళాపార్కులో స్విమ్మింగ్ పూల్

పార్కులో వాటర్ ఫౌంటెయిన్

నూతన హంగులతో గంటస్థంభం, మూడులాంతర్లు

మూడు లాంతర్ల కూడలి

విజయనగరం అంటే టక్కును గుర్తుకు వచ్చేవి మూడులాంతర్లు, గంటస్థంభం. ఇవి చాలా పురాతనమైనవి కావడంతో వాటికి మెరుగులు దిద్ది ఆదునాతనంగా తయారు చేశారు. గంటస్థంభం అభివృద్ధికి నగరానికి చెందిన వ్యక్తి ముందుకు వచ్చి రూ.30 లక్షలు ఖర్చు చేసి ఆదునీకరించారు. నగర పాలక సంస్థ ఆద్వర్యంలో మూడు లాంతర్లను రూ.15లక్షలతో అభివృద్ధి చేసి ఆదునీకరణ చేశారు. దీంతో ఈరెండు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

కొనఊపిరితో ఫెర్రో పరిశ్రమలు

ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమలు కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్నాయి. ఇప్పటికే కొన్ని పరిశ్రమలు మూతపడ్డాయి. మరికొన్ని నేడో రేపో మూతపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. విద్యుత్తు ఛార్జీల భారమే ఇందుకు కారణం. ఇప్పటికే ఛార్జీల మోత తట్టుకోలేని పరిస్థితుల్లో పరిశ్రమలు ఉంటే, ఇటీవల పెంచిన ఛార్జీలు మరింత గుదిబండగా మారాయి. మనుగడ కష్టంగా మారిందని, మూసివేస్తామని ఇటీవల సుమారు 36 ఫెర్రో ఎల్లాయిస్ యాజమాన్యాలు కలిసి ప్రభుత్వానికి స్పష్టం చేయడంతో వాటిలో పనిచేస్తున్న కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఆందోళనలో పడ్డారు. ప్రభుత్వం మాత్రం తనకు పట్టనట్టుగా వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు సిఐటియు అండగా నిలుస్తూ సంఘటితం చేస్తోంది. మరోసారి సమరశంఖం పూరించేందుకు సన్నద్ధమైంది.

- విద్యుత్తు ఛార్జీల భారమే కారణం
- భరోసా ఇవ్వని ప్రభుత్వం
- మూతపడితే రోడ్డున పడనున్న వేలాది కుటుంబాలు

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

అసలే పారిశ్రామికంగా అత్యంత వెనుకబడిన జిల్లా. ఆపై గత ప్రభుత్వ విధానాల వల్ల జిల్లాలో కోకొల్లలుగా ఉన్న జ్యూట్ పరిశ్రమలు మూతపడ్డాయి. దీనివల్ల మూడేళ్ల క్రితమే సుమారు 16 వేల కుటుంబాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోయాయి. తాజాగా వైసిపి ప్రభుత్వం విద్యుత్తు ఛార్జీలు భారీగా పెంచడంతో కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్న ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమలు మూసివేత దిశగా అడుగులు వేస్తున్నాయి. ఇదే జరిగితే ఒక్క విజయనగరం జిల్లాలోనే ప్రత్యక్షంగా, పరోక్షంగా 1500 నుంచి 2 వేల కుటుంబాలు జీవనోపాధి కోల్పోనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మరిన్ని కుటుంబాల ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నమౌతుంది. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 40 ఫెర్రో పరిశ్రమలు ఉండేవి. ప్రభుత్వ సహకారం లేకపోవడం వల్ల ఒక్కొక్కటిగా మూతపడుతున్నాయి. అత్యధికంగా మన జిల్లాలో గరివిడి, గుర్ల, మెరకముడిదాం, బొబ్బిలి, కొత్తవలస ప్రాంతాల్లో 21 వరకు ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమలు ఉండేవి. వీటిలో చాలా కాలం క్రితమే మూడు మూతపడ్డాయి. ఇటీవల మరో నాలుగు పరిశ్రమలు మూతపడ్డాయి. మిగిలిన 14 పరిశ్రమలను ఆగస్టులో మూసివేసేందుకు యాజమాన్యాలు సిద్ధమౌతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి. ప్రభుత్వ విధానాలే ఇందుకు కారణం.

ఫెర్రో క్రోం ఉత్పత్తిలో విద్యుత్తు వినియోగం ఎక్కువగా ఉంటుంది. ఛార్జీలు పెంచితే అనివార్యంగా వాటి మనుగడ భారమౌతుంది. వైసిపి అధికారంలోకి రాకముందు యూనిట్ విద్యుత్తు రూ.4.95కు, ఎలక్ట్రిసిటీ డ్యూటీ కింద మరో 5 పైసలు వసూలు కలిపి.. యూనిట్ రూ.5కే ఇచ్చేవారు. ఛార్జీలు భారంగా మారడంతో విద్యుత్తు రాయితీల కోసం యాజమాన్యాలు చాలా ఏళ్ళుగా ప్రభుత్వానికి విజ్ఞాపనలు చేస్తూనే ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో విద్యుత్ రాయితీలు ఇవ్వాల్సిన ప్రభుత్వం విద్యుత్తు ఛార్జీలు మరింతగా పెంచింది. పరిశ్రమలకు ప్రస్తుతం సరఫరా చేస్తున్న ధరపై అదనంగా యూనిట్‌కి రూ.3 చొప్పున పెంచారని యాజమాన్యాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. టన్ను ఉత్పత్తిపై అదనంగా రూ.10 వేల వరకు భారం పడుతుందని చెబుతున్నాయి. ఇప్పటికే బొబ్బిలిలో ఉన్న సిరి ఫెర్రో, యోన, ఇంపెక్స్, గరివిడిలో ఉన్న ఆంధ్రా ఫెర్రో పరిశ్రమలు మూతపడ్డాయి. గరివిడి ఫేకర్‌లో ఉత్పత్తి తగ్గించడం వల్ల ఒకే ఒక్క ఫర్నేషర్ నడుస్తోంది. మిగిలిన యాజమాన్యాలు కూడా అత్యంత క్లిష్టమైన పరిస్థితుల నడుమ నడుపుతున్నామని, ఇదే పరిస్థితి కొనసాగితే ఎన్నాళ్లో నడపలేమని చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఫెర్రో పరిశ్రమలను మూసివేసేందుకు ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమల అసోసియేషన్ ఇటీవల తీర్మానించింది. ఆగస్టు 1 నుంచి మూసివేసిందుకు ప్రభుత్వానికి యాజమాన్యాలు సమాచారం కూడా ఇచ్చినట్టు తెలుస్తోంది. ప్రభుత్వం నుంచి మాత్రం ఎలాంటి స్పందనా రాలేదు. తొందరపడి పరిశ్రమలు మూసేయవద్దంటూ మంత్రి బొత్స సత్యనారాయణ ఇటీవల విలేకర్ల ప్రశ్నలకు సమాధానం చెప్పారు. లాభాలు వచ్చినప్పుడు ఎవరికైనా ఇచ్చారా? అంటూ ఎదురు ప్రశ్నలు కూడా వేశారు. కానీ, ఒడిదొడుకుల మధ్య నడుస్తున్న పరిశ్రమలకు విద్యుత్ రాయితీ ఇస్తామన్న మాటగానీ, ఆలోచిస్తామన్న భరోసాగానీ ఇవ్వలేదు. ఈనేపథ్యంలో సిఐటియు ఆధ్వర్యాన ఫెర్రో ఎల్లాయిస్ కార్మికులు మరో పోరాటానికి సిద్ధమౌతున్నారు. ఆగస్టు 1, 2 తేదీల్లో విజయనగరం కేంద్రంలో ఫెర్రో ఎల్లాయిస్ కార్మికుల సదస్సు సిఐటియు ఆధ్వర్యాన జరగనుంది. ఈ సదస్సుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్మికులు హాజరు కానున్నట్టు సమాచారం. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, రాష్ట్ర కార్యదర్శి సుబ్బరావమ్మ వక్తలుగా వస్తారని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్ తెలిపారు. ఈ సదస్సులో భాగంగా రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి కార్యాచరణ రూపొందించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

బొబ్బిలి గ్రోత్‌సెంటర్‌లోని ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమ

విద్యుత్తు ఛార్జీల భారం విరమించుకోవాలి

ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమలపై విద్యుత్తు ఛార్జీల భారాన్ని విరమించుకోవాలి. లేదంటే పరిశ్రమలు మూతపడే ప్రమాదం ఉంది. వేలాది మంది కార్మికులు రోడ్డున పడతారు. ఇప్పటికే జిల్లా పారిశ్రామికంగా వెనుకబడి ఉంది. జ్యూట్ మిల్లులు మూతపడ్డాయి. చక్కెర కర్మాగారాలను కూడా అటకెక్కించారు. ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమలు కూడా మూతపడితే కార్మికవర్గం మరిన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.

— కె.సురేష్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి



నగర ప్రజలకు సౌకర్యాల కల్పనే లక్ష్యం

- 683 అభివృద్ధి పనులకు శ్రీకారం
- త్వరలో వైజంక్షన్, ఆర్అండ్‌బి జంక్షన్ రోడ్ల అభివృద్ధి
- ప్రజాశక్తితో విజయనగరం కార్పొరేషన్ కమిషనర్ ఆర్.శ్రీరాములునాయుడు

ప్రజాశక్తి - విజయనగరంటౌన్

విజయనగరం నగర పాలక సంస్థ పరిధిలో రాష్ట్రంలో ఏ నగర పాలక సంస్థ ద్వారా జరగనన్ని అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. నగర ప్రజలకు మౌళిక సౌకర్యాలు కల్పించడంతో పాటు, నగరాన్ని సుందరంగా తయారు చేయడం కోసం కృషి చేస్తున్నామని విజయనగరం నగర పాలక సంస్థ కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు ప్రజాశక్తికి తెలిపారు. ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం సందర్బంగా నగరంలో చేపడుతున్న అబివృద్ది పనులు, నగరాబివృద్ధికి తీసుకుంటున్న చర్యలు గురించి ఆయన వివరించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...

విజయనగరం నగర పాలక సంస్థ కార్పోరేషన్‌గా మారిన తర్వాత కార్పోరేషన్ స్థాయిలో ఉండాల్సిన సౌకర్యాలు, నగరం ఉండే విదంగా అన్ని విదాలుగా అభివృద్ధి పనులు చేపట్టడంలోను, పారిశుధ్య నిర్వహణలోను, నగర ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నాం. పెరుగుతున్న జనాబా, విస్తీర్ణం రీత్యా రోజు రోజుకు పెరుగుతున్న ప్రజల అవసరాలకు అనుగుణంగా అన్ని విబాగాల్లో సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్రంలో ఏ నగర పాలక సంస్థ చేయని విధంగా పట్టణంలో అభివృద్ధి పనులు పాలకులు సహకారంతో చేపడుతున్నాం. డిప్యూటి స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి గడప గడపకు నిర్వహించిన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలు గుర్తించి ఆయా వార్డుల్లో రోడ్లు, కాలువలు, విద్యుత్ సమస్య, తాగునీరు, మరుగుదొడ్లు వంటి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం పని చేస్తున్నాం. గడప గడపకు కార్యక్రమంలో భాగంగా 100 పనులను గుర్తించి వాటి కోసం రూ.5.57 కోట్లు మంజూరు చేసి ఆ పనులు పూర్తి చేస్తున్నాం. నగరంలో నాడు నేడు కింద మున్సిపల్ స్కూల్ పేజ్1లో 14 స్కూళ్లకు రూ.2.25 కోట్లు మంజూరు చేసి స్కూళ్లను ఆకర్షనీయంగా తయారు చేశాం. పేజ్2లో 39 స్కూళ్ల అభివృద్ధికి రూ. 18.04- కోట్లతో అభివృద్ధి చేశాం. ఇవి కాకుండా 15వ ఆర్థిక సంఘం నిధులు ద్వారా రూ.2020-21లో 19 పనులను రూ.4.55 కోట్లుతో, 2021- 22లో 4 పనులు రూ.56 లక్షలతో, పూర్తి చేశాం. జనరల్ ఫండ్ ద్వారా 386 పనులకు రూ.37.37 కోట్లు మంజూరు చేయగా ఇప్పటి వరకు 209 పనులు, రూ.19.40కోట్లతో పూర్తి చేశాం. నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం కింద 12 పనులకు రూ.4.81కోట్లు మంజూరు కాగా ఇప్పటికి 3 పనులను రూ.1.58 కోట్లతో పూర్తి చేశాం.

ఎపి టిడ్కో ఇళ్ల వద్ద వాటర్ సప్లై కోసం రూ.13.41 కోట్లుతోను, పెద్ద చెరువు అభివృద్ధికి రూ. 95ల క్షలు, కోమటి చెరువు అభివృద్ధికి కోటి రూపాయలు, బుచ్చెన్నకోనేరు చెరువు అబివృద్ధికి రూ.75 లక్షలు, అయ్యకోనేరు అభివృద్ధికి రూ.90లక్షలు కేటాయించి అభివృద్ధి చేస్తున్నాం. వీటితోపాటు శంకుస్థాపన మహోత్సవంలో భాగంగా 116 పనులు, రూ.10.15 కోట్లతో చేపడుతున్నాం. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు వాటర్ వర్క్సు పనులతో పాటు నగరంలో అయ్యన్నపేటి, కెఎల్‌పురం, దర్మపురి వంటి ప్రాంతాల్లో వాటర్ ట్యాంకులు నిర్మిస్తున్నాం. ఇప్పటికే దాసన్నపేట, పూల్‌బాగ్‌లో రెండు వాటర్ ట్యాంకులు నిర్మించి పూర్తి చేశాం. అమృత పథకం కింద నగరానికి రూ.63 కోట్లు మంజూరయ్యాయి. దీంతో వాటర్ వర్క్సు అభివృద్ధిన పనులు జరుగుతున్నాయి. వీటితోపాటు నగర సుందరీకరణలో భాగంగా నగరంలో ఉన్న జంక్షన్‌లు అభివృద్ధి చేస్తున్నాం. వాటిలో ప్రకాశం పార్కు మహిళా పార్కుగా చేశాం. దాని అభివృద్ధి రూ. 92లక్షలు ఖర్చు చేశాం. వీటితోపాటు గోకుల్ పార్కు రూ.2.60లక్షలు, మన విజయనగరం రూ.7.50 లక్షలు, అల్లూరి సీతారామరాజు విగ్రహం జంక్షన్ రూ.15లక్షలు, అంబ్కేదర్ జంక్షన్, రూ.13లక్షలు, ఐస్ ప్యాక్టరీ జంక్షన్ జాతీయ నాయకులు విగ్రహాలు ఏర్పాటుకు రూ.30లక్షలు, ఎత్తు బ్రిడ్జి రూ.17 లక్షలు, జ్యోతిరావు పూలే విగ్రహం అభివృద్ధికి రూ.47 లక్షలు, ఎన్‌టిఆర్ విగ్రహం అభివృద్ధికి రూ.11లక్షలతో చేపట్టాం. వీటితోపాటు నగరంలో ప్రజారోగ్యం దృష్టిలో ఉంచుకొని మెరుగైన పారిశుధ్య నిర్వహణ కోసం పని చేస్తున్నాం. నగరంలో ఏ వార్డులో కూడా చెత్త నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు క్లాప్ వాహనాలతో చెత్తను తరలించడంతోపాటు, రాత్రి పూట పారిశుధ్య నిర్వహణకు శ్రీకారం చుట్టాం. అందుకోసం కార్మికులను అదనంగా తీసుకొని ప్రధాన రోడ్లులో రాత్రి పూట పారిశుధ్య పనులు చేయిస్తున్నాం. నగరంలో చిన్నా, పెద్ద కాలువ పనులు చేయడం వల్ల రోడ్లపై నీరు నిల్వ లేకుండా కాలువల ద్వారా వెళ్లేలా చర్యలు తీసుకున్నాం. నగరంలో ప్రజలకు కావాల్సిన తాగునీరు సరఫరా విషయంలో, పారిశుధ్య విషయంలో, అబివృద్ధి పనులు చేయించే విషయంలో సాయిశక్తులా కృషి చేస్తున్నాం. నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నాం.

బంగారు భవితకు చిరునామా

ఎంవిజిఆర్ ఇంజనీరింగ్ కళాశాల

ప్రజాశక్తి- డెంకాడ

విద్యార్థుల బంగారు భవితకు.. మెరుగైన భవిష్యత్తుకు. విలువలతో విద్యకు చిరునామా ఎంవిజిఆర్ ఇంజినీరింగ్ కళాశాల. ఇంజినీరింగ్ విద్యకు.. విద్యార్థుల ఉద్యోగావకాశాలకు చింతలవలసలోని ఎంవిజిఆర్ ఇంజినీరింగ్ కళాశాల తలమానికంగా నిలుస్తోంది. 1997 నుంచి ఇంజినీరింగ్, మేనేజ్ మెంట్ అధ్యయనాల రంగంలోప్రసిద్ధ సంస్థలలో ఒకటిగా గుర్తింపు పొందింది. సుమారు 60 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ కాలేజి క్యాంపస్ పచ్చని వృక్షాల మధ్య విశాలంగా ఉంది. ఆవిష్కరణ, పరిశ్రమ-ఇనిస్టిట్యూట్ సహకారం, అత్యుత్తమ విద్యా మౌలిక వనరులను నేర్చుకోవడానికి అన్ని సౌకర్యాలూ అందుబాటులో ఉన్నాయి. గ్లోబల్ సర్వీస్ తత్వానికి అనుగుణంగా సామాజిక బాధ్యత, సాంకేతిక పరిజ్ఞానంతో పనిచేసే నిపుణులను ప్రోత్సహించడానికి కళాశాల కట్టుబడి పనిచేస్తోంది. పర్యావరణ అనుకూల వాటర్ హార్వెస్టింగ్ సిస్టమ్స్, సోలార్ మెడిసినల్ ప్లాంటేషన్ మొదలైన వాటితో మంచి వాతావరణాన్ని కలిగి మరింత సృజనాత్మకత కలిగిన విద్యార్థులను తయారు చేయడమే లక్ష్యంగా పనిచేస్తోంది.

కాలనుగుణంగా దేశ ఆర్థిక వ్యవస్థకు ఉపయోగపడేలా విజ్ఞాన ఆధారిత వ్యవస్థగా మార్చడానికి ఏకైక మార్గంగా ఈ కళాశాల రూపుదిద్దుకుంది. అటానమస్ స్టిట్యూషన్ పాఠ్యాంశాలు సమాజం పురోగతికి దారితీసే పరిశ్రమ అవసరాలకు రూపొందించబడ్డాయి. ప్రతి విద్యార్థి సృజనాత్మకతతో జ్ఞానం నైపుణ్యాల కోసం సదుపాయంతో మిళితం చేయబడింది. విద్యార్థులు ఆలోచనాశక్తితో పాటు విశ్లేషణాత్మక సామర్థ్యాన్ని పెంపొందించడానికి, ఉపాధికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందింపజేస్తోంది. విద్యార్థులకు స్వయంప్రతిపత్తి, స్వీయ-అభ్యాసనతో ప్రధాన కోర్సులతో ఇంటర్-డిసిప్లినరీ కోర్సులను ఎంచుకోవడానికి సౌలభ్యాన్ని అందిస్తోంది,

జాతీయ సంస్థలకు, పరిశ్రమలకు నిధులు సమకూరిస్తూ పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించడంలో క్రియాశీల ప్రయత్నాలు చేస్తూనే ఉంటుంది. సంస్థ విద్యార్థులను వృత్తిపరమైన అభివృద్ధి చేయడానికి అవసరమైన శిక్షణ ధ్రువపత్రాలను అందించడానికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. 2022-23 సంవత్సరంలో 924 మంది విద్యార్థులకు గాను 814 మంది విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందారు. అత్యధికంగా 22 లక్షల ప్యాకేజీ పొందగా, రూ.4.5లక్షల సగటు ప్యాకేజీతో, వివిధ కంపెనీలలో చోటు సంపాదించారు. కళాశాలలో అన్ని విభాగాలకు సంబంధించి అంశాలతో అత్యాధునిక లైబ్రరీ ఉంది, ఇది సరైన సమయంలో అవసరమైన అభ్యాసన వనరులను అందించడంలో అధ్యాపకుల, విద్యార్థుల, సిబ్బంది అవసరాలను తీరుస్తుంది. సెంట్రల్ పూర్తిగా ఆటోమేటెడ్ రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ టెక్నాలజీతో అనుసంధానించ బడి విద్యార్థుల,ఫ్యాకల్టీ వివరాలు నమోదవుతాయి. కేటలాగ్‌ను శోధించి కావాల్సిన పుస్తకాలను అరువు తీసుకొని తిరిగి ఇవ్వవచ్చు. ఎంవిజిర్ 2016 సంవత్సరం నుండి ఎన్‌పిటిఇఎల్ స్థానిక చాప్టర్‌గా గుర్తించబడింది. ఎఎఎ రేటింగ్‌తో గత ఐదేళ్లగా భారతదేశంలోని టాప్ 100 ఇనిస్టిట్యూట్ లలో స్థానం సంపాదించడం ద్వారా ప్రధాన మైలురాయిలను సాధించింది. కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఆంధ్రప్రదేశ్ లోని ఇంజనీరింగ్ విద్యలో ధ్రువీకరణ సంస్థల గుర్తింపులైన అక్రిడిటేషన్‌లను పొందుతూ అత్యున్నత ప్రమాణాలను నెలకొల్పింది. కళాశాలలో 257 మంది అధ్యాపకులు ఉండగా, వీరిలో 101 మందికి పైగా పిహెచ్‌డి చేసిన వారు ఉన్నారు. రూ. 13 కోట్ల కంటే ఎక్కువ పెట్టుబడితో 83 ప్రయోగశాలలు, జెఎన్‌టియు-కాకినాడ ఎనిమిది విభాగాలు పరిశోధనా కేంద్రాలుగా గుర్తింపు, సుమారు రూ. 4కోట్ల విలువైన ఆర్అండ్‌డి ప్రాజెక్టులు, విజయనగరం మునిసిపాలిటీకి థర్డ్-పార్టీ క్వాలిటీ ఆడిటర్ సివిల్ విభాగం కన్సల్టెన్సీ అందిస్తోంది. ప్రభుత్వంతో గ్రీన్ క్యాంపస్ అవార్డు, భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఉన్నత జిల్లా ఛాంపియన్ సర్టిఫికేట్ ఇంకా మరెన్నో విజయాలను, గుర్తింపులను కళాశాల పొందింది. బాలురు, బాలికలు ఇద్దరికీ ప్రత్యేక హాస్టల్ సౌకర్యాలు ఉన్నాయి, ఇందులో బాలుర కోసం 323 డబుల్ ఆక్యుపెన్సీ గదులు, బాలికల కోసం 150 ట్రిపుల్ గదులు, విశాలమైన చక్కగా అమర్చబడిన డైనింగ్ హాళు,, శుభ్రమైన పరిశుభ్రమైన పర్యావరణ వ్యవస్థతో కూడిన ఆధునిక వంటగది, ప్రతి బ్లాక్ కు లిఫ్ట్, ఆర్ఓ తాగునీటి సౌకర్యం, జిమ్ సదుపాయం, అంతర్గత వైద్య సేవల మద్దతు, సోలార్ వేడి నీటి సౌకర్యం, 24 గంటల భద్రత ఉన్నాయి.

జ్యోతి ఐటిఐలో ఉద్యోగ అవకాశాలు మెండు

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

పార్వతీపురం రాయగడ రోడ్డులో కీర్తిశేషులు కె.బాలకృష్ణ స్థాపించిన జ్యోతి ఐటిఐలో చదివిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని ఆ సంస్థ చైర్మన్ కె.నాగేశ్వరరావు (మురళి) అన్నారు. ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. మరిన్ని వివరాలు ఆయన మాటల్లోనే..

దేశంలో నిరుద్యోగులు పెరుగుతున్న క్రమంలో కేవలం 10వ తరగతి పాస్ అయి జ్యోతి ఐటిఐలో చేరి రెండేళ్లు చదివి, మా నుండి ఏప్రెంటీస్ షిప్ పొందిన విద్యార్థులు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు, రైల్వే, స్టీల్ ప్లాంట్, నేషనల్ డాక్ యార్డ్, లైన్‌మేన్‌లు, ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్‌లో వివిధ ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగ అవకాశాలు పొందడమే కాకుండా ప్రైవేటు కంపెనీలలో ఉద్యోగాలు పొందుతున్నారు. ఈ ఏడాది మా ఇనిస్టిట్యూట్ నుండి 110 మంది విద్యార్థులు కాల్ గెట్ (ఐఎంఒపి) కంపెనీ క్యాంపస్ సెలక్షన్లకు హాజరయ్యారు. వీరిలో 42 మంది విద్యార్థులు సెలెక్ట్ అయి ఉద్యోగ అవకాశాలు పొందడం మేమెంతో సంతోషిస్తున్నాం. ప్రపంచంలో సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగ అవకాశాలు తగ్గుతున్న తరుణంలో లక్షలాది సొమ్ము వెచ్చించి ఇంజనీరింగ్ చదివిన విద్యార్థులు నిరుద్యోగులుగా చిన్న చిన్న పరిశ్రమల్లో ఉద్యోగాలకు వెతుక్కుంటూ వెళ్తున్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులు ఇంజనీరింగ్ చదవలేక కేవలం ప్రభుత్వ స్కాలర్‌షిప్‌లతో మా జ్యోతి ఐటిఐలో ఫిట్టర్, ఎలక్ట్రిషన్‌లలో శిక్షణ పొంది ఉద్యోగాలు పొందడమే కాకుండా కొంతమంది స్వయం ప్రతిపత్తితో చిన్న చిన్న పరిశ్రమలు పెట్టుకొని అభివృద్ధి చెందుతున్నారు. మా ఇనిస్టిట్యూట్‌లో శిక్షణతో పాటు ప్రతిభ పోటీ పరీక్షలైన ఆర్ఆర్‌బి, బిఎస్ఎఫ్, ఆర్మీ, స్టీల్ ప్లాంట్, రైల్వే అసిస్టెంట్ డ్రైవర్లగా, జూనియర్ లైన్మెన్లుగా ఉద్యోగాలు పొందే ప్రతిభ పరీక్షలలో అనుభవజ్ఞులైన సిటిఐ, బీటెక్, డిప్లమా ఇన్‌స్ట్రక్టర్స్ ద్వారా మంచి ఫలితాలు సాధించేలా ప్రత్యేక తరగతుల నిర్వహించి బోధనలు అందిస్తున్నాం. క్రీడా స్ఫూర్తిని కలిగించడానికి ఆటల పోటీలు నిర్వహిస్తూ క్రీడలను ప్రోత్సహిస్తున్నాం. అర్హత కలిగిన ఎస్‌సి, ఎస్‌టి,

బిసి, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు స్కాలర్‌షిప్‌లు, బస్సు పాసులు రైల్వే పాస్ సౌకర్యాన్ని కల్పిస్తున్నాం. ఐటిఐ ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు అప్రెంటిస్ షిప్ కల్పిస్తున్నాం.

కంప్యూటర్ ల్యాబ్‌లో పాఠాలు నేర్చుకుంటున్న విద్యార్థులు

స్థానికంగా పరీక్షా కేంద్రాలు ఉండాలి

జ్యోతి ఐటిఐలో ఎలక్ట్రిషన్ గ్రూప్‌లో ఈ ఏడాది చేరాను. పార్వతీపురం మన్యం జిల్లా అయినప్పటికీ జిల్లా కేంద్రంలో ప్రభుత్వం పబ్లిక్ పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయకుండా దూర ప్రాంతాలకు వెళ్ళవలసి రావడంతో ఇబ్బందులు పడుతున్నాం. పొరపాటున పరీక్షా సమయానికి ఐదు నిమిషాలు ఆలస్యమైనా పరీక్షలు రాయడానికి అనుమతించడం లేదు. దీని వల్ల ఒత్తిడికి లోనై పరీక్షలు సక్రమంగా రాయలేకపోతున్నాం. ప్రభుత్వం పార్వతీపురం మన్యం జిల్లాలో పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి.

- జి దుర్గాప్రసాద్, ఎలక్ట్రీషియన్ గ్రూపు విద్యార్థి.

ఫిట్టర్ శిక్షణ బాగుంది

నేను జ్యోతి ఐటిఐ ఫిట్టర్ గ్రూప్ ప్రథమ సంవత్సరంలో చదువుతున్నాను. ఇక్కడ మా ట్రేడ్‌కి సంబంధించిన అన్ని పరికరాలు ఏర్పాటు చేసి అనుభవజ్ఞులైన ఇన్‌స్ట్రక్టర్స్‌తో శిక్షణ ఇవ్వడం ప్రాక్టికల్ వర్క్‌తో పాటు తీరి బోధించడం బాగుంది. పార్వతీపురం జిల్లా కేంద్రమైనప్పటికీ ప్రభుత్వం పబ్లిక్ పరీక్ష కేంద్రం ఇక్కడ ఏర్పాటు చేయకుండా శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో దూర ప్రాంతాలలో పరీక్ష కేంద్రాల ఏర్పాటు చేయడం వల్ల మేము చాలా ఇబ్బందులు పడుతున్నాం. పార్వతీపురంలోనే పరీక్షలు నిర్వహించాలని కోరుతున్నాం.

- ఎ.పవన్ సాయి, ఐటిఐ ఫిట్టర్ విద్యార్థి



ఎలక్ట్రికల్ ల్యాబ్‌లో పాఠాలు నేర్చుకుంటున్న విద్యార్థులు

ఫిట్టర్ ల్యాబ్‌లో పాఠాలు నేర్చుకుంటున్న విద్యార్థులు

ఉపాధి చట్టం నిర్వీర్యమైతే

జిల్లా మనుగడ ప్రశ్నార్థకమే

కోరిన వెంటనే పని - స్వల్పంగానైనా తగ్గిన వలసలు

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

జిల్లా వార్షిక ఆదాయంలో ఆఖరి స్థానం. తలసరి ఆదాయమూ అత్యల్పమే. అక్షరాస్యతలో వెనుకబాటు. వీటన్నింటికీ పాలకుల నిర్లక్ష్యమే కారణం. పుష్కలమైన సాగునీటి వనరులు ఉన్నా, అవసరానికి తగట్టు వర్షపాతం నమోదవుతున్నా వాటిని ఒడిసిపట్టి సాగునీటి అవసరాలు తీర్చేందుకు పాలకులు చొరవ, ముందుచూపు లేకపోయింది. దీంతో, జిల్లాలో ఎంతో సారవంతమైన భూములు ఉన్నా వాటిని సాగుచేసేందుకు అవకాశం లేకపోతోంది. ఇటువంటి పరిస్థితుల్లో 2005లో అమల్లోకి వచ్చిన మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం జిల్లా పాలిట ఓ వరమే. ఔను...! మిగిలిన జిల్లాల సంగతి కాస్త పక్కనబెడితే విజయనగరం ఉమ్మడి జిల్లాకు ఈ పథకం మాత్రం బృహత్తర కార్యక్రమమే. కొన్ని దశాబ్ధాల కాలానికి ముందుకెళ్తే ఉమ్మడి రాష్ట్రంలో సైతం ఉమ్మడి విజయనగరం జిల్లాలో అత్యధిక వలస కూలీలు ఉండేవారు. కనీస అవసరాలు తీర్చుకోలేని పేదలెందరో. పాలేర్లుగా ఎక్కువగానే తారసపడుతుండేవారు. ఇటువంటి పరిస్థితుల్లో 2005లో కమ్యూనిస్టుల మద్ధతుతో వచ్చిన యుపిఎ-1 ప్రభుత్వం కనీస ఉమ్మడి కార్యక్రమంలో భాగంగా జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చింది. ఈ చట్టం ద్వారా ఏటా వంద రోజుల పని గ్యారెంటీ చేశారు. పని కోరుకునేందుకు జాబ్‌కార్డులు జారీచేశారు. కోరిన వెంటనే పని కల్పించాలని, సకాలంలో పని కల్పించకపోతే నష్టపరిహారం కూడా చెల్లించాలని ఈ చట్టంలో పేర్కొన్నారు. పొట్ట కూటి కోసం ఊరుకాని ఊళ్లు వలసపోయే కుటుంబాలవారికి ఇది ఎంతో ఆసరాగా నిలిచింది. అంత వరకు ముసలి తల్లిదండ్రులను, చదువు కుంటున్న పిల్లలను వదిలి వలసపోయే భార్యా భర్తలకు కొంతలో కొంతయినా గ్రామంలోనే ఇంటిళ్లపాది కలిసివుండే అవకాశం లభించింది. స్థానికంగానే వంద రోజులు పని గ్యారెంటీ దొరుకుంతుండడంతో గతంతో పోలిస్తే వలసలు తగ్గాయి. సేద్యానికి ప్రభుత్వం ఇచ్చే సాయం సరిపోకపోయినా, పంటలు పెద్దగా కలిసి రాకపోయినా, పండిన పంటలకు పెద్దగా గిట్టుబాటు ధర పలకపోయినా, పెరిగిన ధరల ప్రవాహంలో కొట్టుకుపోయినా ఏడాదిలో వంద రోజుల పని గ్యారెంటీ కావడంతో జిల్లాలో మెజార్టీ ప్రజానీకానికి ఉపాధి చట్టం ఎంతో భరోసా ఇచ్చింది.

ప్రస్తుతం విజయనగరం జిల్లాలో 3.51లక్షలు, పార్వతీపురం మన్యం జిల్లాలో 1.68లక్షల చొప్పున మొత్తం ఈ రెండు జిల్లాల్లో 4.19లక్షల జాబ్‌కార్డులు ఉన్నాయి. వీరంతా పని దినాలను పూర్తిస్థాయిలో ఉపయోగించు కుంటున్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో ఒక్క విజయనగరం జిల్లాలోనే సుమారు రూ.300కోట్ల మేర కూలీలకు సమకూరింది. అటు పార్వతీపురం మన్యం జిల్లాలోనూ ఇదే స్థాయిలో డబ్బులు చేతికందాయి. ఇందువల్లే

గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కొంతలో కొంతైనా కళకళాడుతోందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. అంతెందుకు 2020 నుంచి 2021 వరకు సుమారు రెండేళ్లపాటు కరోనా వల్ల విధించిన లాక్‌డౌన్ వల్ల దేశమంతా అతలా కుతలమైనా గ్రామాల్లోని ఉపాధి కూలీలు మాత్రం భద్రంగా బతికేశారు. ఇలా ఈ పథకాన్ని ఉపయోగించడంలో విజయనగరం ఉమ్మడి జిల్లా దేశానికే ఆదర్శంగా నిలిచింది. అందుకే ఇక్కడి జిల్లా కలెక్టర్లకు గవర్నర్‌తో ప్రసంశలు, జాతీయ ఎన్నో అవార్డులు, రివార్డులు సైతం లభించాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఉపాధి చట్టాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాల్సిన కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు శత విధాలా ప్రయత్నం చేస్తోంది. ముఖ్యంగా రెండోసారి అధికారంలోకి వచ్చాక ఉపాధి చట్టానికి వందల రూ.కోట్లు నిధులు కోత విధిస్తోంది. గత ఏడాదితో పోలిస్తే ఉపాధి పనులకు నిధుల కేటాయింపు ఈ ఏడాది రూ.73వేల కోట్లకు కుదించింది. ఈ ప్రభావం దేశవ్యాప్తంగా అన్ని జిల్లాలతో పాటే విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలపైనా పడుతుంది. దీని నుంచి దృష్టి మళ్లించేందుకు గత ఏడాది నుంచీ యాప్ ఆధారిత హాజరు అమల్లోకి తీసుకొచ్చింది. రెండు పూటలా పని తప్పనిసరి చేసింది. దీంతో, శ్రమకు తగ్గ ఫలితం దక్కడం లేదు. విజయనగరం జిల్లాలో 2021-22లో ఒక్కపూట పనిచేస్తే కార్మికుడి వేతనం రూ.250 నుంచి రూ.257 అందగా, 2022-23లో రెండు పూటల పనిచేసినా రూ.200కు మించలేదు. పార్వతీపురం మన్యం జిల్లాలోనూ కూలిరేటు కాస్త అటు ఇటు అయినా వ్యత్యాసం దాదాపు ఇంతే. ఈ రెండు జిల్లాల్లోనూ మునుపెన్నడూ లేనంతగా వేతన బకాయిలు కూడా ఉన్నాయి. వేసవి అలవెన్సులను పూర్తిగా రద్దుచేశారు. పని ప్రదేశాల్లో నీరు, నీడ కల్పించేందుకు చట్టంలో స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ వాటిని అమలు చేయడం లేదు. పనిలో ఉపయోగించే పార, గుణపాం, తట్టలు, గమేలాలు వంటి పనిముట్లకు గతం మాదిరిగా మెయింటెనెన్స్ ఛార్జీలను ఇవ్వడం లేదు. ఉపాధి కూలీలను ఇలా ఇబ్బంది పెట్టడం ద్వారా పని కోరుకునేవారి సంఖ్యను తగ్గించి, సంఖ్య తగ్గింపును బూచిగా చూపించి ఉపాధి చట్టాన్ని పూర్తిగా దూరం చేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుంది. కేంద్రం తెచ్చిన నిబంధనల వల్ల కండరాలు కరిగిపోతున్నా అందుకు తగ్గ ఫలితం దగ్గడం లేదు. ఇదే పరిస్థితి కొనసాగితే జిల్లాలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉంటుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మళ్లీ వలసలు పోవాల్సిన దుర్భిక్ష పరిస్థితులు ఎదురౌతాయని కూడా తల్లడిల్లుతున్నారు. ఈ నేపథ్యంలో కూలీలంతా కేంద్రం కుట్రలపై ఐక్యంగా పోరాడడమే శరణ్యంగా మారింది.

కార్మికుల ఆరోగ్య సంజీవిని ఇఎస్ఐ

- అందుబాటులో 9 రకాల వైద్య సేవలు
- వెంటాడుతున్న మందుల కొరత

ప్రజాశక్తి- విజయనగరం టౌన్

జిల్లాలో కార్మికులకు ఆరోగ్య సంజీవినిగా జిల్లా కేంద్రంలోని ఇఎస్ఐ ఆసుపత్రి నిలిచింది. జిల్లాలో వివిధ పరిశ్రమల్లో పని చేసే కార్మికులకు వైద్యసేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన ఇఎస్ఐ ఆసుపత్రి కార్మికులకు వరంగా ఉంది. కార్మికుల ఆరోగ్యాలను కాపడుకోవాల్సిన బాధ్యత పరిశ్రమల యజమానులపై ఉంది. అందుకోసం కార్మికులు వేతనాల నుంచి నెలవారీ కోత పెట్టి ఇఎస్ఐ ఖాతాల్లో వేస్తారు. తద్వారా వైద్యసేవలు కార్మికులకు అందిస్తున్నారు.

ఇఎస్ఐ ఆసుపత్రి ద్వారా కార్మికులకు 9 రకాల సేవలు అందిస్తున్నారు. వాటిలో ప్రధానంగా జనరల్ సర్జన్, ఆర్థోపెడిక్, గైనకాలజి, జనరల్ మెడిసిన్, ఎనస్తేషియా, ఇఎన్‌టి, పేథాలజి, రేడియాలజీ వంటి సేవలు అందిస్తున్నారు. సుమారుగా 99 శాతం ఈ సేవలు ద్వారా మెరుగ్గైన వైద్యం అందుతుంది. ఆపరేషన్ చేయాల్సిన పరిస్థితిలో విశాఖ పట్నం పంపిస్తున్నారు.

23 వేల మందికి ఉపయోగం

జిల్లాలో గరివిడి, నెల్లిమర్ల, పైడిభీమవరం, బొబ్బిలి తదితర ప్రాంతాల్లోని పరిశ్రమలతో పాటు ప్రైవేటు సంస్థల్లో పనిచేస్తున్న సుమారు 23వేల మంది కార్మికులకు ఆరోగ్య సేవలు ఇఎస్ఐ ద్వారా అందుతున్నాయి. ఇఎస్ఐ ఆసుపత్రిలో ఆల్ట్రా స్కానింగ్ పరీక్షలు అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటు అన్ని రకాల రక్త పరీక్షలు, ఎక్స్‌రే అందుబాటులో ఉన్నాయి.

అందుబాటులో 10 మంది వైద్యులు

ఇఎస్ఐ ఆసుపత్రిలో కార్మికులకు వైద్య సేవలందించేందుకు 10 మంది వైద్యులు అందుబాటులో ఉన్నారు. వీరితో పాటు ఇద్దరు స్టాఫ్ నర్సులు, ఫార్మాసిస్ట్ ఒకరు, ల్యాబ్ టెక్నీషియన్‌లు ఇద్దరు ఉన్నారు. కింది స్థాయి సిబ్బంది నైట్ వాచ్‌మేన్, ఆసుపత్రిని శుభ్రం చేసే సిబ్బంది పోస్టులు భర్తీ చేయాల్సి ఉంది. సరిపడా సిబ్బంది ఉండటం వల్ల రోజుకి 60 వరకు ఒపి అవుతుంది.

వెంటాడుతున్న మందుల కొరత

ఆస్పత్రిలో కార్మికులకు వైద్య సేవలు అందించేందుకు అవసరమైనంత మంది వైద్యులు ఉన్నప్పటికీ మందులు లేకపోవడంతో రోగులు ఇబ్బంది పడుతున్నారు. జ్వరానికి మినహా బిపి , సుగర్ వంటి వాటికి కూడా మందుల కోసం అర్బన్ హెల్త్ సెంటర్లపై ఆధారపడడం గమనార్హం. మందులకు కేంద్ర ప్రభుత్వం సరిపడనన్ని నిధులు కేటాయించక పోవడం వల్లే ఈ దుస్థితి నెలకొంది.

అదనపు భవనాలు అవసరం

ఇఎస్ఐ ఆసుపత్రికి అదనపు భవనాలు అవసరం ఉంది. పాత భవనాలు కావడం వల్ల సరిపడా గదులు చాలడం లేదు. దీంతో ఇరుకు గదుల్లో ఉండాల్సి వస్తుంది. ఇప్పటికే మెడికల్ కాలేజీ పక్కనే వంద పడకలతో కొత్త భవనం నిర్మాణం జరుగుతోంది అది పూర్తయితే కార్మికులకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందనున్నాయి.

మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం

కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నాం. ప్రతిరోజు 60 మందికి తగ్గకుండా ఒపి అవుతుంది. కార్మికులకు ఎటువంటి ఆరోగ్య సమస్యలున్నా సిబ్బంది అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారు. కింది స్థాయి సిబ్బంది పోస్టులు భర్తీ చేయాల్సి ఉంది.

- డాక్టర్ కృష్ణ కిశోర్, ఇఎస్ఐ ఆస్పత్రి సూపరింటెండెంట్

ఆస్పత్రిలో అత్యాధునిక పరికరాలతో ఉన్న ల్యాబ్, ఎక్స్‌రే ప్లాంట్


NAAC B+ ACCREDITED WITH GRADE
SITAM
SATYA INSTITUTE OF TECHNOLOGY AND MANAGEMENT
ACCREDITED BY NAAC, RECOGNISED UNDER 2(F) AND 12 (B) OF UGC
APPROVED BY AICTE, NEW DELHI,
{ PERMANENTLY AFFILIATED TO JNTU-GV, RECOGNISED BY SBTET, GOVERNMENT OF A.P}
INSTITUTION'S INNOVATION COUNCIL
- Dr.Botcha Jhansi Lakshmi
Secretary & Correspondent - Satya Group
Former - Member of Parliament
Not just Education,
Preparing you for life...
B.TECH
(CSE/MECH/CIVIL/EEE/ECE)
B.TECH
ARTIFICIAL INTELLIGENCE & DATA SCIENCE (AI & DS)
M.TECH
(Computer Science Engineering)
BBA
(Bachelor of Business Administration.)
MBA
(Master of Business Administration.)
DIPLOMA
COMPUTER SCIENCE (VCS)
MOBILE COMMUNICATION (VMC)
AUTOMOBILE SERVICING (VAS)
ELECTRICAL APPLIANCES MAINTENANCE & REPAIRING (VER)
COLLEGE CODE SGVP
NEAR RTO OFFICE, GAJULAREGA, VIZIANAGARAM - 535003, ANDHRA PRADESH
96767 88811, 92902 51491
FOLLOW US
www.sitam.co.in


ప్రజాశక్తి 43TH Anniversary
With Best Compliments From
ABHYAS
SCHOOL
A Centre for Excellence
ABHYAS SCHOOL
JOIN YOUR CHILD AND EXPERIENCE THE CHANGE.
Victory Ventures, Opp. S.D.S College,
Main Road, Garividi, Vizianagaram Dist. - 535101
Contact for more information 91339 52222, 91339 72222, 95426 52222

ప్రజాశక్తి
www.prajasakti.com

ప్రాథమిక పాఠశాల పరిశీలన

వేపాడ : మండలంలోని కొండ గంగుబూడి పంచాయితీ పరిధిలోగల బంగారయ్య పేట ప్రాథమిక పాఠశాలను ఎంఇఒ పి. బాల భాస్కరరావు మంగళవారం పరిశీలించారు. పాఠశాల శిధిలావస్థకు చేరడం వల్ల వర్షం వస్తే భవనం స్లాబ్ నాని ఊడిపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతోందోనని పిల్లలు భయపడుతు న్నారన్నారు. పాఠశాల భవనం మరమ్మతులు చేయడానికి ఎంపిడిఒకు దరఖాస్తు చేయాలని పాఠశాల ఉపాధ్యాయునికి ఎంఇఒ సూచించారు. పాఠశాల నుంచి ఎంపిడిఒకు ఫిర్యాదు అందిన తరువాత తాను ఎంపిడిఒతో మాట్లాడి రిపేరు చేయడానికి నిధులు మంజూరు చేసేలా కృషి చేస్తామన్నారు. ఈ పరిశీలనలో స్కూల్ చైర్మన్, సిఆర్పి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కొత్త పింఛన్లు ఇక లేనట్టేనా?

వేపాడ : మండలంలో సామాజిక పింఛన్లు మంజూరు అవుతాయని ఎదురు చూసిన వారి ఆశలు అడియాశలయ్యాయి. సామాజిక పింఛన్ల కోసం దరఖాస్తులు పెట్టుకుని నెలలు గడుస్తున్నా ఇంకా నూతన పింఛన్లు మంజూరు కాకపోవడంతో వృద్ధులు, వికలాంగులు ఆందోళన చెందుతున్నారు. వాస్తవానికి జూలైలో వస్తాయని ఆశపడ్డ వారికి ఆగస్టులో కూడా రాకపోవడంతో నిరాశ చెందుతున్నారు. ఇప్పటికై పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పింఛన్లు మంజూరు చేయాలని పలువురు కోరుతున్నారు.

తల్లి పాలతో ఆరోగ్యం

బొబ్బిలి: తల్లి పాలతో పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ పిఒ జె.విజయలక్ష్మి అన్నారు. పట్టణంలోని 26వ వార్డులో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించి తల్లి పాలు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి పాలతో ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చునన్నారు. బిడ్డకు జన్మనిచ్చిన వెంటనే తల్లి పాలు ఇవ్వాలన్నారు. ముర్రుపాలుతో వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవచ్చునని చెప్పారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ బాలమణి, కౌన్సిలర్ ఒమ్మి లక్ష్మి, ఎంఎస్‌కెలు ప్రియాంక, శ్రీనివాసరావు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి హయాంలోనే చీపురుపల్లి అభివృద్ధి

గరివిడి : చీపురుపల్లి నియోజకవర్గం అభివృద్ధి ఎవరి హయాంలో జరిగిందో ప్రజలందరికీ బాగా తెలుసునని టిడిపి నియోజకవర్గ నాయకులు పైల బలరాం, దన్నాన రామ చంద్రుడు, తాడ్డే సన్యాసి నాయుడు, సారేపాక సురేష్ అన్నారు. మాజీ మంత్రి కిమిడి మృణాళిని కృషితో అనేక ప్రాజెక్టులు మంజూరయ్యాయని గుర్తు చేశారు. తమ కృషిని వైసిపి వారి గొప్పతనంగా పేర్కొనడం సిగ్గు చేటన్నారు. మంగళవారం చీపురుపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధిపై వైకాపా నాయకులు చేసిన సవాల్‌కు స్పందించారు. చర్చకు ఎక్కడ్కైనా, ఎప్పుడ్కైనా తాము సిద్ధమేనని, ప్రజల సమక్షంలోనే తేల్చుకుందామని స్పష్టం చేశారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కిమిడి నాగార్జున ఎదుగదలను చూసి ఓర్వలేకే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు సారిక మోహన్, మీసాల నవీన్, గవిడి నాగరాజు, రౌతు నారాయణ రావు, ఆరతి సాహూ, సబ్బి సోనియా, వెంపడాపు లక్ష్మనాయుడు, గంట్యాడ సత్యనారాయణ, బుంగ మహేష్, చల్లా శ్రీరాము, లెంక లక్ష్మణరావు, ఇల్లాపు ఆదిబాబు, రౌతు షణ్ముఖరావు, రేవల్ల మల్లేష్, అంబళ్ల ఆదినారాయణ, పిన్నింటి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్‌కు సత్కారం

గరివిడి: గరివిడి ఎల్ఐసి కార్యాలయంలో సీనియర్ బ్రాంచ్ మేనేజర్‌గా విధులు నిర్వహించి, ఉద్యోగ విరమణ చేసిన గన్నవరపు శ్రీనివాస్ దంపతులను ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు, ఏజెంట్ అసోసియేషన్ ప్రతినిధులు, ఘనంగా వీడ్కోలు సత్కారాన్ని అందించారు. గరివిడి బ్రాంచ్ కార్యాలయం ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ దంపతులను దుస్సాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలు ఆయన సేవలను కొనియాడారు. ఎల్ఐసి విభాగంలో వివిధ హోదాల్లో పనిచేసిన గన్నవరపు శ్రీనివాస్, పనిచేసిన అన్ని కార్యాలయాల్లోనూ తనదైన ముద్ర వేసుకొని, ఎందరో అభిమానులను, ఆత్మీయులను సంపాదించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు, ఏజెంట్ అసోసియేషన్ ప్రతినిధులు, పలు బ్రాంచ్‌ల ఇన్సూరెన్స్ ఉద్యోగులు, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

కొత్త బియ్యం కార్డులు పంపిణీ

మెరక ముడిదాం: మండలంలోని గర్భాం సచివాలయం -1 పరిధిలో 21 మందికి నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశామని వైసిపి మండల నాయకులు తాడ్డి వేణుగోపాలరావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం లబ్ధిదారులకు ఆయన చేతులు మీదుగా కార్డులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతేడాది డిసెంబరు నుంచి ఈ ఏడాది జూన్ మధ్య నూతన రేషన్ కార్డు కోసం దరఖాస్తులు చేసుకున్న వారిని గుర్తించి పంపిణీ చేశామన్నారు. ప్రభుత్వం పేద ప్రజల కోసం పనిచేస్తుందని ఆయన తెలిపారు.

ప్రాథమిక దశలోనే కేన్సర్ నయం

మెరక ముడిదాం: సకాలంలో గుర్తిస్తే ప్రాథమిక దశలోనే కేన్సర్‌ను నయం చేయవచ్చునని కేన్సర్ వ్యాధి నిపుణులు డాక్టర్ నవ్య అన్నారు. మండలంలోని సోమలింగాపురంలో ఆర్ఎంపి వైద్యుల అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు రామ్మూర్తిరాజు ఆధ్వర్యంలో మంగళవారం కేన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాన్సర్ వ్యాధులు పై ప్రాథమిక దశలోనే అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు దగ్గరగా ఉండి ప్రజలకు వైద్య సేవలు అందించే వారు స్థానిక ఆర్ఎంపిలు మాత్రమేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి అసోసియేషన్ వ్యవస్థపాక అధ్యక్షులు జంగం జోషి, జోనల్ ఉపాధ్యక్షులు అట్టాడ త్రినాథరావు, జిల్లా అధ్యక్షులు చిరంజీవి, కార్యదర్శి కోట్ల పైడిరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు దివాకర్, ఝాన్సీ, భవాని, సహాయ కార్య దర్శి బి గౌరి నాయుడు పాల్గొన్నారు.

సామాజిక కార్యక్రమాల్లో ముందుండాలి

బొబ్బిలి: సామాజిక కార్యక్రమాలలో యువత ముందుండాలని రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు జెసి రాజు, వి.శ్రీహరి కోరారు. గాయత్రి డిగ్రీ కళాశాలలో మంగళవారం రోటారక్ట ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత సామాజిక కార్యక్రమాలలో ముందుండాలని కోరారు. అంతర్జాతీయ సేవా సంస్థ రోటారక్టులో సేవా చేసేందుకు 18 నుంచి 30ఏళ్ల లోపు యువతకు అవకాశం ఉందన్నారు. రోటారక్టులో యువత చేరాలని కోరారు. కళాశాల కరస్పాండెంట్ టి.కృష్ణమూర్తి మాట్లాడుతూ రోటారక్టులో యువత చేరి సామాజిక సేవ చేయాలన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ రీజనల్ చైర్ కె. చంద్రకిషోర్, విద్యార్థులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే చర్యలు

బొబ్బిలి: బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు హెచ్చరించారు. ఇందిరమ్మ కాలనీలో జరుగుతున్న పారిశుధ్యం పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లు, కాలువలు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా పారిశుధ్య కార్మికులకు అందించాలని కోరారు. షాపు వద్ద వ్యాపారి చెత్త కాల్చడాన్ని పరిశీలించిన కమిషనర్ వ్యాపారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెత్త కాల్చకుండా పారిశుధ్య కార్మికులకు అందించాలని కోరారు. చెత్త కాల్చిన వ్యాపారికి జరిమానా విధించాలని శానిటేషన్ సిబ్బందికి ఆదేశించారు. ఆయనతో మున్సిపల్ డిఇ రవికుమార్, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

కమిషన్ చైర్మన్‌గా మల్లేశ్వరరావు

విజయనగరం టౌన్: రాష్ట్ర మానవ హక్కుల వర్కింగ్ కమిషన్ చైర్మన్ గా వడ్డాది మల్లేశ్వరరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజలు సమస్యలు, ప్రధానంగా విద్యార్థులకు ఎటువంటి సమస్యలు ఉన్నా వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు ఏ ఇబ్బందులూ ఉన్నా 9505977011 నెంబర్‌కు ఫోన్‌చేసి చెప్పాలని ఆయన కోరారు.

6న భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభ

విజయనగరం టౌన్: ఈనెల 6న భవన నిర్మాణ కార్మికుల మండల మహాసభ నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి బి.రమణ తెలిపారు. మంగళవారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులు జగనన్న పథకాలకు దారి మళ్లిస్తోందన్నారు. మరణించిన భవన నిర్మాణ కార్మికులు కుటుంబాలకు ఎటువంటి పరిహారం ఇవ్వడం లేదన్నారు. గత ప్రభుత్వం రద్దు చేసిన పథకాలను అమలు చేస్తామని చెప్పిన జగన్మోహన్‌రెడ్డి నాలుగేళ్లయినా పట్టించుకోవడం లేదన్నారు. ఇసుక అందుబాటులో లేకపోవడం, సిమెంట్, ఐరెన్ దరలు పెరిగి పోవడం వలన భవన నిర్మాణాలు ఆగిపోయి కార్మికులు ఉపాధికి దూరవమతున్నారని అన్నారు. భవన నిర్మాణానికి అవసరమైన సామాగ్రి ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారానికి, భవిషత్తు కార్యక్రమాల రూపకల్పనకు మండల స్థాయిలో మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో పెయింటర్ సంఘం జిల్లా అధ్యక్షుడు కంది త్రినాథరావు, రాజు, ఎర్రిబాబు, సన్యాసిరావు పాల్గొన్నారు.

30 ఏళ్లుగా అద్దె కొంపలోనే..

- వసతి గృహ విద్యార్థులకు కష్టాలు
- పాడుబడిన భవనంలోనే నివాసం
- 16కు పడిపోయిన విద్యార్థుల సంఖ్య

ప్రజాశక్తి- డెంకాడ

ప్రభుత్వాలు మారినప్పుడల్లా విద్యాభివృద్ధికి కృషి చేస్తాం, విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తాం అని ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు చెబుతుంటారు. కానీ మండలంలోని పెద్ద తాడివాడ గ్రామంలో ఉన్న బిసి హాస్టల్ గురించి ఏ ఒక్క ప్రజా ప్రతినిధి గాని అధికారి కానీ పట్టించుకున్న దాఖలాలు లేవు. ఈ మండలంలో బీసీ హాస్టల్ ఏర్పడి సుమారు 30 ఏళ్ల అవుతున్నప్పటికీ సొంత భవనానికి నోచుకోలేదు. భోగాపురం, పూసపాటిరేగ, డెంకాడ మండలాలకు ఏకైక బీసీ హాస్టల్ ఇది. ఇక్కడ మొదట్లో హాస్టల్ ప్రారంభించినపుడు 125 నుంచి 200 మంది వరకు విద్యార్థులు ఈ హాస్టల్లో ఉండేవారు. ఈ వసతి గృహంలో చదువుకునేందుకు సీట్ల కోసం తల్లిదం డ్రులు అధికారులు, ప్రజాప్రతినిధులు చుట్టూ తిరిగిన సంద ర్భాలున్నాయి. అంత డిమాండ్ ఉన్న వసతిగృహాన్ని ఒక్కసారిగా నిర్వీర్యం చేసేశారు. వసతి గృహాన్ని అద్దె కొంపలో నడపడంతో పాటు

శిధిలావస్థకు చేరిన మరుగుదొడ్లు

సౌకర్యాలు లేకపోవడం, పాఠశాలకు కిలోమీటర్ దూరం ఉండడం, విజయనగరం నాతవలస రోడ్డును వసతిగృహం ఆనుకుని ఉండటం, రోడ్డు దాటేటప్పుడు నిత్యం ప్రమాదాల జరగడం ఎంతో మంది విద్యార్థులు గాయాల అవడంతో చాలా మంది ఈ వసతి గృహంలో చేరేందుకు వెనుకడుగు వేస్తున్నారు. దీంతో ప్రస్తుతం కేవలం 16 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు. చలికాలంలో ఇరుకు గదుల్లో ఇబ్బందులు పడడం, మరుగుదొడ్లు లేకపోవడం, భవనం పాతదైపోవ డంతో జాయిన్ అవ్వడానికి ముందుకు రావడం లేదు. ఈ 30 సంవత్సరాల్లో ఒకే భవనంలో ఉండడంతో ఆ భవనం శిథిలావస్థకు చేరుకుంది. భవనాన్ని బాగుచేయడానికి యజమాని ముందుకు రావడం లేదు. భవనాన్ని ఖాళీ చేసి తనకు అప్పగించాలని పలుమార్లు ఆ యజమాని కోరినా ఫలితం లేకపోయింది. దీంతో బాగు చేయించకుండా ఉంచితే వాళ్లే ఖాళీ చేయించేస్తారని ఆయన బాగు చేయ కుండా వదిలేసినట్లు తెలిస్తోంది. రోజు రోజుకూ ఇక్కడ చేరుతున్న వారి సంఖ్య తగ్గిపోవడం, సౌకర్యాలు లేకపోవ డంతో ఈ వసతి గృహాన్ని మూసివేస్తారేమోనని పలువురు విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి ఇక్కడ కొత్తగా వసతి గృహం నిర్మించడానికి స్థలం కేటాయించడంతో పాటు భవన నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.

నీటిలో దిగి నిరసన తెలుపుతున్న జెఎసి నాయకులు

సంక్షేమ హాస్టళ్లు నిర్వీర్యం

ప్రజాశక్తి- బొబ్బిలి

బిసి సంక్షేమ వసతి గృహాలను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఆంధ్రప్రదేశ్ విద్యార్థి జెఎసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయికిరణ్ యాదవ్ అన్నారు. స్థానిక ఆరోగ్య ప్రాంగణం సమీపంలో కోటి చెరువు వద్ద ఆంధ్రప్రదేశ్ విద్యార్థి జెఎసి ఆధ్వర్యంలో మంగళవారం జల దీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బీసీ బాలుల హై స్కూల్ హాస్టల్‌లను పూర్తిగా ఈ సంవత్సరం మూసివేశారన్నారు. బిసి బాలికల స్కూల్ హాస్టల్‌లో మౌలిక సదుపాయాలు లేక 20 కన్నా తక్కువగా విద్యార్థులు ఉండడం వల్ల దాన్ని మూసి వేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. బిసి బాలికల కళాశాల వసతి గృహంలో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. బీసీ బాలుల కళాశాల వసతి గృహాన్ని ఇక్కడ నుండి 6 కిలోమీటర్ల దూరంలో ఉన్న కోమటపల్లికి మార్చడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. నాలుగు నెలలుగా మెస్ బిల్లులు కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయకపోవడం వల్ల ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కే అనిల్, బొబ్బిలి డివిజన్ అధ్యక్షులు బి నాయుడు, పట్టణ అధ్యక్షుడు శ్యామ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుంతలు పూడ్చివేత

ప్రజాశక్తి - వంగర

మండలంలోని కొప్పర వలస, ఋషింగి గ్రామాల మధ్య ఉన్న మట్టి రోడ్డు గుంతలు ఏర్పడడంతో వాహన చోదుకులు ఇబ్బంది పడేవారు, ఈ విషయాన్ని తెలుసుకొని కొప్పరవలస గ్రామానికి చెందిన జనసేన నాయకులు సాదేం రమేష్, యోగేంద్ర ఆధ్వర్యంలో యువకులు మంగళవారం గుంతలను మట్టితో పూడ్చి వేయడంతో పలువురు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీకి చెందిన యువకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ఆర్థికాభివృద్ధి

ప్రజాశక్తి - బొబ్బిలిరూరల్

వైసిపి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలతో పేద ప్రజలు ఆర్థికాభివృద్ధి చెందుతున్నారని ఎమ్మెల్యే ఎస్‌విసిహెచ్ అప్పలనాయుడు అన్నారు. మంగళవారం కొండ దేవుపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నాలుగేళ్ళ పాలనలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలుతో పేద ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందారన్నారు. ఇంటింటికి తిరిగి నాలుగేళ్లలో ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధి తెలియజేస్తూ బుక్ లెట్లు పంపిణీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ద్వారా ప్రజలు పొందిన లబ్ధిని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శంబంగి లక్ష్మీ, వేణుగోపాలనాయుడు, జెడ్‌పిటిసి సంకిలి శాంతకుమారి, ముత్తయ్య వలస సర్పంచ్ పిల్లా వసుందర, ఉప తహశీల్దార్ గౌరీశంకర్, డిసిఎంఎస్ డైరెక్టర్ వంగపండు శ్రీరాములు నాయుడు, జెసిఎస్ కన్వీనర్ తమ్మిరెడ్డి దామోదర్, వైసిపి నాయకులు కొల్లి సింహాచలం, రంభ రంగ, కోడి సింహాచలం, చింతల సూర్యనారాయణ, అధికారులు,

వేపాడ: బ్రోచర్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

నెల్లిమర్ల : వైసిపి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతమైందని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు తెలిపారు. మంగళవారం దన్నానపేటలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సమావేశంలో మాట్లడుతూ అర్హులైన వారికి సంక్షేమ పథకాలతో పాటు వారికి అవసరమైన ధ్రువ పత్రాలు అందించడానికి జగనన్న సురక్ష కార్యక్రమం ఉపయోగ పడిందన్నారు. ఈ కార్యక్రమంలో సురక్ష పరిశీలకులు అందవరపు సూరిబాబు, ఎంపిపి అంబళ్ళ సుధారాణి, డిసిసిబి వైస్ ఛైర్మన్ చన మల్ల వెంకట రమణ, జెడ్‌పిటిసి గదల సన్యాసి నాయుడు, నాయకులు తర్లాడ దుర్గా రావు తదితరులు పాల్గొన్నారు.

వేపాడ: మండలంలోని జాకేరు సచివాలయం పరిధిలో గల గుడివాడ గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై ఆరా తీశారు. అర్హత ఉండి పథకాలు అందకపోతే సచివాలయానికి వెళ్లి దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి డి సత్యవం తుడు, జిల్లా జోనల్ వైసిపి ఇంచార్జి ఎం సత్యనారాయణ, నెట్ కేఫ్ డైరెక్టర్ సిహెచ్ పద్మ, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు, వైస్ ఎంపిపి అడపా ఈశ్వరరావు, వైసిపి మండల అధ్యక్షులు ఎం జగన్నాథం, మండల యువజన సంఘం అధ్యక్షుడు ఉగ్గిన శ్రీను, గ్రామ సర్పంచ్ మిడతానా గోపాలస్వామి, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల నమోదుకు సహకరించాలి

ప్రజాశక్తి - నెల్లిమర్ల

కొత్త ఓటర్ల నమోదు, జాబితా సవరణలో రాజకీయ పార్టీలు సహకరించాలని రిటర్నింగ్ అధికారి ఎం.నూకరాజు కోరారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఓటర్ల నమోదు, సవరణల పై రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్‌ల వారీగా కొత్త ఓటర్ల నమోదు, మృతి చెందిన, వలస పోయిన వారు, డోర్ నెంబర్ తేడాలుంటే వెంటనే బిఎల్ఒలకు తెలియ పర్చి సవరణ చేయాలన్నారు. దీనిపై టిడిపి పార్లమెంటు అధికార ప్రతినిధి గేదెల రాజారావు మాట్లాడుతూ ఓటర్ల నమోదు, సవరణలపై సచివాలయం సిబ్బందికి అవగాహన లేక పోవడం వల్ల నమోదు, సవరణలు జాప్యం జరుగుతుందని తెలిపారు. కాగా ఆగస్టులో ఓటర్ల నమోదు, జాబితా సవరణల జరగాల్సి వుండగా ఇంతవరకు కొన్ని బూత్‌ల్లో ప్రారంభం కాలేదన్నారు. రెవెన్యూ సిబ్బంది సహకారంతో నమోదు జాబితా సవరణల ప్రక్రియ చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో తహశీల్దారు డి. శైలజ, టిడిపి పట్టణ అధ్యక్షులు బైరెడ్డి లీలావతి, ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, మండల తెలుగు యువత అధ్యక్షులు నల్లం శ్రీని వాసరావు పాల్గొన్నారు.

రేగిడి: మండలంలోని ఆర్.ఆమదాలవలస గ్రామంలో 65,66 పోలింగ్ కేంద్రంలో ఉన్న ఓటర్ జాబితా ప్రాప్తికి ఎలక్షన్ రిటర్నింగ్ అధికారిణి పద్మలత మంగళవారం పరిశీలించారు. ఇంటింటికి వెళ్లి ఓటర్‌ను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంటిలో ఎంతమంది ఓటర్లు ఉన్నారు. ఒకే పోలింగ్ కేంద్రంలోనే ఓట్లు

వివిధ పార్టీల నాయకులతో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి నూకరాజు

ఉన్నయా.. అనే విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఓటర్ జాబితాలో తప్పులు, ఒప్పులు ఉంటే తక్షణమే బిఎల్వోలు తెలియజేయాలన్నారు. మృతి చెందిన ఓటరును తొలగించాలని, వలస కూలీలను గుర్తించి వారికి నోటీసులు ఇవ్వాలన్నారు. ఒకే చోట ఓటు హక్కు ఉండేలా చూడాలని సూచించారు. ఈమెతోపాటు సర్పంచ్ అప్పారావు, తహసిల్దార్ టి. కళ్యాణ చక్రవర్తి, ఆర్ ఐ రేవతి , బిఎల్వోలు ఉన్నారు.

3వేల ఇళ్లకు డోర్ టు డోర్ సర్వే

వేపాడ: గత నెల 21 నుంచి ఈ నెల 1 వరకూ మండలంలో 3వేల ఇళ్లకు డోర్ టు డోర్ వెళ్లి ఓటర్ల సర్వే చేశామని తహశీల్దార్ ప్రసన్నకుమార్ అన్నారు. తన కార్యాలయంలో ఆయన మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ ఫారం 6కు 139, ఫారం 8కు 1205 మొత్తం 3,074 దరఖాస్తులు స్వీకరించామన్నారు. 51మంది బిఎల్ఓలు 51 పిఎస్‌లలో సర్వే చేసినట్లు ఆయన వెల్లడించారు.

రాత్రులు రేగిడి..పగలు వంగర

- ఏనుగుల సంచారంతో రెండు మండలాల ప్రజలు బెంబేలు

ప్రజాశక్తి- రేగిడి

గజరాజులు సంచారంతో రేగిడి, వంగర మండలాల ప్రజలు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వ్యవసాయ పనులు, ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. ఈ రెండు మండలాల్లో ప్రజలు ఏనుగులరాకతో ఇబ్బందులు పడుతున్నారు. ఏనుగులు రాత్రి సమయంలో రేగిడి మండలం సరసనాపల్లి పైలవారి తోటలోనూ, ఉదయం పూట వంగర మండలం సంఘం గ్రామం చుట్టూ తిరుగుతున్నాయి. ఏనుగులు హల్‌చల్ చేయడంతో ప్రజలు బిక్కు బిక్కు మంటూ నివసిస్తున్నారు. వ్యవసాయ పనులకు వెళ్లి ఏనుగులకు తారస పడితే పరిస్థితి ఏ విధంగా ఉంటుందోనని భయపడుతున్నారు. రాత్రులు ఏనుగుల నుంచి ఎటువంటి ప్రమాదం జరగకుండా రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం నానా పాట్లు పడుతున్నారు. రాత్రులు ఏనుగులు సరసనాపల్లి గ్రామాల్లోకి చొరపడి మూగజీవాల పై దాడి చేస్తాయని రైతాంగం ఏనుగులకు కనిపించకుండా దాక్కుని ఉండి కాపాడుకుంటున్నారు. అధికారులు ఏనుగులను ఎప్పుడు తరలిస్తారో అని కంటిమీద కునుకు లేకుండా జీవిస్తున్నట్లు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తహసిల్దార్ టీ కళ్యాణ చక్రవర్తి, ఎస్ఐ ఈ శ్రీనివాస రావు ఎప్పటికప్పుడు గ్రామాల్లోకి వెళ్లి ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. గ్రామంలో 144 సెక్షన్ కూడా విధించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి గజరాజుల కదలికలపై ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని ప్రజలను అధికారులు



సరసనాపల్లిలో ఆవులపై దాడికి యత్నిస్తున్న ఏనుగు

బాలికలకు బంగారు పతకాలు

ప్రజాశక్తి - నెల్లిమర్ల

ఉత్తరప్రదేశ్‌లోని నొయిడాలో జరుగుతున్న ఏషియన్ యూత్ జూనియర్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో కొండవెలగాడకు చెందిన ఇద్దరు బాలికలు మంగళవారం పతకాలు సాధించారు. శనపతి పల్లవి బంగారు, వెండి పతకాలు సాధించగా, బెల్లాన హారిక బంగారం, కాంస్య పతకాలు సాధించారు. పల్లవి 64కిలోల విభాగంలో స్నాచ్ 87, క్లీన్ జర్క్ 109మొత్తం 196కిలోలు బరువెత్తి బంగారు, వెండి పతకాలు సాధించారు. హారిక 59 కిలోల విభాగంలో పోటి పడి బంగారు, కాంస్య పతకాలు సాధిం చారు. వీరికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికి, రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్. లక్ష్మీ, కార్యదర్శి టి. దినేష్ బాబు, వైస్ ప్రెసిడెంట్ బి. వెంకట రామయ్య, జిల్లా అసోసి యేషన్ ప్రెసిడెంట్ బి.లక్ష్మీ, ఛైర్మన్ బిఎస్ఆర్ మూర్తి, కోచ్ చల్లా రాము, ఎం. శ్రీని వాస్ అభినం దనలు తెలిపారు.

గెలిచిన పతకాలతో పల్లవి, హారిక

రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్‌కు క్రీడాకారులు

ప్రజాశక్తి- శృంగవరపుకోట

పట్టణంలోని ఫ్రెండ్స్ రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో శిక్షణ పొందుతున్న ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ అకాడమీకి చెందిన క్రీడాకారులు భరణికాన హారిక, పంపాన మౌనికలు రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 3వ తేదీ నుండి 6వ తేదీ వరకు కడప జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి స్త్రీ, పురుషుల బ్యాడ్మింటన్ సింగిల్స్, డబుల్స్ విభాగంలో జిల్లా టీమ్‌కు ప్రాతినిధ్యం వహిస్తారు. వీరు గత నెల 8,9 తేదీల్లో విజయనగరం రాజీవ్ గాంధీ స్టేడియంలో జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి చాంపియన్‌షిప్ ఎంపికలో పాల్గొని సత్తాను చాటారు. సింగిల్స్‌లో హారిక ప్రథమ, మౌనిక ద్వితీయ స్థానం సాధించారు. డబుల్స్‌లో కూడా వీరు ప్రథమ స్థానం సాధించి జిల్లా చాంపియన్లుగా నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని ఎమ్మెల్సీ, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు, ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ఇందుకూరి రఘురాజు ఆయన నివాసంలో మంగళవారం ఉదయం అభినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తేవాలనీ, వారు కడప వెళ్లి రావడానికి అయ్యే రవాణా ఖర్చులకు రూ.5వేలను అందించారు. ఎంపికైన క్రీడాకారులను ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ అకాడమీ చీఫ్ కోచ్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు, ఫ్రెండ్స్ రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఎస్‌వి సత్యశేఖర్, స్నేహ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఏ.ఎస్. వెంకట్రావు, ఆనల రమేష్, ఆనల మోహన్, కోచ్ ఎండి అస్లాంలు అభినందించారు.

తగిన ఎరువుల మోతాదుతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి - గజపతినగరం

ఎరువులను తగిన మోతాదులో వాడటం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చునని వ్యవసాయ అధికారులు సిహెచ్.ధనలక్ష్మి, గోవిందమ్మ అన్నారు. మంగళవారం పొలంబడి రెండవ వారం కార్యక్రమం తుమ్మికాపల్లి రైతు భరోసా కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫీల్డ్ సెలక్షన్‌లో 2 ఎకరాలును ఎంచుకొని దానిలో సమగ్ర పంటల యాజమాన్యం ప్లాట్ కింద 0.50 సెంట్లు తీసుకొని దానిలో ప్రయోగాత్మక ప్లాట్ కింద ఒక ఎకరాలో నూతన పద్ధతులను చేయించారు. రైతు ప్లాట్ కింద 0.50 సెంట్లులో రైతు పద్ధతులు చేయడం వల్ల ఖర్చు ఎక్కడ తగ్గించాలో దిగుబడి పెంచటం తెలుసుకోవటం జరిగు తుందన్నారు. తరువాత రైతులుకి నారుమడిలో కార్బో ఫోరాన్ 3జి గుళికలు 1కేజీ ఒక నారు మడికి వేసుకోవటం వల్ల పురుగులు గుడ్లు దశ లో అంతరించిపోతాయన్నారు. ఎరువులు విచక్షణా రహితంగా వెయ్యకుండా దమ్ములో యూరియా 25 కేజీలు, డిఎపి 50 కేజీలు, పోటాష్ 18 కెజిలు ఎకరానికి

రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

వెయ్యాలని కాంప్లెక్స్ ఎరువులు దమ్ములో మాత్రమే వేయాలని సూచించారు. జింక్ దమ్ములో 10 కేజీ లు ఎకరానికి వేసుకోవటం వలన జింక్ లోపం రాకుండా అరికడుతుందన్నారు. జింక్ వేసేటేప్పుడు మిగతా ఎరువులతో కానీ పురుగు మందులతో కానీ కలిపి వెయ్యరాదన్నారు అనంతరం లోగిస గ్రామంలో కందుల విత్తనాల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో విఎఎలు ప్రమీల, జ్యోత్స్న, రైతులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - కొత్తవలస

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని వియ్యంపేట వైద్యాధికారి డాక్టర్ గోపాలకృష్ణ అన్నారు. మంగళవారం వియ్యంపేట పిహెచ్‌సిలో ఆశ కార్యకర్తల పని తీరుపై నెల వారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు డెంగీ, మలేరియా, టైఫాయిడ్, పచ్చకామెర్లు, డైయేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల వారీగా జ్వరాలు పై సర్వే చేసి డైలీ రిపోర్ట్ ఇవ్వాలని, పరిసరాలు శుభ్రంగా ఉండేటట్లు చూడాలని, స్కూల్స్, హాస్టల్స్ విజిట్ చేసి రిపోర్ట్ ఇవ్వాలని తెలిపారు. ప్రతీ సచివాలయంలో నీటి వనరులు ట్యాంక్స్, వెల్స్ 15 రోజులకు ఒకసారి క్లీనింగ్ అయ్యేటట్లు, డైలీ క్లోరినేషన్ జరిగేటట్లు పంచాయతీ సిబ్బందితో సమన్వయంతో

సూచనలిస్తున్న వైద్యులు గోపాలకృష్ణ

పనిచేయాలని తెలిపారు. ఈ నెల 10న నేషనల్ డీవర్మింగ్ డే సందర్భంగా అన్నీ, స్కూల్స్, అంగన్వాడీ పిల్లలకు ఆల్బండాజోలు మాత్రలు మింగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఒలు నరసింహారావు, పిహెచ్ఎన్ జగదాంబ, తిరుపతిరావు, హెచ్.వి. పద్మావతి, హెచ్.ఎస్. ఈశ్వరరావు, ఏఎన్ఎమ్స్, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

ఆంధ్రా క్రీడలపై అవగాహన

బొబ్బిలిరూరల్: ప్రభుత్వం నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్ర క్రీడలపై ఎంపిడిఒ రవి కుమార్ స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో మంగళవారం పీడీలకు, సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతని క్రీడలలో ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా క్రీడలు కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. క్లస్టర్లుగా విభజించి క్రీడలు నిర్వహిస్తామని క్రీడల్లో పాల్గొనే క్రీడా కారులంతా సంబదిత సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. క్లస్టర్లలో గెలుపొందిన వారిని ఎంపిక చేసి మండల స్థాయిలో, మండల స్థాయిలో గెలుపొందిన వారిని నియోజకవర్గ స్థాయిలో, నియోజకవర్గం స్థాయిలో గెలుపొందినవారిని జిల్లా స్థాయి ఇలా రాష్ట్ర స్థాయి వరకు పోటీలు ఉంటాయన్నారు. ఈ క్రీడలను సంబంధిత పీడీలు సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ లక్ష్మణరావు, ఇఒపిఆర్‌డి భాస్కరరావు పీడీలు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ఉరేసుకొని బాలిక ఆత్మహత్య

ప్రజాశక్తి- మెంటాడ

మండలంలోని పిట్టాడ ఎస్‌సి కాలనీకి చెందిన జి.పుష్ప(16) మంగళవారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. గజపతినగరం సి. ఐ లెంక అప్పల నాయుడు అందించిన వివరాలు ప్రకారం.. పుష్ప మధ్యాహ్నం తమ పెద్దమ్మ ఇంట్లో ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. పోస్ట్ మార్టం నిమిత్తం మృత దేహన్ని గజపతినగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాం. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నాం. ఆత్మహత్యకు గల కారణాలు తెలియవలసి వుందని ఆయన తెలిపారు. సంఘటనా స్థలాన్ని సి.ఐ అప్పలనాయుడు, గజపతినగరం ఎస్. ఐ గంగరాజు పరిశీలించారు.

బొండపల్లిలో కుక్కల స్వైర విహారం

- 13 మందికి గాయాలు

ప్రజాశక్తి- బొండపల్లి

మండల కేంద్రమైన బొండపల్లి గ్రామంలో మంగళవారం కుక్కలు స్వైర విహారం చేశాయి. రోడ్డుపై కనిపించిన ప్రతి ఒక్కరిపైనా దాడి చేయడంతో 13 మంది గాయపడ్డారు. బొండపల్లికి చెందిన 10 మంది, చందకపేట గ్రామానికి చెందిన ముగ్గురుపై కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. వీరందరికీ బొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి ఆర్.అమృతవల్లి ప్రథమ చికిత్స చేశారు. రేబిస్ నిరోధక టీకాలు వేశారు. ఒకరు గజపతినగరం ప్రాంతీయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలో నలుగురు వ్యక్తులకు లోతైన గాయాలు కావడంతో బొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి గజపతినగరం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. కాగా వీరిలో ఒకరిని మెరుగైన చికిత్స కోసం జిల్లా కేంద్ర ఆసుపత్రికి రిఫర్ చేశారు. కుక్క స్వైర విహారం చేయడంతో అప్రమత్తమైన ఎంపిడిఒ వైబి.రాజేంద్రప్రసాద్ గ్రామంలో దండోరా వేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి భాస్కర్ రావు హుటాహుటిన బొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. కుక్క కాటు బాధితులకు అందించిన వైద్యం పై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపిడిఒ వైబి.రాజేంద్ర ప్రసాద్, ఇఒపిఆర్‌డి సుగుణాకర్ రావు ఉన్నారు.